మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | ఆదివారం • 19-2-2023 • సంపుటి:7 • సంచిక:20 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

మాఘ మాసం, ఆదివారం, తిథి : చతుర్దశి సా.4.18 వరకు, నక్షత్రం: శ్రవణ, మ :2.44 వరకు, వర్జ్యం: సా.06.14-07.38 వరకు, దుర్ముహూర్తం: సా.04.43-05.29 వరకు, రాహుకాలం: సా.4.49-6.15 వరకు

నందమూరి తారకరత్న

కన్నుమూత

నందమూరి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి

2

వర్క్ ఫ్రం హోం నుంచి విముక్తం

కనీసం మూడ్రోజులు ఆఫీస్ నుంచి పని చేయాలి

అమెజాన్ సంస్థ కీలకనిర్ణయం

2

హర హర మహాదేవ...

శంభో శంకర

- శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు
- వేములవాడ రాజన్నను దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు
- కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : '' ఓం నమః శివాయ... హర హర మహాదేవ, శంభోశంకరా...'' అంటూ భక్తుల శివనామస్మరణతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యావత్ దేవాలయాలు మారుమోగిపోయాయి. మహా శివరాత్రి సందర్భంగా జిల్లా కేంద్రాలు, పట్టణాలే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో శివ కళ్యాణం, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని దేవాలయాలను విద్యుత్ దీపాలు, వివిధ పుష్పాలతో అందంగా అలంకరించారు. సూర్యోదయానికి ముందు బ్రహ్మ ముహూర్తం నుంచే అన్ని దేవాలయాల్లో శివరాత్రి ప్రత్యేక పూజలను ప్రారంభించగా, అప్పటి నుంచే భక్తులు దేవాలయాలకు చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

రాజన్న దర్శనానికి బారులు తీరిన భక్తులు

..మిగతా 2లో

తిరుగుబాట్లు, హింసాత్మక ఘటనలు 80 శాతం తగ్గాయ్: అమిత్ షా

నాగ్‌పూర్, ఫిబ్రవరి 18 : దేశంలో హిం సాత్మక ఘటనలు, తిరుగబాట్లు తగ్గుముఖం పట్టాయని కేంద్రం హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రధాని మోదీ హయాంలో కశ్మీర్లో ఉగ్రదాడులు, ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లు, వామపక్ష తీవ్రవాదం దాదాపు 80 శాతం తగ్గుముఖం పట్టాయని చెప్పారు. ప్రపంచంలో భారత్‌ను అగ్రస్థానంలో చూడాలన్నదే మోదీ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌మత్ మీడియా సంస్థ నిర్వహించిన ఓ కార్యక్రమంలో షా మాట్లాడారు. ఈ సందర్భంగా అమృత్‌కాల్‌లో భాగంగా పెట్టుకున్న మూడు లక్ష్యాలను వివరించారు. ''మోదీ ప్రభుత్వం అధికారంలో రాకముందు దేశంలో అంతర్గత భద్రత ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. కశ్మీర్లో ఉగ్రదాడులు జరిగేవి. ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లు, వామపక్ష తీవ్రవాదం అధికంగా ఉండేవి. ఇప్పుడు అవి దాదాపు 80 శాతం తగ్గుముఖం పట్టాయి. కశ్మీర్ లోయను ఒక్క ఏడాదే దాదాపు కోటీ 80 లక్షల మంది పర్యాటకులు సందర్శించారు. గడిచిన 70

..మిగతా 2లో

కాళేశ్వరంలో ఘనంగా మహాశివ రాత్రి వేడుకలు

3 లక్షల శివ భక్తుల సందడి

భక్తులతో కిక్కిరిసిన కాలేశ్వర పరిసరాలు

2

మహాశివుడి అనుగ్రహం కలగాలి

ప్రజలకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి కె.చం ద్రశేఖర్ రావు రాష్ట్ర, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలి పారు. శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభి షేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిలో ఆత్మ శుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. లయ కారునిగా, అర్ధనారీశ్వరునిగా హిందువులు కొలిచే ఆ మహాదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

విల్లు- బాణాన్ని చోరీ చేశారు..!'

మేం దానిని మండే 'కాగడా'తో ఎదుర్కొంటాం : ఉద్ధవ్ ఠాక్రే

ముంబయి, ఫిబ్రవరి 18 : శివసేన ఎన్ని కలగుర్తు 'విల్లు- బాణం'ను చోరీ చేశారని శివసేన(యూబీటీ) వర్గం అధినేత ఉద్ధవ్ ఠాక్రే శనివారం మండిపడ్డారు. ఈ క్రమంలో నిందితుడికి గుణపాఠం

..మిగతా 2లో

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

వనదుర్గాదేవికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు

బడ్జెట్‌లో ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయింపు

మంత్రి హరీష్ రావు వెల్లడి



మెదక్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రతిఏడాది బడ్జెట్‌లో ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని వెల్లడించారు. మెదక్ జిల్లాలోని ఏడుపాయలలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు వనదుర్గాదేవికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యా యరన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏడుపాయలకు ప్రతియేటా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. ప్రజలంతా గర్వపడేలా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగుతున్నదని తెలిపారు. యాదాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దామని, కొండగట్టు అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించామన్నారు. వేద పండితులు, బ్రా హ్మణులు, దేవాలయ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం

..మిగతా 2లో

తక్షణమే రాష్ట్రాలకు జిఎస్టీ బకాయిలు

పలు వస్తువులపై జిఎస్టీ తగ్గింపులు

మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు నిర్మల వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): రాష్ట్రాలకు బకాయి ఉన్న జీఎస్టీ పరిహారం మొత్తాన్ని తక్షణమే విడుదల చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 49వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం ఆమె ఈ ప్రకటన చేశారు. జూన్ కు సంబంధించి రూ.16,982 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని నిర్మల చెప్పారు. ప్రస్తుతం కాంపన్సేషన్ ఫండ్‌లో అంత మొత్తం లేకపోయినా కేంద్రం సొంత నిధుల నుంచి ఆ

..మిగతా 2లో

జొమాటో డెలివరీ బాయ్స్ కోసం

షెల్టర్ హోమ్స్

విశ్రాంతి కోసం ఏర్పాటు చేస్తున్న సంస్థ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : జొమాటో.. డెలివరీ బాయ్‌ల అవసరాలను తీర్చేందుకు 'ది షెల్టర్ ప్రాజెక్ట్' అనే కాన్సెప్ట్ ను తీసుకొచ్చింది. వీటినే రెస్ట్ స్టాప్ లు అని కూడా అంటారు. ఈ షెల్టర్ స్టాప్ లో ఫుడ్ డెలివరీ ఎగ్జిక్యూటివ్ లు విశ్రాంతి తీసుకోవచ్చు. 'ప్రతీరోజు కస్టమర్ల ఆకలి తీర్చడంలో డెలివరీ బాయ్స్ కీలక పాత్ర పోషిస్తారు. వాతావరణం ఎలా ఉన్నా అనుకున్న

..మిగతా 2లో

జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

ఆలయ అభివృద్ధికై సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెల్లడి

జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): అలంపూర్‌లోని బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని అద్భుతమైన పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతాం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. జోగులాంబ ఆలయ అభివృద్ధికై సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని ఆమె స్పష్టం చేశారు. ఈ ఆలయానికి ఇతర రాష్ట్రాల నుండి రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తామని కవిత పేర్కొన్నారు

..మిగతా 2లో

తెలంగాణ పోలీసింగ్ దేశానికే ఆదర్శం

- రాష్ట్రంలో మొదటిసారి మదర్ అండ్ చైల్డ్ ఫ్రెండ్లీ రూమ్ ఏర్పాటు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ను అభినందించిన మంత్రి
- రాష్ట్ర,జిల్లా ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్యవతి రాథోడ్

2

వేములవాడలో పట్టువస్త్రాలు సమర్పించిన ఇంద్రకరణ్ రెడ్డి

పాలకుర్తిలో ఎర్రబెల్లి, నల్లగొండలో గుత్తా సుఖేందర్ పూజలు

2

కునో జాతీయ పార్క్‌కు మరో 12 చీతాలు

పార్క్‌లో విడుదల చేసిన సిఎం శివరాజ్

2

సంస్కరణ పేరుతో

ప్రజాధనం లూటీ

కేంద్ర విద్యుత్ విధానంపై మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం

సూర్యాపేట, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): విదేశీ బొగ్గు నిల్వలతో తయారు చేసిన విద్యుత్ ను రూ. 50 వరకు అమ్ముకోవచ్చన్న కేంద్ర ఈ ఆర్‌సీ నిర్ణయం పై విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు విద్యుత్ సౌకర్యాన్ని దూరం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని మండి పడ్డారు.ఆదాని లాంటి ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు బీజేపీ యత్నిస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్రం దేశ భక్తి మాటున దేశానికి ద్రోహం

..మిగతా 2లో

పరిశ్రమగా వ్యవసాయం విస్తరించాలి

మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): వ్యవసాయం ఒక పరిశ్రమగా విస్త రించాలని మంత్రి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యా నించారు. దేశం మొత్తం వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రాన్నే ఆదర్శంగా తీసుకుం టోందని చెప్పారు. రైతులకు ఆధునిక పరికరాలు అందించడం ఎంతో అవసరమన్నారు. భారతదేశంలో వ్యవసాయం పనితీరు మారా లని అభిప్రాయపడ్డారు. పెట్టుబడి ఖర్చులు తగ్గాలంటే పరికరాలతో ఉపయోగం ఉంటుం దన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలకు భారత దేశమే ఆహారం అందించగలదన్నారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో

..మిగతా 2లో

శివయ్యనే మోసం చేసిన సీఎం

వేములవాడను విస్మరించిన కేసీఆర్

భక్తులకు వసతి కల్పించడంలో విఫలం

రాజన్నను దర్శించుకున్న బండి సంజయ్ విమర్శలు

2

మంచిమాట

గెలవాలన్న కసి నీ కళ్ళల్లో లేనప్పుడు.. సరిపడేంత కృషి నువ్వు చెయ్యలేనప్పుడు.. కలలు నిజమౌతాయని కలగనకు.. అవి ఎప్పటికీ కలలుగానే మిగిలిపోతాయి..!

శుభోదయం

నందమూరి తారకరత్న కన్నుమూత

బెంగళూరు, ఫిబ్రవరి 18: నందమూరి తారకరత్న(39) కన్నుమూశారు. గత 23 రోజుల నుంచి బెంగళూరులోని నారాయణ హృదయాలయలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. తారకరత్న మృతితో నందమూరి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. తారకరత్నను ప్రాణాలతో కాపాడేందుకు నారాయణ హృదయాలయ వైద్యులు తీవ్రంగా శ్రమించారు. కానీ ఫలితం లేకుండా పోయింది. తారకరత్న ఆరోగ్య పరిస్థితి మరింత విషమించిందని తెలియడంతో.. శనివారం సాయంత్రం వరకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తారకరత్న ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం యాత్రలో తారకరత్న గుండెపోటుతో కుప్పకూలిన విషయం తెలిసిందే. యాత్ర ప్రారంభమైన కాసేపటికి సమీపంలో ఉన్న మసీదులోకి నారా లోకేశ్ వెళ్లారు. లోకేశ్తో పాటు తారకరత్న కూడా మసీదులోకి వెళ్లారు. ఆ సమయంలో టీడీపీ కార్యకర్తలు అంతా గుంపుగా తరలివచ్చారు. అందరూ ఒక్కసారిగా మీద పడ్డట్టు రావడంతో తారకరత్నకు ఊపిరి ఆడలేదు. ఇదే విషయాన్ని సిబ్బందికి చెప్పడంతో వాళ్లు.. టీడీపీ కార్యకర్తలను దూరంగా వెళ్లాలని సూచించారు. అయినప్పటికీ వాళ్లు వినిపించుకోలేదు. ఈ క్రమంలో ఊపిరాడక తారకరత్న సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించి కుప్పం ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు తీవ్ర గుండెపోటుగా నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రత్యేక అంబులెన్స్ ద్వారా బెంగళూరులోని నారాయణ హృదయాలయకు తరలించి చికిత్స అందించారు. చివరకు మృత్యువుతో పోరాడి ఓడిపోయారు తారకరత్న.

తిరుగుబాట్లు, హింసాత్మక ఘటనలు 80 శాతం తగ్గాయ్: అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

ఏళ్లలో రూ.12 వేల కోట్లు పెట్టుబడులు రాగా.. గడిచిన మూడేళ్లలోనే రూ.12 వేల కోట్లు వచ్చాయి'' అని షా వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధుల త్యాగాన్ని ఈ తరానికి తెలియజేయాలన్నదే తమ తొలి లక్ష్యమని అమిత్ షా చెప్పారు. 75 ఏళ్లలో సాధించిన ప్రగతిని ప్రజల ముందుకు తీసుకురావడం రెండో లక్ష్యమన్నారు. రాబోయే 25 ఏళ్లలో అన్ని రంగాల్లో భారత్ను అగ్రస్థానంలో నిలపడం మూడో లక్ష్యమని చెప్పారు. కశ్మీర్లోని ప్రతి ఇంటికి కుళాయి నీరు, విద్యుత్ అందిస్తున్నామన్నారు. వివాదాస్పదమైన సాయుధ బలగాల ప్రత్యేక చట్టం నుంచి 60 శాతం ప్రాంతాన్ని తప్పించామన్నారు. ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు.

విల్లు- బాణాన్ని చోరీ చేశారు..!

(మొదటిపేజీ తరువాయి)

చెప్పాల్సి ఉందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందేను ఉద్దేశించి విరుచుకుపడ్డారు. శనివారం 'మాతో శ్రీ' వద్ద ఉద్ధవ్ తన మద్దతుదారులతో ఈ మేరకు మాట్లాడారు. శివసేన పేరు, పార్టీ ఎన్నికల గుర్తు 'విల్లు- బాణం'.. మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ శిందే వర్గానికే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ''విల్లు- బాణం' చోరీకి గురయ్యాయి. నిందితుడికి గుణపాఠం చెప్పాలి. విల్లు- బాణంతో మైదానంలోకి రమ్మని ఆయనకు సవాలు విసురుతోన్నా. మేం దానిని మండే 'కాగడా'తో ఎదుర్కొంటాం' అని శిందేను ఉద్దేశించి ఠాక్రే వ్యాఖ్యానించారు. ప్రస్తుతం శివసేన ఉద్ధవ్ వర్గానికి 'కాగడా' ఎన్నికల గుర్తుగా ఉంది. గత ఏడాది అక్టోబరులో మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఈసీ దీనిని కేటాయించింది. పుణె జిల్లాలోని కస్బా పేట్, చించ్వాడ్ ఉప ఎన్నికల వరకు ఈ గుర్తు ఉద్ధవ్ వర్గం వద్దే ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ స్థానాలకు ఫిబ్రవరి 26న ఉప ఎన్నికలు జరగనున్నాయి. అంతకుముందు.. శిందే వర్గానికి శివసేన పేరు, గుర్తును కేటాయించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఉద్ధవ్ ఠాక్రే సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు.. నేడు పార్టీ నేతలతో ఉద్ధవ్ ఠాక్రే సమావేశమై, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం.

జొమాటో డెలివరీ బాయ్స్ కోసం షెల్టర్ హోమ్స్

(మొదటిపేజీ తరువాయి)

సమయానికి డెలివరీ చేస్తారు. మా సిబ్బంది శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ది షెల్టర్ ప్రాజెక్ట్ ని ప్రారంభించామ'ని జొమాటో సీఈఓ దీపెందర్ గోయల్ అన్నారు. ఇందులో భాగంగా జొమాటో ఉన్న నగరాల్లో డెలివరీ బాయ్స్ కోసం కొన్ని రూమ్స్ నిర్మించనున్నారు. అందులో సోఫా, నీళ్లు, టాయిలెట్స్, ఇంటర్నెట్, ఛార్జింగ్ పాయింట్స్ లాంటి సౌకర్యాలతో పాటు, ఫస్ట్ ఐడ్ కిట్స్, కొన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ కూడా ఉంటాయి. డెలివరీ చేస్తూ అలసిపోతే ఇక్కడికి వచ్చి రెస్ట్ తీసుకోవచ్చు. జొమాటో తీసుకున్న ఈ నిర్ణయానికి సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు.

వర్క్ ఫ్రం హోం నుంచి విముక్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను వారానికి మూడు రోజులు ఆఫీసు నుంచి పనిచేయాలని కోరింది. తాజాగా కంపెనీలో జరిగిన సమావేశంలో ఈ మేరకు అమెజాన్ సీఈవో ఆండీ జెస్సీ తన నిర్ణయాన్ని ప్రకటించారు. కరోనా మహమ్మారి కారణంగా వర్క్ ఫ్రం హోంకు అనుమతించిన అమెజాన్ సంస్థ.. ఈ ఏడాది మే నుంచి వర్క్ ఫ్రం ఆఫీస్ అంటూ ప్రకటించింది. కరోనా వల్ల విధించిన లాక్డౌన్ను సడలించినప్పటికీ.. అమెజాన్ ఉద్యోగులు ఇంకా వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. తమ ఉద్యోగులు ప్రధాన నగరాల్లోని కార్యాలయాలకు వస్తే మా వ్యాపారానికి ప్రోత్సాహం లభిస్తుందని అమెజాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీ జెస్సీ అమెజాన్ బ్లాగ్లో పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్నారు. అయితే వర్క్ ఫ్రం ఆఫీసు నియమానికి మినహాయింపులు ఇస్తూ.. కస్టమర్ సపోర్ట్ రోల్స్, సేల్స్పీపుల్ రిమోట్గా పని చేసే అవకాశం కల్పించారు.

తక్షణమే రాష్ట్రాలకు జిఎస్టీ బకాయిలు

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం చెల్లిం చాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వసూలు చేసే సెస్ నుం చి ఆ నిధులను సర్దుబాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. తాజా నిర్ణయంతో జీఎస్టీ యాక్ట్ 2017 ప్రకారం రాష్ట్రాలకు గత ఐదేళ్లలో బాకీ ఉన్న మొత్తం క్లియర్ అవుతుందని చెప్పారు. ఇకపోతే తాజా సమావేశంలో పెన్సిళ్లు, షార్పనర్లపై ఉన్న 18శాతం జీఎస్టీని 12 శాతానికి తగ్గిస్తున్నట్లు నిర్మల ప్రకటించారు. డ్యూరబుల్ కంటైనర్లకు ఉపయోగించే ట్యాగ్స్ ట్రాకింగ్ డివైజ్లపై ప్రస్తుతం ఉన్న 18శాతం పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జరిగిన 49వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి ఏపీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన హాజరుకాగా.. తెలంగాణ మంత్రి హరీష్ రావు హాజరు కాలేదు.

పరిశ్రమగా వ్యవసాయం విస్తరించాలి

(మొదటిపేజీ తరువాయి)

నూతన ఆధునిక పరికరాల పరిశ్రమ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలోని 5 కోట్ల జనాభాలో 96శాతం 5 ఎకరాలలోపు రైతులు ఉన్నారని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. అన్ని రకాల పంటలు పండే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని వ్యాఖ్యానించారు. తక్కువ భూమి ఉన్నా.. అందులోనూ అద్భుతమైన పంటలు పండించాలన్నారు. రూ.20 కోట్ల వ్యయంతో ఎకరా స్థలంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. ఇదే తరహాలో సిరిసిల్ల టీఎస్ఐఐసీ పరిశ్రమలోనూ రూ60 కోట్లతో 20 ఎకరాల విస్తీర్ణంలో నూతన పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు అక్షయ అగ్రి పరిశ్రమ యాజమాన్యం వెల్లడించింది.

హర హర మహాదేవ... శంభో శంకర

(మొదటిపేజీ తరువాయి)

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా లక్షలాది మంది భక్తులు రాజన్న దర్శించుకున్నారు. రాజరాజేశ్వరస్వామిని దర్శించుకునేందుకు సూర్యోదయం ముందు నుంచే భక్తులు క్యూలైన్లో బారులు తీరారు. మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా గుడి చెరువులో ఏర్పాటు చేసిన శివార్చన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వందలాది మంది కళాకారులు ప్రదర్శించిన ఒగ్గుడోలు, శాస్త్రీయ సంగీత నృత్య ప్రదర్శనలు, జానపద కళా ప్రదర్శనలు, కోలాటాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతరకు వచ్చే భక్తులు స్నానాల సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా 24 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. భక్తుల సౌకర్యంతో పాటు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన స్థల పురాణం చరిత్రతో కూడిన వివరాలతో కూడిన ప్రత్యేక ఆప్ను జిల్లా యంత్రాంగం అందుబాటులోకి తీసుకువచ్చింది. జాతరకు వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

(మొదటిపేజీ తరువాయి)

కృషిచేస్తున్నదని చెప్పారు. హిందుధర్మ పరిరక్షణ కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఏడుపాయలను పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే రోజుల్లో ఏడుపాయలను పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్న ఆయన.. రాష్ట్రం ఏర్పడ్డాక ఏడుపాయలకు యేటా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగుతోందని, రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను తెలంగాణ సర్కార్ అభివృద్ధి చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు గర్వించేటట్టుగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తున్నామన్న మంత్రి.. వేద పండితులు, బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దేవాలయ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషిచేస్తున్నామని మంత్రి హరీష్ రావు అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. వేద పండితుల నడుమ పూర్ణ కుంభంతో మంత్రికి, ఎమ్మెల్యేలకు ఛైర్మన్ బాలాగౌడ్ స్వాగతం పలికారు, అనంతరం వనదుర్గ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు.

జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

హాశివరాత్రి సందర్భంగా అలంపూర్లోని బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం, జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో అన్నిరకాలుగా శాంతియుత వాతావరణం ఉంటే, దేశంలో మాత్రం విపరీత ధోరణితో ఉన్న నాయకత్వం ఉందని, విపరీత ధోరణులను పక్కనపెట్టి, సహృదయంతో ఆలోచించే నాయకత్వం రావాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశామని కవిత తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తమకూ అమలుచేయాలని ఇతర రాష్ట్రాల్లో ప్రజలు డిమాండ్ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. కృష్ణా, తుంగభద్ర నదులు ఉన్నా గతంలో అలంపూర్ ప్రాంతానికి నీరు వచ్చేది కాదని, కానీ ప్రస్తుతం మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల గ్రామాల్లో సైతం నీటి సదుపాయం కల్పించామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ఆర్డీఎస్ ప్రాజెక్టు పాదయాత్ర ద్వారా అలంపూర్ ప్రాంతాన్నంతా కదిలించి ఉద్యమంలో నడిపించారని గుర్తు చేశారు. రైతు పక్షపాతి అయిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో తుమ్మిళ్ల లిఫ్ట్, ఆలంపూర్ లిఫ్ట్లను బాగు చేసుకున్నామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఒకప్పుడు పాలమూరు ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారని, కానీ ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుండి కూలీలు పాలమూరుకు వచ్చి పనిచేస్తున్నారని కవిత గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అబ్రహం, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, కార్పొరేషన్ ఛైర్మన్లు మేడె రాజీవ్ సాగర్, సాయిచంద్ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో ఘనంగా మహాశివ రాత్రి వేడుకలు

కాళేశ్వరం, ఫిబ్రవరి 18, మనం న్యూస్: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరంలో శివరాత్రి సందర్భంగా ఇసుక వేస్తే రాలనంత భక్తులు (సుమారు మూడు లక్షలు) రావడంతో దేవస్థాన పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్ నుండి భక్తులు ఉదయం నుండే రావడంతో కాళేశ్వరం జన సందడిగా మారింది. శివనామస్మరణతో ఆలయ పరిసరాలన్నీ మార్మోగిపోయాయి. కాళేశ్వరం ఆలయ కార్య నిర్వాహకులు మహేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షించారు. ఆలయానికి భక్తులు విపరీతంగా పోటెత్తడంతో సాధారణ భక్తుల సౌకర్యార్థం మధ్యాహ్నము నుండి వెయ్యి రూపాయల ఆర్థిక సేవల టికెట్లను ఆలయ అధికారులు నిలిపివేశారు. 144 సంవత్సరాల అనంతరం శివరాత్రి నాడే శని త్రయోదశి రావడంతో శని పూజ చేయించుకునే భక్తులు విపరీతంగా రావడంతో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ప్రధాన ఆలయానికి కొత్త శోభ సంతరించుకుందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. శివపార్వతుల కళ్యాణానికి ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ నిర్వాహకులు హరికథ, భక్తి పాటలు ఏర్పాటు చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. పుణ్యస్నానాలు ఆచరించడానికి గోదావరికి వెళ్లే దారి మొత్తం భక్తుల వాహనాలతో నిండిపోవడంతో పలువురు భక్తులు ఇబ్బంది పడ్డారు.

జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పి, నలుగురు సిఐలు, పది మంది ఎస్ఐ లు 200కు పైగా పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రించడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు, బీఆర్ఎస్ యువజన నాయకులు జక్కు రాకేష్, జేసీ దివాకర, డిఎఫ్ఓ లావణ్య శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయి, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, జడ్పిటిసి అరుణ, ఎంపీటీసీ రేవెల్లి మమత, పలు శాఖల అధికారులు, ఉద్యోగులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కునో జాతీయ పార్క్కు మరో 12 చీతాలు

గ్వాలియర్, ఫిబ్రవరి 18: దేశంలో చీతాల సంఖ్య మరింత పెరిగింది. దక్షిణాఫ్రికాతో ఒప్పందంలో భాగంగా 12 చీతాలను శనివారం భారత్కు తీసుకొచ్చారు. ఈ వన్యప్రాణులను తీసుకుని జోహన్నెస్బర్గ్ నుంచి బయల్దేరిన వాయుసేనకు చెందిన సీ17 విమానం ఈ ఉదయం గ్వాలియర్ ఎయిర్బేస్లో దిగింది. అక్కడి నుంచి ఈ చీతాలను శ్యోపూర్ జిల్లాలోని కునో జాతీయ పార్కుకు తరలించారు. శనివారం మధ్యాహ్నం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ వీటిని కునో నేషనల్ పార్క్లో విడుదల చేసారు. ఇందులో ఏడు మగ, అయిదు ఆడ చీతాలున్నాయి. వీటి కోసం కునో పార్కులో పది క్వారంటైన్ ఎన్క్లోజర్లను సిద్ధం చేశారు. నిబంధనల ప్రకారం నెల రోజుల పాటు వీటిని క్వారంటైన్లో ఉంచనున్నారు.

వేములవాడలో పట్టువస్త్రాలు సమర్పించిన ఇంద్రకరణ్ రెడ్డి

వేములవాడ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): రాష్ట్రంలో ప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శివరాత్రి సందర్భంగా వేములవాడకు భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. వేములాడ రాజన్నకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం రాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరపున ఏఈవో హరీంద్రనాథ్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం, స్వయంభు శ్రీ పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీ నరసింహ ఆలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు మహాభిషేకం నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహాభిషేకం చేశారు. అనంతరం వారికి వేదాశీర్వచనం అందించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారితోపాటు జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి దంపతులు కూడా ప్రత్యేక పూజలు చేశారు. మహా శివరాత్రి పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం రామలింగాలగూడెం శ్రీ మహాదేవ మార్కండేయ స్వామి ఆలయంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఇక మహబూబాబాద్లోని భద్రకాళీ సమేత కురవి శ్రీవీరభద్రస్వామి ఆలయంలో రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లాలోని మడికొండలో ఉన్న మొట్టగుట్ట క్షేత్రంలో, రుద్రేశ్వర వేయి స్తంభాల ఆలయం, ఐనవోలు మల్లికార్జున స్వామివారి క్షేత్రంలో శివపార్వతులకు కల్యాణం నిర్వహిస్తున్నారు. జనగామ జిల్లాలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉన్నది. భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ఆలయంలో ముక్తీశ్వరస్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ములుగులోని రామప్ప శ్రీ రామలింగేశ్వరస్వామి దర్శనానికి భక్తులు బారులుతీరారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం దుబ్బరాజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోని చెర్వుగట్టు ఆలయంలో స్వామివారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారు.

సంస్కరణ పేరుతో ప్రజాధానం లూటీ

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుందని మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మోడీ ఆదానీల స్నేహ బంధం ప్రజలకు అర్థమౌతుందని, బీజేపీ కుట్రలను ప్రజలు తీపికొట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి నిర్మల్ సీతారామన్ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతుందని అన్నారు. ఎఫ్ఆర్బీఎం పరిధిలోనే రాష్ట్రం అప్పులు చేస్తుందని స్పష్టం చేశారు. పరిమితికి మించి అప్పులు చేసింది కేంద్రమేనని తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం తెలంగాణా అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టామని అన్నారు. అనేక తప్పులు చేస్తున్న బీజేపీ ప్రజల ముందు దోషిగా నిలబడాల్సిందేనని వ్యాఖ్యనించారు.' సంస్కరణల పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు ప్రజల డబ్బులు దోచిపెట్టేందుకే కేంద్రం దుర్మార్గం చేస్తుందని అన్నారు.'కేంద్రం తెచ్చేవి సంస్కరణలు కావు. ప్రజలను పీల్చిపిప్పి చేసే నల్ల విద్యుత్ చట్టాల'ని విరుచుకుపడ్డారు.విద్యుత్ విషయంలో కేంద్రం తప్పుడు విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కేంద్ర నిర్ణయం సాధారణ ప్రజల పై తీవ్ర ప్రభావం పడుతుందని వెల్లడించారు.రూ.50 వరకు అమ్ముకోవచ్చంటే ప్రజలను చీకట్లోకి నెట్టి దోపిడీ చేయడమేనని అభిప్రాయపడ్డారు.దేశంలో సొంత బొగ్గువనరులు ఉండగా కేంద్రం విదేశీ బొగ్గు ఎందుకు తెస్తుందని ప్రశ్నించారు.ఆదాని విదేశీ బొగ్గుని బలవంతంగా రాష్ట్రాలకు అమ్మిస్తున్న కేంద్రం విదేశీ బొగ్గ తోనే విద్యుత్ సమస్య ఏర్పడనుందని పేర్కొన్నారు. కేంద్ర ఈ ఆర్ సీ నిర్ణయం ఆదానికే లాభమని అన్నారు. కృత్రిమ విద్యుత్ సంక్షోభం సృష్టించి ఆదానికీ మేలు చేయడమే కేంద్రం లక్ష్యంగా కనిపిస్తుందని ఆరోపించారు.

శివయ్యనే మోసం చేసిన సీఎం

వేములవాడ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ఏటా రూ.100 కోట్ల చొప్పున రూ.400 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్.. ఇచ్చిన మాట తప్పి శివయ్యనే మోసం చేశారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. మహాశివరాత్రి సందర్భంగా బండి సంజయ్ వేములవాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ మూర్ఖపు పాలన అంతం కావాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు. ''వేములవాడ వచ్చిన లక్షలాది మంది భక్తులు కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నారు. మంచి నీళ్లు కూడా లేక పసిపిల్లలు ఏడుస్తున్నారు. శివ దీక్ష తీసుకున్న భక్తులకు కూడా సౌకర్యాలు లేవు. రాజన్న ఆలయం అభివృద్ధి గురించి సీఎం కేసీఆర్ పట్టించుకోవట్లేదు. వేములవాడకు నయాపైసా ఇవ్వకుండా ఇక్కడి పైసలు తీసుకుపోయి బయట ఖర్చు చేయడం దారుణం. కావాలనే వేములవాడ ఆలయాన్ని సీఎం నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రసాదం స్కీమ్ కింద ప్రతిపాదనలు పంపితే కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తానని నేను ఎంపీగా గెలిచినప్పటి నుంచి వేడుకున్నా. వేములవాడతో పాటు కొండగట్టు, ధర్మపురి ఆలయాల అభివృద్ధికోసం కూడా ప్రతిపాదనలు పంపాలని అడిగినా.. పట్టించుకోలేదు. శివుడు అన్నీ గమనిస్తున్నాడు. పేదల కోసం రాజన్న ఆలయ అభివృద్ధి కోసం సీఎం రూ.10కోట్లు కూడా ఖర్చు చేయడం లేదు. దిల్లీ లిక్కర్ స్కామ్లో దిల్లీ డిప్యూటీ సీఎంకు సీబీఐ నోటీసులు ఇచ్చింది, నీ బిడ్డకు కూడా ఏం జరగాలో అదే జరుగుతుంది'' అని సీఎం కేసీఆర్ను ఉద్దేశించి బండి సంజయ్ అన్నారు.

తెలంగాణ పోలీసింగ్ దేశానికే ఆదర్శం

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో మదర్ అండ్ చైల్డ్ ఫ్రెండ్లీ రూమ్ ను రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు.శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర గిరిజ, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన వెంటనే అభివృద్ధితో పాటు పోలీస్ వ్యవస్థ ఆధునీకరణపై దృష్టి సారించారని, ఆయన దిశనిర్దేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శ

హర హర మహాదేవ...శంభో శంకర

- ఛాయా సోమేశ్వర ఆలయంలో పోటెత్తిన భకులు
- కలెక్టర్, ఎమ్మెల్యే కంచర్ల ,ఎంపీ వెంకటరెడ్డి, ఎస్పీ, చాడకిషన్ రెడ్డి,పిల్లి రామరాజు యాదవ్‌లు ప్రత్యేక పూజలు

నల్లగొండ, ఫిబ్రవరి 18 (మనం ప్రతినిధి) : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రం పానగల్లులోని ఛాయా సోమేశ్వర ఆలయం లో శివరాత్రి వేడుకలు భక్తుల కోలాహలం, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి.హర హర మహాదేవ శంభో శంకర అనే నినాదాలతో జాగరణ, ఉపవాస దీక్షలలో క్యూ లైన్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు శివలింగాన్ని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు అయ్యారు. ఛాయా సోమేశ్వర ఆలయం లో ఉదయం 3 గంటల నుండి స్వామివారికి నిరంతరాయంగా అభిషేకంలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూ లైన్లు, ఉచిత ప్రసాద వితరణ, మంచినీటి సదుపాయం, ఏర్పాటు చేశారు. న్యూస్ స్కూల్ విద్యార్థుల కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరింప చేశాయి.స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా ఎస్పీ కే. అపూర్వరావు, ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పిల్లి రామరాజు యాదవ్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పురాతన దేవాలయాల అభివృద్ధికి మన ముఖ్య మంత్రి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మున్ముందు దేవాలయ అభివృద్ధికి విశేష కృషి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గత 20 సంవత్సరముల నుండి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గంట్ల అనంతరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు సుభిక్షంగా సుఖశాంతుల తో వర్ధిల్లాలని ప్రజా ప్రతినిధులు అధికారులు ఆకాంక్షించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ చైర్మన్, అధికారులను, ప్రజాప్రతిని. దులను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి శాలువా లతో సత్కరించి వేద బ్రాహ్మణులచే ఆశీర్వచనం అందించారు.ఈ సంద ర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చొరవతో అధికారు లందరినీ సమన్వయపరిచి, ప్రోత్సహించి అన్ని విధాల సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికా రులకు, ప్రజాప్రతినిధులకు, బస్సులు ఉచితంగా నడిపి భక్తులకు సేవలు అందించిన ట్రస్మా నాయకులకు, రుద్రసేన వాలంటీర్స్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.స్వామివారిని దర్శించుకున్న వారిలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణా చారి, డిఎస్పీ వీ. నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్స్ బుర్రి రజిత యాదయ్య,రాజేశ్వరి మోహన్ బాబు, పి. జానయ్య, రావుల శ్రీనివాస్ రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, దేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు శివప్రసాద్, హరిబాబు, శేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ శర్మ, కృష్ణమోహన్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

శైవ క్షేత్రాలలో మారు మ్రోగిన హర హర మహాదేవ శంభో శంకర

ఇల్లందు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో శనివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శైవక్షేత్రా లలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పర్వదిన పూజ నిత్య ,దూప, దీప, కైకరియములు ఆలయాల అర్చకులు మొదలుపెట్టారు. ఇందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హర హర మహాదేవ శంభో శంకర పురవీధులు మారుమూ గేలా నామస్మరణ చేశారు. ముఖ్యంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్న పెద్ద ముసలి ముతక అనే తేడా లేకుండా భక్తులందరూ జన సందోహంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం పూజ అనంతరం భక్తులు శివరాత్రి రోజున ఒక్కపొద్దు ఉండి శివనామ స్మరణ జాగారం చేస్తూ అన్నపానీయాలు నిద్ర లేకుండా ఉండి శివనామ స్వరమే నిద్ర అన్నపానీయాలుగా భావించి మరుసటి రోజు తెల్లవారిన తరువాత శివ పూజ చేసిన అనంతరం శివరాత్రి జాగరణ పూర్తి చేసుకుంటారు. అందులో భాగంగా శనివారం శైవ క్షేత్రాలలో శివనామస్పనలతో మారుమోగాయి ముఖ్యంగా ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్ శివాలయం వాగోడ్డు శివాలయం హరి హర క్షేత్రం కోటిలింగాల క్షేత్ర లలో భక్తులు పోటెత్తి శివ దర్శనం చేసుకొని హరిహర మహాదేవ శంభో శంకర శివ స్మరణ చేశారు.

శివరాత్రి పర్వదినాన్ని ఎలా జరుపుకోవాలి. ఏ ఏ నియమనిష్ఠలతో నిర్వహించుకోవాలి

ఇల్లందు పట్టణ పరిధిలోని తాసిల్దార్ కార్యాల యం ప్రాంగణంలోని గణపతి ఆలయ అర్చకులు వేదాంతం శ్రీనివాసాచార్యులు వాగొడ్డు శివాలయ (పాత శివాలయం) అర్చకులు వేదాంతం లక్ష్మీ నరసింహ ఆచార్యులు శివరాత్రి పర్వదినాన్ని ఎలా నిర్వహించుకోవాలి నియమనిష్ఠలతో నిర్వహించుకో వాలి అనే విషయాలను మనం ప్రతినిధితో వారు వివరించారు. వారి వివరణలోసనాతన సంస్క ృతిలో పండుగలంటే కేవలం విశ్రాంతి కోసమో, ఆహ్లాదం కోసమో ఉద్దేశించబడినవి కావు. ప్రతి సంబరంలోనూ ఆధ్యాత్మికత, దైవికత ఉంటుంది. ప్రతి పండుగకు వైజ్ఞానిక, ఆరోగ్య, శాస్త్రీయ కారణాలుంటాయి. అంతరిక్షం నుంచి ప్రసరించే కాస్మిక్ కిరణాలను, విద్యుత్ అయస్కాంత్ తరంగాలను దృష్టిలో ఉంచుకుని, ఏ రోజున ఏ పని చేయడం వలన మనిషి జీవనం వికసిస్తుందో, ఇంతకముందు ఉన్న స్థితి నుంచి మరింత గొప్ప స్థితికి ఎదిగే అవకాశం లభిస్తుందో, గమనించి ఆయా రోజులలో ప్రత్యేక పర్వదినాలు ఏర్పరిచారు. మన మహర్షులు.శివరాత్రే యోగరాత్రి. శివరాత్రికి రోజు ప్రకృతిలో ఉండే తరంగాలు, అంతరిక్షం నుంచి వెలువడే కాస్మిక్ కిరణాలు విశ్వ మానవ వికాసానికి, మనిషి తన పరిపూర్ణమైన రూపాన్ని తెలుసుకోవడానికి, ఆత్మ సాక్షాత్కారానికి తోడ్పడుతాయి. అందుకే శివరాత్రికి కొన్నిప్రత్యేకని యమాలువిధించారు.1. ఉపవాసం.....శివరాత్రికి చేసే ఉపవాసానికి, జాగరణకు విశేష ప్రాధాన్యం ఉంది. శివరాత్రి అందరూ ఉపవాసం చేయాలని శాస్త్రం చేయాలి. చిన్నపిల్లలకు, ముసలివాళ్ళకు, అనారోగ్యంతో బాధపడేవాళ్ళకు, గర్భవతులకు, ఔషధసేవనం చేయాల్సిన వాళ్ళకు మినహాయింపు ఇచ్చింది శాస్త్రం. ఉపవాసం ఉండే ముందు రోజు, ఉపవాసం మరుసటి రోజు మాంసాహారం, గుడ్డు మొదలైనవి తినకూడదు, మద్యపానం చేయకూడదు. ఎలాగూ ఉపవాసం చేస్తున్నాం కదా, ఉదయం లేస్తే ఆకలి తట్టుకోవడం కష్టమని, ఆలస్యంగా లేస్తారు కొందరు. అలా చేయకూడదు. ఉపవాసం ఉండేరోజు ఉదయం సూర్యోదయానికి ముందే నిద్రలేచి, తలపై నుంచి స్నానం చేసి, ఈ రోజు నేను శివునకు ప్రీతికరంగా శివరాత్రి ఉప వాసం చేస్తున్నాను అని సంకల్పం చెప్పుకోవాలి. ఉపవాసం అనే పదానికి అర్థం దగ్గరగా ఉండడం అని. భగవంతునికి మనసును, ఇంద్రియాలను దగ్గరగా జరపడమే ఉపవాసం. ఆరోగ్యపరంగా చూసినప్పుడు ఉపవాసం శరీరంలో ఉన్న విషపదార్థాలను తొలగించడంతో పాటు శరీరంలో ప్రాణశక్తిని, ఇంద్రియ నిగ్రహాన్ని పెంచు తుంది. మరీ నీళ్ళు కూడా తాగకుండా ఉపవసిం చమని ఎవరు చెప్పలేదు. అలా చేయకూడదు కూడా. ఎందుకంటే శరీరాన్ని కష్టపెడుతూ, భగవం తుని వైపు మనసును తిప్పడం కష్టం.జీవారా ధాన.అట్లాగే మీరు ఉపవాసం ఉన్నప్పుడు ఎంత బియ్యం, ఇతర ఆహారపదార్థాలు మిగిలుతాయో, వాటిని ఆకలితో ఉన్న పేదలకు పంచాలి. అష్టమూర్తి తత్వంలో శివుడు లోకంలో జీవుల రూపంలో సంచరిస్తూ ఉంటాడు. అన్నార్తుల ఆకలిని తీర్చడం కూడా ఈశ్వరసేవయే అవుతుంది. అందుకే స్వామి వివేకానంద 'జీవారాధానే శివారా. దాన' అన్నారు. ఉపవాస నియమాలు కూడా అవే చెప్తాయి. శివరాత్రి రోజు ప్రకృతిలో ఉన్న శివశక్తిని శరీరం గ్రహించాలంటే, వెన్నును నిటారుగా పెట్టి కూర్చోవాలి. అంటే కూర్చునే సమయంలో ముం దుకు వంగి కూర్చోవడం లాంటివి చేయకుండా, మీ వెన్నుపూస నిటారుగా ఉండేలా కూర్చోవాలి, నిలబడాలి. మౌనవ్రతం....శివరాత్రి రోజు చేసే మౌనవ్రతం చాలా అద్భుత ఫలితాలను ఇస్తుంది. మానసికప్రశాంతతను చేకూరుస్తుంది. మౌనం అనగానే నోరు మూసుకుని కూర్చోవడం అని భావించవద్దు. వ్రతంలోత్రికరణములు (మనోవా క్కాయములు) ఏకం కావాలి. మనసును మౌనం ఆవరించినప్పుడు మౌనవ్రతం సంపూర్ణమవు తుంది. అందువల్ల అనవసరమైన ఆలోచనలను, వాదనలను కట్టిపెట్టి, మనసును శివుని పై కేంద్రీకరించాలి. అవసరమైతే శివాలయానికి వెళ్ళండి, అక్కడ రుద్రాభిషేకం చేస్తారు. రుద్రం ఒకసారి చదవటానికి అరగంటపడుతుంది. మీరుఅభిషేకంచేయించుకోకపోయిన ఫర్వాలేదు, శివాలయంలో ప్రశాంతంగా కళ్ళు మూసుకుని కూర్చుని, పండితులచే చదవబడుతున్న రుద్ర – నమకచమకాలను వినండి. ఆ తర్వాత వచ్చే ఫలితాలను చూడండి.ఉద్యోగస్తులు, ముఖ్యంగా ప్రైవేటు రంగంలో పని చేస్తున్నవారికి ఆ రోజు సెలవు ఉండకపోవచ్చు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు అదే పరిస్థితి ఎదురుకావచ్చు. మరి అలాంటప్పుడు ఏం చేయాలి? అవసరమైంతవరకే మాట్లాడండి, అనవసరమైన మాటలు కట్టిపెట్టండి. ఎవరితోను గొడవ పడకండి, తిట్టకండి. సాధ్య మైనంత తక్కువ మాట్లాడండి. ఇంటి వచ్చాక, కాళ్ళుచేతులు ముఖం శుభ్రపరుచుకుని, శివుడి ముందో, ఆలయంలోనో కాసేపు కన్నులు మూసు కుని మౌనంగా కూర్చోండి. అభిషేకం... శివుడు అభిషేక ప్రియుడు. శివుడికి కాసిన్ని నీరు పోసిన, సంతోషంతో పొంగిపోతాడు. శివరాత్రి నాడు అందరూ వర్ణ, లింగ, జాతి, కుల భేధం లేకుండా శివుడిని అర్చించడం వలన, అభిషేకించ డం వలన సదాశివుని అనుగ్రహంతో జీవితానికి పట్టిన పీడ తొలగిపోతుంది. 5.జాగరణ..... శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృ తం చేస్తుంది, తమస్సును తొలగి స్తుంది. సినిమా లు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. 6.మంత్ర జపం....శివరాత్రి మొత్తం శివనామంతో, ఓం నమః శివాయ అనే పంచాక్షరీ మహామంత్ర జపం/స్మరణతో జాగరణ మీలో నిక్షిప్తమై ఉన్న అనంతమైన శక్తిని జాగృతం చేస్తుంది. శివోహం అనే భావనను కలిగిస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్ని సందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముంగించాలి. అందరూ గుర్తుపెట్టుకోవ లసిన ముఖ్య విషయం, శివరాత్రి నాడు ఉపవాసం, జాగరణ చేసినవారు, తరువాతి రోజు రాత్రి వరకు నిద్రించకూడదు. అప్పుడే సంపూర్ణఫలం దక్కుంతుదని చెప్తారు. లింగోద్భవ సమయం 01-03-2022 మంగళవా రం రాత్రి తెల్లవారితే బుధ వారం రాత్రి 12 గంటల 29 నిమిషాల 4 సెకెండ్ల నుండి 12 గంటల 31 నిమిషాల 59 సెకెండ్ల వరకు లింగోద్భవ కాలం.సర్వేశ్వరుడైన ఈశుడు లింగస్వరూపుడూ అందులోనూ తేజో లింగస్వరూపుడై అవతరించిన మరుక్షణంలోనే మానవాళికి గొప్ప సందేశాన్ని ఇచ్చాడని వివరించే ఈ కథా సందర్భం శివపురా ణంతో పాటు ఇతర పురాణాలలో కూడా ప్రస్తావి తమై ఉంది.ఒక్క శివలింగానికి కాసింత పూజను, అభిషేకాన్ని ఏ రోజు చేసినా పుణ్యఫలమే. అందులోనూ శివరాత్రి వేళ లింగోద్భవ సమయం గా చెప్పే సమయంలో ఇక అలాంటి పూజలు, అభిషేకాలు చేస్తే ఎంత గొప్ప పుణ్యఫలం ప్రాప్తిస్తుందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరమేము ంటుందని పురాణజ్ఞులు, పండితులు అంతా అనేమాట వాస్తవమే.అసలు మనిషి దైవ సందేశాన్నందుకొని లోక యాత్రలో పుణ్య పురుషు డుగా మెలగాలన్నదే మన ఆర్షవాణి, సంప్రదాయ పర్వదినాల అవతరణలో అసలు విషయం. ఇక లింగోద్భవ సమయంలో శివుడిచ్చిన సందేశమే మిటి? ఆ భవుడికి, భవనాశనుడికి, శంకరుడికి నచ్చనిది ఏది? అనే విషయం కూడా ఇక్కడ ప్రస్తావితమై కనిపిస్తుంది.పూర్వం ఓసారి బ్రహ్మకు, విష్ణువుకు తాను గొప్పంటే తాను గొప్పన్న అహంకారం కలిగింది. అది కాస్త తీవ్ర రూపం దాల్చి యుద్ధ స్థాయికి చేరింది. లోకాలన్నీ ఆ తగవులాటవల్ల భీతిల్లుతున్న తరుణంలో చంద్ర శేఖరుడు హరిబ్రహ్మలకు జ్ఞానాన్ని ప్రసాదించాల నుకున్నాడు. వెంటనే వారి ముందు ఒక దివ్యతేజో రాశిని ఆద్యంతాలు తెలియని స్తంభలింగరూపంలో అవతరించేలా చేశాడు. అప్పటిదాకా అక్కడ లేని ఆ దివ్యతేజోస్తంభం ఏమిటా అని హరి, బ్రహ్మలు యుద్ధంమాని విస్తుపోతూ చూశారు. వెంటనే పార్వతీ వల్లభుడు తన దివ్యలీలా విలాసంతో వారికి ఓ పరీక్ష పెడుతున్నానని, ఆ స్తంభం (లింగం) అగ్రభాగాన్ని ఒకరు, అడుగు భాగాన్ని మురొకరు చూసి రావాలని, ఎవరు ముందుగా వస్తే వారే గొప్పని, వారికే సర్వాధిపత్యం అని చెప్పాడు. వెంటనే బ్రహ్మ హంసరూపుడై ఆ తేజో లింగం అగ్రభాగానికి చేరటానికి వెళ్ళాడు. విష్ణువు వరాహరూపుడై ఆ లింగం మూలంఎక్కడుం దోతెలుసుకోవటానికి పాతాళం వైపు ప్రయాణం చేశాడు.హరి, బ్రహ్మలకు ఆ దివ్యతేజో రాశి ఆద్యంతాలు ఎంతకీ అంతు పట్టలేదు. ఇంతలో పై నుండి ఒకకొతకి(మొగలిపువ్వు) రావటం హంస రూపంలో ఉన్న బ్రహ్మ చూశాడు. బ్రహ్మ మొగలి పువ్వును ప్రలోభపెట్టి తాను ముందుగా తేజో రాశి అగ్రభాగాన్ని చూశానని చెప్పుకోవటానికి సాక్ష్యంగా ఉండమని కోరాడు. పాతాళం వైపు వెళ్ళిన విష్ణువుకు తేజోరాశి పీఠభాగం ఎంత దూరం వెళ్ళినా కనిపించలేదు. ఇంతలో అబద్ధపు సాక్ష్యం చెప్పేందుకు మొగలి పువ్వును వెంట పెట్టుకొని శివుడి దగ్గరకొచ్చాడు. బ్రహ్మ, ఆ తర్వాత కొద్ది సేపటికి విష్ణువు తేజోలింగం అడుగు భాగం తాను కనుక్కోలేకపోయానని బాధపడుతూ పై కొచ్చాడు. శివుడికి బ్రహ్మ తేజోరాశి అగ్రభాగాన్ని తాను చూశా నని అందుకు సాక్ష్యంగా కేతకిని కూడా వెంటపె ట్టుకొచ్చానన్నాడు. ఆ అసత్య మాటలకు శివుడికి కోపం ముంచుకువచ్చింది. వెంటనే భైరవుడిని సృష్టించి అసత్యమాడినందుకు బ్రహ్మను దండించ మన్నాడు.భైరవుడు అప్పటిదాకా బ్రహ్మకున్న ఐదుతలలలో అబద్ధం ఆడిన తలను తుంచేశాడు. తరువాత తప్పును తెలుసుకున్న బ్రహ్మ ఈశుడిని శరణు వేడుకొన్నాడు. పక్కనే ఉన్న విష్ణువు కూడా అప్పటికే శివుడి గొప్పప్పతనాన్ని గ్రహించి శివుడికి నమస్కరించాడు. బ్రహ్మ తప్పును క్షమించమని కూడా వేడుకున్నాడు. ఇంతకు ముందు లాగానే బ్రహ్మకు సృష్టి అధికారం ఉంటుందని, అయితే ఇతర దేవతల్లాగా బ్రహ్మకు ఆలయాలు, పూజలు ఏవీ ఉండవని చెప్పాడు. అబద్ధం ఆడకుండా వాస్తవాన్ని తెలిపిన విష్ణువు అందరి చేత పూజలం దుకుంటాడని, స్థితి కారకుడిగా వెలుగొందుతాడని అన్నాడు.మొగలిపువ్వును చూసిఅసత్యమాడిన పాపానికి తన పూజలో మొగలిపువ్వుకు చోటుండ దని అన్నాడు. భక్తవత్సలుడైన శివుడు అప్పుడు కొంత శాంతించి శివపూజకు పనికి రాకపోయినా శివభక్తులు మాత్రం మొగలిపువ్వును ధరిస్తారని, అలా జన్మను చరితార్థం చేసుకోమని చెప్పి అంత ర్ధానమయ్యాడు. ఈ కథా సందర్భంలో ఎంతటి వారైనా అసత్యమాడితే పాపఫలితాన్ని అనుభవిం చాల్సి తెలియజెప్పే సందేశం ఇమిడి ఉంది. మాన వులాంతా సత్యమార్గంలోనే నడుచుకో వాలన్న ఈశ్వర సందేశం ఇక్కడ కనిపిస్తోంది. అని వారు తెలియపరిచారు. సర్వేజనా సుఖినోభవంతు సమస్త దేవ సన్ మంగళహానిభవంతు ఓం శాంతి శాంతి.



ప్రతి బాలిక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

పర్వతారోహకులు ఆశా మాల్వియా

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (మనం న్యూస్: ప్రతి బాలిక ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని క్రీడాకారిణి, పర్వతారోహకులు ఆశ మాల్వియా అన్నారు. దేశ వ్యాప్తంగా సైకిల్ పై పర్యటిస్తోన్న ఆమె శనివారం కరీంనగర్ జిల్లాకు చేరుకుని జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను కలిశారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల్లో తాను పర్యటిస్తున్న సందర్భంగా ఎదు రైనా అనుభవాలను వెల్లడించారు. అనంతరం మానకొండూరు లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలతో ముచ్చ టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత, రక్షణతో కూడిన భారత దేశాన్ని గురించి చాటేందుకు తాను సైకిల్ పై భారత దేశ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలికలు వారి లక్ష్యం కచ్చితంగా నిర్దేశించుకోవాలని, సమస్యలు ఆ లక్ష్యం ముందు చాలా చిన్నవని అన్నారు. నవంబర్ 1న గుజరాత్ లో ప్రారంభమైన ఆశ మాల్వియా సైకిల్ యాత్ర సెప్టెంబర్ 29న ఢిల్లీలో ముగి యనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సఖి అడ్మిన్ లక్ష్మి పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న గుట్ట జాతర

- కోనేటి స్నానాలు .... అభిషేకాలు
- భక్తులతో కిక్కిరిస్తున్న ఆలయాలు

మరిపెడ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామ శివారులో శ్రీ ఆగస్టువేశ్వర స్వామి గుట్ట జాతర శనివారం నుండీ జోరుగా సాగుతుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శనివారం తెల్లవారుజామున నుండి కోనేటి స్థానాలు అభిషేకాలు చేసుకోవడానికి భక్తులు వందలాదిగా తరలివచ్చి క్యూలో నిల్చు న్నారు.పూజారి ప్రసాద్ శర్మ భక్తులకు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారి ప్రసాదు శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వ దినంలో నియామనిష్ఠాలతో ఉపవాసం జాగారం చేసిన వారికి ముక్తిని ప్రసాదించే భాగ్యం కలుగుతుందని ప్రతితి అన్నారు. భాద్రపద మాసంలో ఆకాశమార్గాన దివ్యమైన ప్రకాశ దర్శనమిచ్చే జ్యోతి స్వరూపుడు శ్రీ అగస్త్యేశ్వర స్వామి అన్నారు. అందుకే శివునికి ఇష్టమైన ఆహారం పులిహోర అన్నారు. ఈ సందర్భంగా ఆగస్త్యేశ్వర స్వామి దేవాలయం గుడి చుట్టూ భక్తులు వారికి పులిహోర బెల్లం పానకం ఇక్కడి విశిష్టత కలిగిరి స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరిస్తారని ఆయన తెలి పారు. ఇంత చరిత్ర కలిగిన దేవాలయానికి దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

భక్తులకు పులిహోర, చలివేంద్రం, హెల్త్ క్యాంపు

మహాశివరాత్రి సందర్భంగా గుట్టపైన మూడు రోజులపాటు జరిగే ఈ జాతరకు వివిధ జిల్లాలు రాష్ట్రాలు నుండి తరలి వస్తున్న భక్తులకు సౌకర్యంగా తాగునీటి సౌకర్యం ,పులిహోర ప్రసాదం, తో పాటు ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది భక్తులకు గ్లూకోస్ పొట్లాలు, మందులు అందుబాటులో ఉంచారు. గుట్టపైన ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కోనేరు చుట్టూ రెవెన్యూ సిబ్బందిని కాపలాగా ఏర్పరిచారు. అభిషేకాలు చేసే సంద ర్భంగా గర్భగుడిలో ఇరుకుగా మారడంతో పూజలు ఆలస్యంగా జరుగుతున్నాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచా యతీ సిబ్బంది స్థానిక సర్పంచి అందుబాటులో లేకపోవడంతో క్యూలో ఉన్న భక్తులు ఇబ్బందులకు గురయ్యారు.

శివనామస్మరణతో మారుమోగిన కైలాసపురం

- శివరాత్రి సందర్భంగా రాజ్యశ్యామల యాగం
- కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం
- లింగోద్భవ కాలంలో మట్టిలింగాలకు అభిషేకం
- శ్రీ చాముండేశ్వరి గురుదత్త పీఠం శ్రీరామ్‌చరణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

దౌల్తాబాద్, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట గాజులపల్లి కైలాసపురం గ్రామంలోని 550 సంవత్సరాల శివాలయం పునర్నిర్మాణం చేస్తున్న శివాలయ ప్రాంగణంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ చాముండేశ్వరి గురుదత్త పీఠం వ్యవస్థాపకులు శ్రీ కొడకండ్ల శ్రీరామ్ చరణ్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన రాజ్యశ్యామల యాగాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు శివపార్వతుల కళ్యాణం, లింగోద్భవ కాలంలో మహ న్యాసపూర్వక శత రుద్రాభిషేకాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హిందూధర్మం ఆధ్యాత్మిక ఛానెల్ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పరమ పవిత్రమై న పుణ్యస్థలిలో తిరిగి జీర్ణోద్ధరణ చేసుకుంటున్న సందర్భంగా ఈ భగవత్ కార్యంలో భక్తులు పాలుపంచుకోవాలని కోరారు. ఈ ఆలయంలో సాక్షాత్ దేవతలే శివలింగాన్ని ప్రతిష్ఠించారని పురాణా లు చెబుతున్నాయి. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ ఆలయంలో వేల సంవత్సరాల తర్వాత శివలింగాన్ని ప్రతిష్ఠించే భాగ్యం మనందరికీ కలిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సివిల్ సప్లై మాజీ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టివి 5 మేనేజింగ్ డైరెక్టర్ రవిందర్, మార్కెటింగ్ ఎం.ఇ మూర్తి, సర్పంచ్‌లు కొమ్మెర పూజిత వెంకట్‌రెడ్డి, అప్పవారు శ్రీనివాస్‌తో పాటు వేద బ్రాహ్మణ పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కొంగుబంగారంగా వెలుస్తున్న రామలింగేశ్వర స్వామి

మిరుదొడ్డి, ఫిబ్రవరి 18, మనం న్యూస్ః ప్రజలు భక్తిభావాన్ని కలిగి ఉండాలని మోతె సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మోతె గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో పురోహితులు రామ్మూర్తి, రాజమనోహర శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి అభిషేకాల్లో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఉదయం నుండి భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మహాశివరాత్రి పురస్కరిం చుకొని రెండు రోజుల పాటు ఆలయం వద్ద జాతర మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా నిలిచిన రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని మొక్కులు తీర్చుకుంటు న్నారు. నేడు జరిగే జాతర మహోత్సవానికి ఎంపి ప్రభాకర్‌రెడ్డి హాజరుకా నున్నారని సర్పంచ్ తెలిపారు. మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రాలతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో మహాశి వరాత్రి సంద ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అన్ని దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

సంగమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన కలెక్టర్, సీపీ

ఖమ్మం, ఫిబ్రవరి 18 (మనం బ్యూరో) : మహా శివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ లు కుటుంబ సమేతంగా ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీసంగమేశ్వర ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రసిద్ధి గాంచిన శ్రీ సంగమేశ్వర అలయన్ని ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా దర్శించుకుంటామని ఈ ఏడు కుడా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని

హరహర మహాదేవ శంభో శంకర

వరంగల్, ఫిబ్రవరి 18, మనం ప్రతినిధి : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా హనుమకొండలోని వేయిస్తంభాల దేవాలయం శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి – జ్యోతి దంపతులు కుటుంబసమేతంగా దర్శించుకొని అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతుణ్ణి వేసుకున్నట్లు వారు తెలిపారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో సిఎం కేసీఆర్ సేవలు కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రధాని కావాలని ప్రజలు ఆకాంక్షతో ఉన్నారన్నారు. ఎమ్మెల్యే వెంట రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో....

స్టేషన్ ఘన్పూర్ మండలంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాల్లో విద్యుత్ దీపాలతో అలంకరించారు ఉదయం నుండి పెద్దఎత్తున భక్తులు చేరుకొని శివ దర్శనం చేసుకున్నారు. శివలింగాలకు పాలు పోసి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు కుటుంబ సభ్యులతో ఉదయం దేవాలయాల్లోకి వెళ్లినవారు సాయంత్రం వరకు కూడా అక్కడే కొంతమంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని శివాలయంలో ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరారు అదేవిధంగా శివునిపెల్లి శివాలయం, సాయిబాబా, అమ్మవారి దేవాలయాల్లో కిటకిటలాడారు భక్తులు తాటికొండ శివాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫతేపూర్ గ్రామములో వెలసిన శివలింగానికి ప్రత్యేకంగా వివిధ గ్రామాల నుండి పూజలు నిర్వహించారు రాఘవపూర్, ఇప్పగూడెం, పామునూరు గ్రామాలతోపాటు శ్రీ గుబులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేకంగా శ్రీ రంగాచార్యులు పూజలు నిర్వహించి భక్తులను ఆనందపరిచారు. ఇక సాయంత్రం పూట దేవాలయాల వద్ద విద్యుత్తు అలంకరణలతో భక్తుల్ని అలరింపజేశాయి ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య, స్థానిక ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, స్టేషన్ ఘన్పూర్ ఏసిపి రఘు చందర్ దంపతులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరా, మాజీ మంత్రి బిజెపి నాయకులు గుండె విజయ రామారావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గాదె పద్మ, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపిపి రేఖాగట్టయ్య, స్థానిక తహసిల్దార్ పూల్ సింగ్ చౌహాన్, శివునిపల్లి ఎంపీటీసి లతా శంకర్, రాజు, స్టేషన్ ఘన్పూర్ ఎంపీటీసి లు గన్ను నరసింహులు, దయాకర్, రాజు, నియోజకవర్గ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు

కాజీపేట/పర్వతగిరిలో....

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మడికొండ లోని మెట్టుగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ పూజారులు స్వామి వారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆ పరమేశ్వరుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతాల శివయ్యను దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే అరూరి....

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల గుట్ట శివయ్యను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో....

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామంలోని శివాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు సందర్శించి, ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్ష్యులు సంగని సూరయ్య, నాయకులు మారం రాము, లావుడ్యా హరికిషన్, చల్ల చెన్నకేశవరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్ , తాటిపల్లి శివ కుమార్, సారంగ పాణి, ఈదునూరి యాకయ్య, కారింగుల సురేష్, బక్కి కుమార్, పెద్దకొర్పోల్ సర్పంచ్ మహ్మద్ పాష, ఎంపిటిసి కర్ర సుకన్య చెన్నారెడ్డి, పెద్ద కొర్పోల్ గ్రామ పార్టీ అధ్యక్ష్యులు బాధావత్ శోభన్, టెంపుల్ చైర్మన్ రామానుజం జగదీశ్వర్, గ్రామ పెద్దలు ఇంద్ర సేనా రెడ్డి, బుచ్చి రెడ్డి, మెండెం వీరస్వామి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్టలో.....

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆలయాలు శనివారం శివనామస్మరణతో మార్మోగాయి. శని త్రయోదశి మహాశివరాత్రి ఒకే రోజు కావడంతో ప్రాతః కాలం నుండి ఆలయాలలో భక్తుల కోలాహలం ప్రారంభమైంది మచ్చుపాడునాయిని గుట్టపై వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి మూడు రోజుల జాతర ప్రారంభం కాగా మండల కేంద్రంతో పాటు అమ్మాపురం, వెల్దండ, హనుమంతపూర్ లతో పాటు పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు జాగరణలు వీధి భాగవతాలతో శివరాత్రి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు..

భీమారంలో.....

గ్రేటర్ పరిధిలోని 55 డివిజన్ భీమారం భీమా శంకరనికి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంట ఎర్రగట్టు గుట్ట చైర్మన్ లక్ష్మణ్, బి.ఆర్.ఎస్ జిల్లా యూత్ నాయకులు జక్కుల విజయ్ కుమార్,ఎర్రగట్టు గుట్ట డైరెక్టర్లు త్యాగరాజు బి.ఆర్.ఎస్ నాయకులు రఘు,గడ్డం భార్గవ్ తదితరులు ఉన్నారు.

నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో...

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ఉన్న శివలింగనికి అభిషేకం చేశారు. మండలంలోని పెద్దకొర్పోల్ గ్రామంలో శివాలయాన్ని సందర్శించి స్థానిక సర్పంచ్ మహబూబ్ పాషాతో కలిసి శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, జడ్పిటిసి సరోజన హరికిషన్, ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యులు చెన్నకేశవరెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మరెడ్డి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, సారంగపాణి, యాకయ్య, కరింగుల సురేష్, బక్కి కుమార్, పెద్దకొర్పోల్ ఎంపిటిసి కర్ర సుకన్యచెన్నారెడ్డి, పెద్దకొర్పోల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాదావత్ శోభన్, జగదీశ్వర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఆలయ అభివద్ధికి లక్ష విరాళం....

మండల కేంద్రంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివద్ధికి నెక్కొండ మండల కేంద్రనికి చెందిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మరెడ్డి రవీందర్ రెడ్డి రుక్మిణి దంపతులు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ ప్రాంగణంలో సౌండ్ సిస్టం, మైకులు ఇతర అవసరాల కోసం లక్ష రూపాయలను విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ మేరకు ఆ దంపతులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శాలువాతో సత్కరించారు.

మల్హార్‌లో....

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని కొయ్యూరు గ్రామ సమీపంలోని మానేరు తీరాన వెయ్యి సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు అద్భుతంగా తొలిచిన ఏకశిలా గుహలయాలు అయిన నైన గుడుల్లో శివరాత్రి పండుగ సందర్భంగా శనివారం నాడు వేద బ్రాహ్మణోత్తములచే శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా, అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి పక్కనుండి మూడు కిలోమీటర్ల దూరంలో దట్టమైన దండకారణ్యంలో మానేరు తీరాన అత్యంత వైభవంగా తొలిచిన ఏకశిలా గుహలయానికి ఉదయం నుండే భక్తుల రద్దీ ప్రారంభమైంది. నైన గుడులకు వెళ్లే దారి అంతా భక్తులు, వాహనాలతో నిండి, దండకారణ్యమంతా శివనామ స్మరణతో మారుమ్రోగింది. శివుని తరపున జడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, పార్వతి తరపున కొండపర్తి మనెమ్మ వైకుంఠం దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. తాడిచర్ల ప్రాంతంలో బొగ్గునిక్షేపాలు వెలికితీస్తున్న ఏఏమ్మార్ ప్రైవేట్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి సారధ్యంలో భక్తులకు 50 కిలోల పులిహోర పంపిణీ చేశారు. శివపార్వతుల కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కొయ్యూరు ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నాచారం గ్రామ సమీపంలోని మల్లన్న గుట్ట పైన జరిగిన శివరాత్రి ఉత్సవాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద తుండ్ల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి పంచాయతన మందిరంలో లోక కళ్యాణార్థం శివ పార్వతి కళ్యాణం, రుద్రాభిషేకం ఎంపీపీ చింతలపల్లి మల్హార్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు జక్కు రాకేష్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ తిరుపతి పటేల్, కొయ్యూరు సర్పంచ్ సిద్ది లింగమూర్తి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నైన గుళ్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం

- ఏకశిలా గుహాలయాన్ని దర్శించుకోవడం అదృష్టం
- రహదారి నిర్మాణానికి ప్రయత్నం చేస్తాం
- జెడ్పీ చైర్మన్ పుట్ట మదు

మల్హార్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: కాకతీయ రాజులు అద్భుతంగా తొలచిన ఏకశిలా గుహల యాలైన నైన గుడులను దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, నైన గుళ్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మహాశివ రాత్రి సందర్భంగా మల్హార్ మండలం కొయ్యూర్ సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలోని నైన గుళ్ళలో జరుగుతున్న శివ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు జక్కు రాకేష్ తో కలిసి పాల్గొన్న పుట్ట మధు భక్తులనుదేశించి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అన్నారు. దట్టమైన దండకారణ్యంలో అద్భుతంగా నిర్మించిన యావత్తు తెలంగాణలోనే ఏకైక ఏకశిలా గుహాలయాలు నైన గుడులకు సరైన దారి లేకపోవడంతో ఇంతకాలం జన ప్రాచుర్యంలోనికి రాలేదని, ఆరు సంవత్సరాల నుండి పలు పత్రికల్లో కథనాలు వెలువడడంతో శివ భక్తుల రద్దీ బాగా పెరుగుతుందని అన్నారు. ఇంతటి అద్భుతమైన గుహాలయాన్ని అభివృద్ధి పరిచి ప్రచారం కల్పించినట్లయితే ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని పుట్ట మధు అన్నారు. ఆలయ అభివృద్ధికి కమిటి సభ్యులు కోరినట్లుగా తమవంతు సహకారం తప్పకుండా అందిస్తామని, ఆలయ ప్రాంగణంలో ప్లాట్ఫాం, మెట్లు, మండపం, విద్యుత్ సౌకర్యం తదితర అభివృద్ధి పనులు దాతల సహకారంతో పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. ఆలయానికి రహదారి సౌకర్యం కోసం ప్రయత్నం చేస్తామని, పూర్తి అటవీ ప్రాంతం గుండా రోడ్డు ఉండటం మూలంగా అటవీశాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని, ఇందుకు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని చెప్పారు. భక్తులకు సౌకర్యాలు, వసతుల కల్పన విషయంలో పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆరు సంవత్సరాలైన అమలుకాని ముఖ్యమంత్రి హామీలు

నెక్కొండ, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏ నాయకులను 2017లో మహా శివరాత్రి రోజున ప్రగతిభవన్ పిలిపించుకొని ఆ శివుని సాక్షిగా వీఆర్ఏలను ఇతర శాఖలకు పంపిస్తూ రెగ్యులరైజ్ చేస్తామని, పదోన్నతులు కల్పిస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీలు ఇచ్చి నేటితో 6 సంవత్సరాలు పూర్తి అయిందని వీఆర్ఏ రాష్ట్ర జాయింట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ, వరంగల్ జిల్లా వీఆర్ఏ జేఏసి కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. 2020 సెప్టెంబర్ 9 న కొత్త రెవెన్యూ చట్టం తీసుకువస్తూ వీఆర్వో వ్యవస్థ రద్దు చేస్తూ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలను అందరిని పే స్కెల్ ఎంప్లాయీస్‌గా గుర్తిస్తామని, అర్హులకు పదోన్నతులు కల్పిస్తామని, 55 సంవత్సరాలు నిండిన వారసులకు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా ఇట్టి హామీలు ఇప్పటికి అమలు కాలేదని అన్నారు. రెండు సంవత్సరాల నుండి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినపత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేకపోవడంతో తెలంగాణ ఉద్యమమే ఆదర్శంగా 80 రోజులు సమ్మె చేసి 50 మంది వీఆర్ఏల ప్రాణాలు కూడా కోల్పోయారని మునుగోడు ఎన్నికల కోడ్ ముగియగానే జీవోలు విడుదల చేస్తాము అని చెప్పి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, మంత్రి కేటీఆర్ సమ్మె విరమింపజేశారని గుర్తు చేశారు. సమ్మె విరమించి నాలుగు నెలలు గడిచినా మంత్రి కేటీఆర్ పలుసార్లు చర్చలు జరిపినా ఏ ఒక్క జీవో ఇప్పటి వరకు విడుదల కాలేదని, శివరాత్రి రోజున ఇచ్చిన హామీలు అమలు కాక వీఆర్ఏల జీవితాల్లో ప్రతి రోజు జాగారలే మిగిలాయని ప్రస్తుతానికి 18 వ తేది అయినా మహా శివరాత్రి పండుగ పూట ఇంకా వీఆర్ఏల జీతాలు కూడా పడలేదని అన్ని విధాలుగా వీఆర్ఏలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు



కాటారం, ఫిబ్రవరి 18, మనం న్యూస్: మాజీ మంత్రి,ఏఐసిసి కార్యదర్శి,మాజీ మంత్రి, ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబును మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ చర్చల్లో కాపు కుల సంఘం కొరకు హైదరాబాదులో స్థలం ఇచ్చి పక్క భవనం నిర్మించాలని,ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం, కాపు కులస్తుల సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీలో చర్చించడంతో ఆయనను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లిలో కాంగ్రెస్ నాయకులు కొట్టే ప్రభాకర్,కొట్టే జనార్దన్ ఇంట్లో ఎమ్మెల్యే శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ ప్రాంతంలో గల పేద కుటుంబాల పిల్లల కోసం ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు,కాలేజీలు నిర్మించామని, కొందరు తన పేరును వాడుకోవడానికి అనునిత్యం దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది వాళ్లకు అలవాటుగా మారిందని శ్రీధర్ బాబు ఎద్దేవ చేశారు. మున్నూరు కులస్తులతోపాటు ఈ ప్రాంత ప్రజలు తనకు రాజకీయంగా ఎదగడానికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, ఇకముందు తనకు సహాయ, సహకారాలు అందించినట్లయితే పూర్తిస్థాయి లో ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం మండల శాఖ అధ్యక్షులు తోట కోటేశ్వర్,మున్నూరు కాపు సంఘం నాయకులు కొట్టే ప్రభాకర్, కొట్టే జనార్ధన్, కొట్టే శ్రీశైలం,కొట్టే శ్రీహరి,చీమల రాజు ఆధ్వర్యంలో శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మహేశ్వరి,కోటిచింతల రామ్మోహన్రావు,ఎంపీపీ కురు సం బుచ్చక్క, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు టి.దేవేందర్ రెడ్డి, ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు మహేష్ రవీంద్రరావు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు మల్లయ్య,తోట రామ్ చందర్, చీమల వెంకట స్వామి,బిసుల నరసయ్య, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా

కాటారంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తా

- శాసనసభ్యులు శ్రీధర్ బాబు

భూపాల్ పల్లి, ఫిబ్రవరి 18, మనం ప్రతినిధి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ప్రభుత్వం ఏర్పాటు కాగానే కాటారం మండల కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తానని మంథని శాసనసభ్యులు దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు. ఆయన శనివారం రోజు కాటారం మండల కేంద్రంలో మున్నూరు కాపు సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాల్ పల్లి ,పెద్దపెల్లి జిల్లాలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. తాను గతంలో మంజూరు చేసిన విద్యాసంస్థల్లో అధిక శాతం పేద విద్యార్థులు చదువుతున్నారని వారి విద్యాభివృద్ధి కోసం ఇంకా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కాటారంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే ఎంతోమంది యువకులు డాక్టర్లు తయారవుతారని దానికి మీ అందరి సహకారం కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. పేద ప్రజల ఆశీర్వాదంతోనే తాను ఈ స్థాయి చేరానని ఇకముందు మీ అండదండలు ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ ప్రాంతము ప్రజల రుణాన్ని తీర్చుకోవడానికి కృషి చేస్తానని అందుకు తాను నిరంతరము పనిచేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొంతమందికి తన పేరు పలకనిదే నిద్రపోరని అలాంటి వారిని నేను లెక్క చేయనని ప్రజలు తనకు అండగా ఉండాలని ఆయన అన్నారు. మీరు చేసిన సన్మానంతో తనకు బాధ్యత ఇంకా ఎక్కువ పెరిగిందని, మీకు ఇచ్చిన ఆమెని నిలబెట్టుకుంటానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు అధ్యక్షుడు కోటేష్ సంఘ నాయకులు కొట్టే శ్రీశైలం శ్రీహరి జనార్దన్ ప్రభాకర్ బాపయ్య చీమల రాజు గోనె రవి పశువుల రామచంద్రన్ చీమల వెంకటస్వామి మహేష్, రామన్న అప్పీ తోట రామచంద్రం రాజ బాపు తదితరులున్నారు.

కోట మణి చరణ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేత గాదంపల్లి

మల్హార్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని మల్లారం గ్రామంలో కోట మణి చరణ్ స్మారక మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గాదంపల్లి గ్రామ జట్టు విజేతగా నిలువగా, రెండవ స్థానంలో తాడిచర్ల జట్టు నిలిచింది. ప్రథమ బహుమతి రూ. 10,000 గాదంపల్లి జట్టుకు, ద్వితీయ బహుమతి రూ. 5,000 తాడిచర్ల జట్టుకు కోట మణి చరణ్ తండ్రి కోట సమ్మయ్య క్యాష్ ప్రైజ్, టోర్నీ అందించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, ఎంపీటీసీ ఆవిర్నేని ప్రకాష్ రావు, సుంకు రాము, కోట రవి, ఆవిర్నేని జలపతి రావు, దిలీప్ రావు, పురుషోత్తం రావు, ఆగ రావు, లింగన్నపేట రమేష్, లింగయ్య, శ్రీధర్, సమ్మయ్య, రవి, టోర్నీ ఆర్గనైజర్స్ దేవేందర్, రాజేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : విద్యుత్ షాక్ తో ఒకరు మతి చెందిన సంఘటన మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండకింది నర్సింహులు (38) అదే గ్రామ రెవిన్యూ పరిధిలోనే రవీందర్ రెడ్డి అనే రైతు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నాడన్నారు. పక్క గెట్టు వ్యవసాయ దారుడు బండారి రాజయ్య ఫెన్సింగ్ చేసి వున్న తన పొలం చుట్టూ అడవి పందుల నివారణకై కరెంట్ షాకు పెట్టాడని తెలిపారు. అది తెలియని నర్సింహులు పొలం పరిశీలిస్తుండగా కరెంటు షాకుతగిలి అక్కడిక్కడే మతి చెందినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సజన్ కుమార్ తెలిపారు. మతుడికి భార్య లావణ్య కుమార్తె, కుమారుడు ఉన్నట్లు తెలిపారు గ్రామస్తులు. నర్సింహులు మరణ వార్తతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

వైఎస్ షర్మిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- వైఎస్ షర్మిల భేషరతుగా క్షమాపణ చెప్పాలి లేకుంటే పాదయాత్రను అడ్డుకుంటాం

రాయపర్తి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో 100 ఎకరాలు భూమి కబ్జా చేసారని తప్పుడు ఆరోపణలు చేస్తూ, మంత్రి గౌరవానికి భంగం కలిగిస్తూ, పేరు ప్రతిష్టలు దెబ్బ తీస్తూ మాట్లాడినందుకు శనివారం సన్నూర్ గ్రామంలో ప్రజలు వైఎస్ షర్మిల ను అరెస్ట్ చేయాలని నిరసన వ్యక్తం చేసి, తక్షణమే మా మంత్రికి క్షమాపన చెప్పకుంటే పాదయాత్ర ను అడ్డుకుంటామని నిరసన వ్యక్తం చేసి, రాయపర్తి పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, స్థానిక సర్పంచ్ లు నలమాష సారయ్య, గూబ యాకమ్మ ఎల్లయ్య, వెంకటలక్ష్మి, గ్రామ ప్రజాలు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమ్రోగుతున్న ఆలయాలు

తాండూర్ టౌన్, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): తాండూర్ పట్టణ ప్రజలు, ఎల్లవేళలా ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండేలా ఆ యొక్క పరమశివుడు అనుగ్రహించాలని, తాండూర్ పట్టణ బి ఆర్ఎస్ యువజన విభాగ అధ్యక్షులు అనిల్ బాండ్ కోరారు. శివరాత్రి ఉపవాస భక్తి ప్రవక్తులతో నిర్వహిస్తున్న భక్తులకు, నియోజకవర్గ ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, రోహిత్ అన్న యువ సైన్యం సభ్యులకు అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

తాండూరులో.....

రాష్ట్ర బీ సీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం

అంతారం తండా సమీపంలోని భూకైలాస్ శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వాసుపవార్,శంకర్ నాయక్, అంతారం తండా సర్పంచ్ రాంచందర్ నాయక్, అంతారం తండా వాసులు శుభప్రద్ పటేల్ గారిని స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా అంతారం భూ కైలాస్‌లో పూజలు చేయడం చాలా సంతోషంగా ఉంద

న్నారు. అనంతరం తాండూర్ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో దినదినం అభివృద్ధి చెంది తాండూర్ ప్రజలు ఆర్థికంగా ఎదగాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు భాను ప్రసాద్, విజయ్, హరీష్, కుర్వ బాలు, నరేశ్ గౌడ్, శ్రీశైలం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

- తాండూర్ డీఎస్పీ శేఖర్ గౌడ్

తాండూర్ టౌన్, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): తాండూర్ పట్టణం లోని బ్రహ్మకుమారి సమాజంలో ఏర్పాటు చేసిన శివరాత్రి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ డిఎస్పి జి శేఖర్గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కూడా ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, అటువంటి అప్పుడే మహాశివుని దర్శన భాగ్యం లభిస్తుందని, ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, పరమత సహనం మొదలగు సద్గుణాలను కలిగి ఉండాలని ఆయన కోరారు. అంతకుముందు బ్రహ్మకుమారి సమాజం సభ్యులు మహ శివరాత్రి యొక్క విశిష్టతను, ఆ పరమ శివుని గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, బ్రహ్మకుమారి సమాజం ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఛలో ట్యాంక్ బండ్‌కు తరలివెళ్ళండి

- ఎర్రన్ పల్లి శ్రీనివాస్ పిలుపు

కోడంగల్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: హిందూ మతం ముసుగులో హమారా ప్రసాద్ అనే కరడుగట్టిన మతోన్మాది ఇటీవలి కాలంలో భారత రాజ్యాంగం మరియు రాజ్యాంగ నిర్మాత పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బహుజన మేధావులు డా'జిలకర శ్రీనివాస్, మచ్చ దేవేందర్‌ల ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై నిర్వహించే కార్యక్రమానికి మేధావులు, బుద్ధిజీవులు, బహుజనులు, అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగం పై, రాజ్యాంగ నిర్మాతపై కించపరిచే విధంగా మాట్లాడే ఎంతటి వ్యక్తినైనా సహించేది లేదని, కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రజా సంఘాల నాయకులు, ఉద్యమకారులు, కవులు, కళాకారులు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

శివాలయంలో పండ్లు పంపిణీ చేసిన ఎంపీటీసీ

ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 18, (మనం న్యూస్): మండల కేంద్రంలోని శివాలయం వద్ద శనివారం ఆత్మకూర్ మండల ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి శివాలయంలో మండల ప్రజలందరిపై శివుని చల్లని చూపులు ఉండాలని పూజలు నిర్వహించి ఉపవాసం ఉన్న భక్తులకు పండ్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఉపసర్పంచ్ నవ్య భాస్కర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, యాస ఇంద్రారెడ్డి, మోత్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ, బొబ్బల ఇంద్రారెడ్డి, రాచమల్ల సత్తయ్య, పోతగాని మల్లేశం, పొన్నగాని జహంగీర్ రామలింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్, మాలగ క్రాంతి, లోడి ప్రదీప్, కోరె మల్లేష్, పంజాల రాజు, సోలిపురం అరుణ, బీసు ధనలక్ష్మి, నాతి మల్లికార్జున్, యాస మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్టేజి డెకరేషన్ పరదాల బహుకరణ

ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి18(మనం న్యూస్)ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళావేదిక అలంకరణ నిమిత్తం స్వర్గీయ దంతూరి లక్ష్మీ రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు దంతూరి వెంకటేశ్వర్లు (ఎంపీవో) మరియు దంతూరి మల్లికార్జున్ (టీఎస్‌పిడిసిఎల్ డిఇ)లు పాఠశాలకు 25వేల రూపాయల విలువైన నూతన డెకరేషన్ పరదాలు అందజేశారు. శనివారం శివరాత్రి సంధర్భంగా సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నేతాజీ యువజనసంఘం అధ్యక్షులు ప్రతికంఠం శంతన్‌రాజు, కోరె మల్లేశంలు వాటిని అలంకరించి ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజనమండలి ప్రధానకార్యదర్శి ఎలిమినేటి మురళీ, యువజనమండలి సభ్యులు ఎలగందుల శ్రీను, యాస కిరన్, మహేందర్, గడ్డం నరేష్, తొండల అనీల్, యాస సుభాష్, లోడి క్రాంతి, విశాల్, నరేష్, వినయ్, శివాజీ, మణికంఠ, అఖిల్, వసీం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దళిత సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి

తాండూర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: తెలంగాణ దళిత సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి వికారాబాద్ జిల్లా తాండూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, సిఐటియు జిల్లా ఉపాధ్య క్షుడు కే. శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ మరియు స్వేరో ఇంటర్నేషనల్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు శివలు మాట్లాడుతూ అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకై గల మెత్తిన గొంతుక, దళితులు ఆత్మ గౌరవానికి ప్రతిక, ఆదిహిందూ ఉద్యమ నిర్మాత, విద్య ప్రదాత, దీన జనాభాంధవుడు, సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన బాగ్యోదయం మన మాదరి వెంకట బాగ్యరెడ్డి వర్మ అని పేర్కొనడం జరిగింది. బాగ్యరెడ్డి వర్మ 1888 మే 22 న దళిత కులంలో పుట్టారు. నిరుపేద కుటుంబం బాగ్యరెడ్డి వర్మకు తల్లిదండ్రులు పెట్టిన పేరు మాదరి వెంకట భాగయ్య అని దళితులు ఈ దేశం మూల వాసులని, తాము అంటారని వారం కాదని ఈ దేశ మూలవాసులైన ఆది హిందువులమని పేర్కొనడం జరిగిందని తెలియజేయడం జరిగింది. దానితోపాటు దళిత జాతి హక్కులకై వారి ఉన్నతికి కృషి చేయడం జరిగిందని పేర్కొనడం జరిగింది. దక్కన్ హ్యూమనిటిరియన్ లీగ్ అనే సంస్థ స్థాపించి జీవహింస చేయరాదని ప్రచారం చేశాడు తెలియజేయడం జరిగింది. నిన్న వర్గాల కోసం హైదరాబాదులో 26 పాఠశాలలను స్థాపించడం జరిగిందని తెలియజేయడం జరిగింది. కానీ నేడు దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో దళితులపైన

,మైనార్టీల పైన, పేద బడుగు బలహీన వర్గాల పైన, దాడులు పెరుగుతున్నాయని ప్రశ్నించే గొంతుకులను ఆపడం కోసం నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని అదేవిధంగా మతోన్మాదం రోజురోజుకు పెరుగుతూ దాడులు చేస్తుందని దీనిని ఎదుర్కోవడానికి సమాజంలో ఉన్న బుద్ధి జీవులు, మేధావులు, విద్యార్థి, ప్రజా సంఘాలు, మహిళలు, ఉపాధ్యాయులు, ఏకధాటిపైకి రావలసిన సమయం ఆసన్నమైందని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా సభ్యులు నరేష్, ప్రకాష్, కృష్ణ , బి ఎస్ పి తాండూర్ మండల్ కన్వీనర్ చెన్నప్ప, వివిధ నాయకులు అనిల్, శ్రీనివాస్, పవన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల భూకబ్జాలు అవినీతి అక్రమాలు నిరూపిస్తాం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్
- బీఆర్ఎస్‌కు సవాల్ విసిరిన కాంగ్రెస్ నాయకులు
- తిర్మలాయపల్లి గ్రామంలోని కబ్జా ఐన భూమి ఆధారాలు వెల్లడి
- సొంత ఊరిలో ఇండ్లు కట్టించలేని అసమర్థుడు అనిమిరెడ్డి

రాయపర్తి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: హాథ్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బహిరంగ సభలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహ బూబాబాద్ అనడంపోయి పొరపాటున మహబూబ్ నగర్ అన్నడు దానికి రాయపర్తి ఎంపిపి చెప్పుల దండ రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు వేస్తా అని వ్యాఖ్యానించడంతో శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి తిర్మలాయపల్లి గ్రామంలో 370/3, 374/4, 374/5 సర్వే నెంబర్ల గల అసైన్‌డ్ భూమిని బినామీల పేర్ల మీద పట్టా చేసిన బిఆర్ఎస్ నాయకుడు, భూకబ్జా చేశారని నిరూపించుతాము ఇప్పుడు చెప్పుల దండ వేసుకుంటావా ఇండ్లు వస్తే ఉస్సీ లు, బిసి లు బాగుపడతారని దురుద్దేశంతో తిర్మలాయపల్లి గ్రామానికి 50 డబుల్ బెడ్ రూముకు ఇస్తే కాంట్రాక్టు చేజిక్కించుకొని కట్టకుండా వదిలేసిన ద్రోహి ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, రాయపర్తి నుంచి తిర్మలాయపల్లి వరకు సుమారు 2 కోట్ల రూపాయల వ్యయంతో బిటి రోడ్డు కాంట్రాక్టును తీసుకొని నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నత్త నడకన పని చేస్తున్నారు మండల వ్యాప్తంగా వేసిన ఫార్మేషన్ రోడ్లను తూతుమంత్రంగా వేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొళ్ల గొట్టిన ఎంపిపి అని, బిఆర్ఎస్ నాయకులు నీతులు మాట్లాడం సిగ్గు చేటు అని ఇకపై మండలంలో కబ్జా ఐన భూముల వివరాలను, ఫార్మేషన్ రోడ్లు, బిటి రోడ్లు, సిసి రోడ్లలో జరిన అన్యాయాన్ని వెలికి తీస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ ఇల్లందుల భగవాన్, బిసి సెల్ మండల అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు చిర్రా మల్లయ్య, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, కష్ణారెడ్డి, మచ్చ నీలయ్య, డీజె శ్రీను, రవి, రాజు, రమేష్, సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

- చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం సరూర్నగర్ స్టేడియంలో సీఎం కోహినూర్ కప్ ఇంటర్నేషనల్ రిథమిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్షిప్ – 2023ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వేణుగోపాల చారి గారితోముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్పోరట్స్ కి, క్రీడాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో , నియోజక వర్గాల్లో స్పోరట్స్ స్టేడియం లు కూడా నిర్మిస్తున్నారని అన్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. స్పోర్స్ కోటాలో ఉద్యోగాలు కూడా ఇస్తున్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. క్రీడాకారులు మంచిగా క్రీడలలో రాణించి జాతీయ స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి, దేశానికి మన తెలంగాణ రాష్ట్రానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. తెలంగాణ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆఫ్ కె స్పోరట్స్ ఇండియాతో కలిసి ఈ నెల 18 నుండి 20 వరకు ఛాంపియన్ షిప్– 2023 నిర్వహించనున్నారు. ఈ ఛాంపియన్ షిప్ లో 5 దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, వివిధ రాష్ట్రాలు, జిల్లాల క్రీడాకారులు, 200 మంది పోటీ పడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రెసిడెంట్ రవి నాయక్, మహేష్, గణేష్, స్పోరట్స్ నిర్వహకులు, వివిధ రాష్ట్రాలు, జిల్లాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం మల్లికార్జున స్వామి సన్నిధికి కిక్కిరిసిన జనం

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): నాగార్జునసాగర్ కృష్ణానది గుట్టపై వెలసిన ఏలేశ్వరం మల్లికార్జునస్వామి శనివారం మహాశివరాత్రి సంధర్భంగా భక్తులు తండోపతండాలుగా వెళ్లి దర్శించుకున్నారు. ఏలేశ్వరస్వామిని దర్శించుకోవడానికి ప్రజలు నాగార్జునసాగర్ నుండి ఏలేశ్వరం గుట్టకు లాంచ్‌పై ప్రయాణం చేస్తున్నారు. ఆ గుట్ట యొక్క పవిత్రతను తెలుసుకుని ప్రజలు భక్తి శ్రద్ధలతో అభిషేకాలు, పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

సీసీ రోడ్లను పరిశీలించిన సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్

వలిగొండ, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): వలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మధిర మల్లెపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ సీసీరోడ్లను పరిశీలించారు. తదనంతరం వారు మాట్లాడుతూ వలిగొండ గ్రామపంచాయతీ ఎంఎన్ఆర్ జీఎస్ నిధుల నుండి గ్రామపంచాయతీ ఐటు కోట్లు రూపాయలు మంజూరు కాగా వాటిని పలువార్డులలో సీసీరోడ్లను వేస్తున్నామని అన్నారు. అందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు, స్థానిక వార్డుసభ్యులు పల్లెర్ల సుధాకర్, ఈతాప నరసింహ, బుంగపట్ల యాదలక్ష్మీ సుధాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ రేగు కొమురయ్య, గ్రామ ప్రజలు రేగు శ్రీను, మల్గ రాములు, బండి నరసింహ, యార శ్రీశైలం, పల్లెర్ల రామచంద్రం, ఈతాప నరసింహ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భవానీ శంకరస్వామి దేవస్థానంలో విశేషపూజలు

వలిగొండ, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో గల శ్రీ భవానీ శంకరస్వామి దేవస్థానంలో శనివారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవున్ని కోరుకున్నామని శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

ఎల్‌బి నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో గుర్తు తెలియని వాహనాలు

- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): యల్ బి నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనివార్య కారణాల వల్ల పలు కేసుల్లో ఉన్న ద్విచక్ర వాహనాలను ఈ క్రింద పేర్కొనబడిన 21 గుర్తు తెలియని బైకులు ఉన్నాయి అవి 1)ఏపీ29బీజి8099, 2)ఏపీ29సీ4403, 3)టీఎస్08ఎఫ్ బి1248, 4)ఏపీ31బీఎస్6180, 5)ఏపీ29ఈ7547, 6)ఏపీ36ఏబి9615, 7)టీఎస్08ఈజి0086, 8)ఏపీ09)ఏపీ2970, 9)ఏపీ11ఏజి2907, 10)ఏపీ11ఏఏ1364, 11)ఏపీ29బీడబ్ల్యు9072, 12)ఏపీ08బీఎన్0340, 13)ఏపీ10ఏఈ8752, 14)ఏపీ29ఏఎక్స్ 5887, 15)టీఎస్08ఈయు0320, 16)ఏపీ29జి9799, 17)ఏపీ29హెచ్1861, 18)ఏపీ28ఏఎస్0152, 19)టీఎస్08ఎఫ్ వి4872, 20)ఏపీ29ఏఏ2871, 21)ఏపీ29ఎస్6973,

బైకు యజమానులు వచ్చి తమ వాహన పత్రాలు చూపించి వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్ల ను చెల్లించి తీసుకు వెళ్లగలరని, ఎల్ బి నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. సమాచారం కొరకు ఈ ఫోన్ నం. 04027853927 ని సంప్రదించగలరని తెలిపారు.

సమాజానికి మనం ఏమి ఇచ్చాం అనేదే ముఖ్యం

- కలెక్టర్ పమేలా సత్పతి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): సమాజం మనకు ఏమి ఇచ్చింది అనేది ముఖ్యం కాదు, మనం సమాజంకి ఏమి ఇచ్చామనేది ముఖ్యమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం ఆర్కే పురం లోని బాబు జగ్జీవన్ రావు భవనంలో పీపుల్ ఫర్ ఇండియా ఐదవ వార్షికోత్సవంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంపిటీషన్ 2023 ని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ సత్పతి, యాదాద్రి భువనగిరి జిల్లా ఎడిషన్ కలెక్టర్ దీపక్,యాదాద్రి డి ఈ ఓ నారాయణరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోబోటిక్ కాంపిటీషన్ పోటీలు భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాదన్నారు. భువనగిరి జిల్లాలో పిఎఫ్ఐ తరపున ఏర్పాటు చేసిన 198 మొబైల్ లైబ్రరీలు విద్యార్థులలో పుస్తక పఠనాన్ని అలవర్చుకునేందుకు ఎంతో ఉపయోగపడతయి అన్నారు. అనంతరం పీపుల్ ఫర్ ఇండియా ప్రెసిడెంట్ సూరజ్ మాట్లాడుతూ ఐదవ సారి రాష్ట్ర మొత్తం మీద 350 స్కూల్స్‌లో కాంపిటీషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు అయిన కిచెన్ షెడ్, కంప్యూటర్స్ ,స్మార్ట్ టీవీస్, ప్రింటర్స్, సౌండ్ బాక్స్ లాంటి వస్తువులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గారేపల్లి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

వినికిడి లోపం ఉన్న వారికి సేవ చేయడం గొప్ప విషయం

- ప్రముఖ కే ఎస్ గాయని చిత్ర

ఎల్బీనగర్, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): వినికిడి లోపం ఉన్న వారికి సేవ చేయడం గొప్ప విషయం అని ప్రముఖ కే ఎస్ గాయని చిత్ర అన్నారు.ఆన్వీ హియరింగ్ సొల్యూషన్స్ తన 9వ వార్షికోత్సవం సందర్భంగా సిగ్నియా ఎక్స్క్లూజివ్ సెంటర్ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించింది. ఆమె మాట్లాడుతూ మానవ శరీరంలో ప్రతి భాగం ఎంతో ముఖ్యమైందని అన్నారు. శరీరంలో ఏ భాగము ఇబ్బందులు తలెత్తిన ఏదో ఒక రూపంలో ప్రమాదం ఉంటుందన్నారు. ముఖ్యంగా వినికిడి లోపం ఉంటే మనం ఎవరితోనూ సరిగా మాట్లాడ లేకుండా ఉంటామని ఆ బాధ వర్ణనాతీతమన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 79 వినికిడి కేంద్రాలను కలిగి ఉంది అన్నారు.కర్ణాటక, తమిళనాడు, హైదరాబాద్, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, చండీగఢ్ యూపీలో 79 కేంద్రాలను కలిగి ఉంది. ఈ కేంద్రాలు అన్ని వయసుల వారికి వినికిడి పరికరాలను ఆప్టిమైజ్ చేయడానికి మరియు సరిపోయేలా సరికొత్త అత్యాధునిక రోగనిర్ధారణ సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి సందర్భంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలోని శివాలయంలో స్వామి వారికి రుద్రాభిషేక పూజలు..... ధర్మకర్త అఖిల సాగర్ దంపతులు, ధర్మకర్త యాదిరెడ్డి, మాజీ ధర్మకర్త గుర్రం చంద్ర శేఖర్. అర్చకులు అంబా ప్రసాద్, మురళీధర్ శర్మ,శ్రవణ్, జిన్నా సంతోష్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు

ఎల్బీనగర్ ఫిబ్రవరి 18 (మనం న్యూస్):

నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి18(మనం న్యూస్): పర్యావరణ పరిరక్షకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో జరిగిన శ్రీశ్రీ పోతులూరి వీరబ్రందస్వామి వారి ఆరోధనిచ్చాల సందర్భంగా నల్లగొండ సీడ్ బాల్స్ విద్యార్థులు సీడ్ బాల్స్ వారికి అందజేసి వాటిపై అవగాహన కల్పించారు. కాగా తిమ్మాపురం గ్రామ పరిసరాలలో సూర్యానారాయణ దేవాలయం గుట్టపైన అర్చకులు భక్తులు, దేవాలయ అధికారి రాజేందర్ , వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని తదితరులు సుమారు 100సీడ్ బాల్స వినరం జరిగింది. ఆలయంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీఐ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి

నడిగూడెం, ఫిబ్రవరి18(మనం న్యూస్) : నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన నల్లగొండలో పోలీస్ శాఖలోని ఎస్సీ సీఐ పనిచేస్తున్న సత్యం తల్లి గుమ్మడిదల నాగమ్మ మృతి చెందడంతో కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షురాలు నలమాద ఉత్తం పద్మావతి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెట స్థానిక సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, గ్రామశాఖ అధ్యక్షుడు మిడిదొడ్డి శ్రీను, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్, మైనార్టీ నాయకులు మోసిన్ మీర్జా , గార్లపాటి వీరారెడ్డి, విశ్వనాద్‌రెడ్డి, వెంకన్న, శ్రీను, గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశిరాత్రి వేడుకలు

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి18(మనం న్యూస్)ః జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అర్వపల్లిలోని ఉమా మహేశ్వరి స్వామి దేవాలయంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ దపంతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉమామహేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నోముల భగత్

త్రిపురారం, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామంలో ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్. నల్గొండ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు,నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ కొండమ్మ బుచ్చిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, సైదులు, వివిధ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

కేతేపల్లి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామములో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు శ్రీ శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వరాలయంలో రాజ్యసభ ఎం.పి.బడుగుల లింగయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ బడుగుల మాట్లాడుతూ ...ఈ శివరాత్రిన భక్తులు భక్తి, శ్రద్ధలతో ఆ మహాశివునికి పూజలు చేసి ఆయన కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా ఆ మహాశివుడు చూడాలని కోరుకు న్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో తెలంగాణ ప్రభుత్వంలో పండగలకు, గుళ్లకు, పూజారులకు ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా శిథిలావస్థలో ఉన్న దేవాలయాలకు ఖర్చుకు వెనుకాడకుండా వాటిని పున: నిర్మిస్తున్నారని, దేవాలయాల వద్ద భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నారని చెప్పారు.దేవాలయాల్లో దూప, దీప, నైవేధ్యాలకు నిధులు ఇస్తున్నారని, పూజారులకు ఎప్పుడూ లేని విధంగా వేతనాలు ఇస్తూ వారిని గౌరవించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణదేనని చెప్పారు.కోరిన కోరికలు తీర్చే శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజాలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.

శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

బీబీనగర్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : శివరాత్రి పర్వదినోత్సవంలో భాగంగా మండలంలోని మహదేవపూర్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కల్యాణంలో సర్పంచ్ వేణుగోపాల్ దంపతులు

పాల్గొని తలంబ్రాలను సమర్పించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న అతిథులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆకుల ప్రభాకర్, నాయకులు మార్కెట్ సింగిల్ విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, జైనపల్లి సర్పంచ్ మొరుగాడి బాలమల్లేష్ గౌడ్, బొర్ర రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, నాయకులు బొర్ర రమేష్, పంజాల సతీష్ గౌడ్, పంజాల రమేష్ గౌడ్, రాజు, సుమన్, మునిగల్ల కృష్ణ, స్వామి రెడ్డి, పచ్చిమట్ల వంశీగౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడి మృతి

నెల వ్యవదిలో తండ్రి, కొడుకు మృతి

జాజిరెడ్డిగూడెం,ఫిబ్రవరి18(మనం న్యూస్)ః గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సైదుల మహేష్(31)సూర్యాపేట జిల్లా కోదాడలోని ఒక గురుకుల పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్నాడు. శని, ఆదివారం సెలవులు కావడంతో తన స్వగ్రామం జాజిరెడ్డిగూడెం వస్తుండగా వేల్పుచర్ల గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కాగా నెల రోజుల క్రితమే మృతుని తండ్రి మరణించారు. కుటుంబానికి ఒక్కడే కొడుకు కావడంతో తల్లి రోదనలు పలువురిని కంటతడి పెట్టిచింది. పోస్టమార్టం నిమిత్తం మృతదేహాన్ని తుంగతుర్తి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు.

ట్రస్మా ఆధ్వర్యంలో ఉచిత బస్సులు

నల్లగొండ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత పది సంవత్సరముల నుండి నల్లగొండ పట్టణం నలుమూలల నుండి పానగల్ వరకు ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఉచిత బస్సులు ఏర్పాటు చేసి ఛాయా మరియు పచ్చల సోమేశ్వరాలయాలకు వెళ్లే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉన్నాయని ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు. సహకరించిన ట్రస్మ నాయకులు యానాల ప్రభాకర్ రెడ్డి, ముక్కాముల నరసింహ యాదవ్, యం.డి బిక్షం,వి. రవీందర్ గౌడ్, పాముల అశోక్, జి.వి.రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బస్సులు ఉదయం నుండి సాయంత్రం వరకు నిరంతరాయంగా భక్తులకు బస్సు సౌకర్యం కల్పించారు.

పరమేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): మహా శివరాత్రి హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి పర్వదినం ఒకటిగా పరిగణించబడుతుందని, ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆకాంక్షించారు. శనివారం మహా శివరాత్రి పర్వదినం శుభ సందర్భంగా కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ప్రజలందరూ పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శుభ ఫలితాలు పొందాలని అభిలాషించారు.

మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు

తిరుమలగిరి, ఫిబ్రవరి 18(మనం న్యూస్) : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని జలాల్‌పురం గ్రామంలో శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయంలోని శివలింగానికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తిరుమలగిరి మున్సిపాలిటి , రూరల్ పరిధిలోని కోటిలింగాల కాలనీలో మంచులింగం దర్శనం, వినాయక టెంపుల్, గుండెపురి గ్రామాలలో గల శివాలయాలు సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తిరుమల గిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, జలాల్‌పురం శ్రీమల్లిఖార్జున ఆలయ ఛైర్మన్ సత్యం, తెడ్డు భాస్కర్, వెంకన్న, ప్రవీణ్‌కుమార్, జయచందర్, నాని తదితరులు పాల్గొన్నారు.

బండప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్

తిరుమలగిరి, ఫిబ్రవరి18(మనం న్యూస్)ః తెలంగాణ శాసన మండలి డిప్యూటి ఛైర్మన్‌గా ఎన్నికైనా డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను జర్నలిస్ట్ బండారు జితేందర్ శనివారం కలిపి శుభాకాంక్షలు తెలిపారు.చిన్నారి గండూరి జస్మిక దిన సందర్భంగా రోగులకు ఆల్పాహారం పంపిణి

రోగులకు ఆల్పాహారం అందజేత

సూర్యాపేట, ఫిబ్రవరి18(మనం న్యూస్)ః బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పట్టణ క్లాత్‌మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు 45వ వార్డు కౌన్సలర్ గండూరి పావనికృపాకర్‌ల కుమార్తె చిన్నారి జస్విక జన్మదినం సందర్భంగా స్థానిక జనరల్ ఆసుపత్రి నందు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో రోగులకు వారి సహాయకులకు ఆల్పాహారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తన కుమార్తె చిన్నారి జిస్సియా తన కోరిక మేరకు జన్మదిన వేడుకలను నిరాడంబరంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే పట్టణంలోని అనాధలకు, బిక్షాటన చేసే వారికి అన్నదానం చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్‌చంద్ర, సెక్రటరి యాదా కిరణ్, ట్రేజర్ రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శివ రాత్రి పూజలు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 18(మనం న్యూస్)ః మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని శ్రీశంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం తెల్లవారు జామున స్వామి వారి అర్చన అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈకకార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి రేవతి పరందములు, ఆలయ చైర్మన్ బుచ్చిరెడ్డి, నారాయణరెడ్డి, నాగేశ్వర్‌రావు, కిరణ్, గోవర్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, రాజు, నాగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

వీణవంక, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శివాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ,ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ శనివారం స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర భగవాన్‌రెడ్డి, చింతల శ్యామ్‌సుందర్‌రెడ్డి, చదువు జైపాల్‌రెడ్డి, సాహెబ్‌హుస్సేన్, జున్నూతుల మధుకర్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, అనిల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి,మల్లారెడ్డి, కోమల్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలలోః

మండలంలోని అన్ని గ్రామాల్లోని శివాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. శనివారం భక్తులతో శివాలయాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు శివలింగానికి పంచామృతంతో అభిషేకాలు చేశారు. ఈ రోజు శనిత్రయోదశి, మహాశివరాత్రి పర్వదినం కావడం విశేషం. భక్తులు చేసిన శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. భక్తులకు అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

శంకరపట్నం చింతలపల్లిలో .....

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శంకరపట్నం మండలంలోని చింతలపల్లి గ్రామ దైవం శ్రీ భ్రమరాంభ సహిత మల్లిఖార్జున స్వామి వారిని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమములో కేశవపట్నం ఎంపిటిసి సభ్యులు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, ఉపాధ్యక్షులు అర్జున్, మండల బిజెపి నాయకులు పల్లె శివారెడ్డి, అన్నాడి మహేందర్ రెడ్డి,నిమ్మశెట్టి సంపత్, ఆలయ చైర్మన్ నిమ్మశెట్టి తిరుపతి, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు కేశవేణి అశోక్, సీనియర్ నాయకులు రేమిడి రాజిరెడ్డి, కట్కూరి ప్రభాకర్ రెడ్డి , దాసరి తిరుమల రెడ్డి, కోమల్ రెడ్డి, కట్కూరి తిరుపతి రెడ్డి, ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి, కేశవేణి సది, బడుగు రవి, ఆసరి వీరయ్య, అరవింద్, పూదరి తిరుపతి, రాజయ్య, బొంతల తిరుపతి, మహేష్, శ్రీకాంత్, పల్లె పాపిరెడ్డి, పల్లె మహేశ్వర రెడ్డి, పల్లె మనోహర్ రెడ్డి, గీసిరి రణధీర్ రెడ్డి, నిమ్మశెట్టి వీరస్వామి, మునిగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నంలో....

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో శనివారం శివరాత్రి వేడుకలను అంగరంగ వైభ వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని దేవాలయాలను సుందరంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. మండలంలోని తాడికల్, ఎరడపల్లి, చింతలపల్లి, మొలంగూర్, కేశవపట్నం, కొత్తగట్టు, ముత్తారం, కన్నాపూర్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, స్వామి వార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.

జమ్మికుంట రూరల్‌లో...

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శివాలయాలతో పాటు ఇతర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వావిలాల, తనుగుల మాచనపల్లి, జగ్గయ్యపల్లి, కోరపల్లి, మడిపల్లి గ్రామాల్లోని శివాలయాలను ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ జమ్మికుంటలోని శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంతో పాటు, ఆబాది జమ్మికుంటలోని శ్రీ మహాలింగేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

పెద్దపల్లిలో.....

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. హర హర మహాదేవ శంబోశంకరా... అంటూ భక్తులు ఉదయం నుంచే శివాలయాలంలో మహాదేవున్ని మనసారా స్మరించుకున్నారు. శివాలయాలలో మహాశివరాత్రి త్రికాలర్చనలు, మహిమాన్వితఃశివప్రియరాత్రిః మహాశివరాత్రి, మహాదేవునికి సహస్ర లింగార్చన,శివాభిషేకంతో విశేషపుణ్యఫలంః లభిస్తుందని ఉదయాన్నే భక్తులు భారులు తీరి మ్రొక్కులు చెల్లించుకున్నారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పరమ శివున్ని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శివాలయంలో మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మ్రొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శన అనంతరం ఆలయ కమిటి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఇల్లందుల క్రిష్ణమూర్తి, విశ్వనాథ్, తినేటి రాజులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

మెట్ పల్లిలో....

పట్టణంలోని ఆరాపేట శివాలయంలో మహా శివరాత్రి పర్వదిన వేడుకలను శనివారం అత్యంత భక్తి శ్రద్ధల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజిరెడ్డి, కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో.....

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ఆయా ఆలయాలలో భక్తులు ఉదయాన్నే వెళ్లి శివునికి అభిషేకాలు మారేడు పత్రి దళాలు తునికి పండ్లు,ద్రాక్ష మొక్క జొన్న రకరకాల పూలు పండ్లతో అభిషేకాలు పూజలు చేసి ఆలయాలతో శివనామమరణతో శేష భక్తజన సంద్రహంతో ఆలయాలు కిటలు కిటలు ఆడాయి. కూనారం గ్రామంలోని జగదాంబ దేవి ఆలయంలో లగున్యాస రుద్రాభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారగోని లక్ష్మణ్,జూపాక రాజు,కోశాధికారి దాసి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సిరిపురం రమేష్,సహాయ కార్యదర్శి గిట్ల శ్రీలత రెడ్డి,వార్డు మెంబర్ కుంభం రాజు,ఆలయ అర్చకులు నిట్టూరి అంబరీష్ శర్మ,ఆయా గ్రామాలలోని భక్తులు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొని ఘనంగా శివరాత్రి వేడుకలను జరుపుకున్నారు.

మంథనిలో....

మంథని పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా గోదావరి పుణ్యస్థానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం అల్పాహారం,మినరల్ వాటర్ ఉచిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు. అనంతరం భక్తులకు, మంథని నియోజకవర్గ, జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు,ఈ సందర్భంగా ఆయన మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు సెగ్గం రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రి రమ, అజీమ్‌ఖాన్, శశిభూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

రామగిరిలో.....

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామగిరి ఎస్సై రవిప్రసాద్ దంపతులు,ఏఎల్‌పి జీఎం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే స్వామి వారికి అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రవి ప్రసాద్ దంపతులను,జీఎం వెంకటేశ్వర్లు కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

జిఎం ఏపిఏని సన్మానించిన ఆయల కమిటీ

రామగిరి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: స్థానిక ఎస్ అండ్ పిసి ఆవరణలో గల శ్రీ త్రయంబకేశ్వర ఆలయంలో శనివారం శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పూజారులు రాజేష్,ప్రశాంత్ ల ద్వారా విశిష్ట పూజలు నిర్వహించడం,ఉదయం శ్రీ త్రయంబకేశ్వర స్వామి అభిషేకం, హోమమె తదితర కార్యక్రమాలు జరిగినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిఎం ఏపిఏ కొప్పుల.వెంకటేశ్వర్లు ఆలయంలో విశిష్ట పూజలను నిర్వహించడం జరిగింది. మొట్ట మొదటి సారిగా ఈ ఆలయానికి విచ్చేసిన వారికి ఆ ఆలయం యొక్క విశిష్టతను,నిర్వహణ వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణ తో పాటు ఇలా దైవభక్తితో కార్యక్రమాలు చేయడం గురించి ఎస్ అండ్ పిసి సిబ్బందిని అభినందించడం జరిగింది. తదనంతరం ఆలయ కమిటీ తరపున ఆలయ గౌరవ అధ్యక్షులు ఇసంపల్లి రమేష్, జిఎం(ఏపిఏ)ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి బొట్ల శివశంకర్, పాల్గొన్నారు.

నిరుపేద యువతకి పుస్తే,మట్టెలు పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన గంగాధరి రమ్య వివాహానికి జూలపల్లి జెడ్పిటిసి కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దు లక్ష్మణ్ శనివారం పుస్తే,మట్టెలు అందించారు. యువతి తండ్రి శంకరయ్య చిన్ననాడు మృతిచెందగా తల్లి లక్ష్మీ పెంచి పెద్దచేసి పెళ్లి చేస్తుండుగా, లక్ష్మీ ఆర్థిక పరిస్థితిని స్థానిక సేవాదళ నాయకుడు జనగామ రవి లక్ష్మణ్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి పుస్తే,మట్టెలు పంపిణీ చేసినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళ నాయకులు కాంతయ్య,బైరి కుమార్, తదితరులున్నారు.

రూపాయికి 2 లక్షల బీమా కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వానిదే

- **హామీలకే పరిమితమవుతోన్న బీఆర్ఎస్ ప్రభుత్వం**
- **బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్**

తిమ్మాపూర్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): కేవలం నెలకు ఒక రూపాయి, రోజుకు ఒక రూపాయికి రెండు లక్షల రూపాయల బీమా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం మోడీ ప్రభుత్వమని, దేశ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అనునిత్యం ఆలోచన చేస్తూ, వారందరి అభ్యున్నతే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం విజయవంతమైన పాలన కొనసాగిస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ అన్నారు. ప్రజలను అష్ట కష్టాలు పెట్టి, వారి జీవితాలతో చెలగాటమాడుతు, గోసపెట్టే దుర్మార్గపు ప్రభుత్వం రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుందని, అలాంటి ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ప్రజల సంక్షేమం కోసం అనుక్షణం పరితపించే బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఆదరించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు, విజయాలు ఇంటింటికి చేరవేయాలని పిలుపు నిచ్చారు. శనివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశం శక్తి కేంద్ర అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణ్ మాటాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పథకాలు, సాధిస్తున్న విజయాలను, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. మోడీ ప్రభుత్వం మొదటగా ప్రజా భద్రతకు పెద్ద పీట వేసిందని, అందులో భాగంగా వ్యక్తిగత భద్రతతో పాటు ఆరోగ్య భద్రతను కల్పించడానికి తగిన చర్యలు తీసుకుందన్నారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకం ద్వారా సంవత్సరానికి 330 రూపాయలు, సురక్ష బీమా యోజన పథకం ద్వారా 12 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చేసిందని, ఈ పథకాలలో కేవలం ఒక్క రోజుకు ఒక్క రూపాయి కంటే తక్కువ, నెలకు ఒక్క రూపాయి తో రెండు రకాల పథకాలతో 2 లక్షలబీమా అవకాశం కల్పించడం చారిత్రకమైందన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఐదు లక్షల రూపాయల ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని తీసుకు వచ్చి, ప్రతినెల 250 రూపాయలు 15 సంవత్సరాలు వరకు చెల్లిస్తే,తిరిగి ఆ పథకం ద్వారా ఐదు లక్షల పైచిలుకు మొత్తం మనకు అందేలా గొప్ప పథకాన్ని తీసుకువచ్చిందని,ఈ పథకం ఆడపిల్లలకు వరం లాంటిదన్నారు. అసంఘటిత కార్మికుల భద్రత కోసం ఈ శ్రమ్ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భద్రత కోసం అలాంటి పథకం ఏదైనా ఉందా? ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నుంచి దేశ సరిహద్దుల వరకు కేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయ స్వలాభం, ఓట్ల కోసం

కాంట్రాక్టర్ల మేలు కోసం ఇన్నేళ్లుపడరాని పాట్లు పడిందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,పథకాల కోసం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని నేడుఐదు లక్షల కోట్ల అప్పుల మయంగా మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి రాష్ట్రంలో పథకాలు అమలు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్ సొమ్మొకడిది సోకొకడిది అనే విధంగా వ్యవహారం చేస్తుందని, తొమ్మిది సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం లెక్కలేని హామీలు, వాగ్దానాలుఇచ్చి ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతులకు ఉచిత ఎరువులు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016, వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే వాగ్దానాలు హామీలు అనేకం ఉన్నాయని, వాటిని అమలు చేయకుండా సామాన్య ప్రజానీకాన్ని కెసిఆర్ సర్కార్ మోసం చేసిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణలోనే డీజిల్, పెట్రోల్ పై పది రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకువచ్చిందని, బిజెపి శ్రేణులు పథకాలన్నిటిపై అవగాహన కలిగి ఉండాలని, కెసిఆర్ ప్రభుత్వ హామీలు వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైనందున ఆ విషయాలన్నింటినీ ప్రజలకు చేరవేసే విధంగా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్ , శక్తి కేంద్ర అధ్యక్షులు రాజు యాదవ్, వేల్పుల మల్లేశం, బూత్ కమిటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పెద్దపల్లి

ప్రజాగోస.. బీజేపీ భరోసా కార్యక్రమంలో పాల్గొన్న ఈటల

వీణవంక, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): మండలంలోని లస్మక్కపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగోస ..బిజేపి భరోసా కార్నర్ సమావేశం బూత్ నెంబర్ 107లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మాడ గౌతమ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, సర్పంచ్‌లు గాలేటి జ్యోతిసురేందర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, నాయకులు జీడిమల్లేష్ ,సమ్మిరెడ్డి,బూత్ అధ్యక్షులు మద్దుల ప్రశాంత్‌పటేల్, గెల్లు ఓంప్రకాశ్‌యాదవ్ తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మేరుసంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుల దైవం ఉత్సవాలు

పెద్దపల్లి, ఫిబ్రవరి 18, (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మేరుకుల దైవం శంకర్ దాసమయ్య పేరు మీద ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రి రోజున ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ముత్యాల పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శివాలయం మీదుగా శోబాయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో మేరుకుల సంఘం నాయకులు, మేరుకుల సభ్యులందరూ పాల్గొన్నారు.

హిమ్మత్‌నగర్‌లో ఈటల పరామర్శలు

వీణవంక, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఈటల రాజేందర్ గ్రామంలోని ఆడేపు శ్రీనివాస్ భార్య ఇటీవల మతి చెందగా వారి కుటుంబాన్ని , క్రిమి సంహారక మందు తాగిన జొన్నల రవి, అనారోగ్యంతో బాధపడుతున్న మారంపుల్లారెడ్డి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బూత్ అధ్యక్షులు కృష్ణ, బిజేపి నాయకులు మారం తిరుపతిరెడ్డి, లకోట వెంకన్న, యువమోర్చా నాయకులు మోర్తాల రఘువరణ్, అమరేందర్, నల్ల కోమల్‌రెడ్డి ,ఇర్షాద్‌లు ఉన్నారు.

నేడు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం

వీణవంక, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి జన్మనక్షత్రమైన శ్రవణం సందర్భంగా ఆలయంలో ఉదయం అంగప్రదిక్షణలు, శ్రీవారికి అభిషేకం, కల్యాణం నిర్వహించబడుతుందని ఆలయ అర్చకులు సంతోష్ చార్యులు తెలిపారు. ఈ కల్యాణాన్ని రామోజు సత్యనారాయణ, కొమ్మిడి శంకర్‌రెడ్డి, లంబు రామిరెడ్డి లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలో 70 మంది చేరిక

కరీంనగర్, ఫిబ్రవరి 18, (మనం న్యూస్): 23 వ డివిజన్ ఆదర్శనగర్ కు చెందిన ముదిరాజ్ సంఘం మాజీ పట్టణ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్‌తో పాటు 70 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ప్రవీణ్ రావు, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, దుర్షెట్టి అనూప్, కొమ్మర రవిందర్ రెడ్డి, వొడ్నాల కోటేష్, కైలాస నవీన్, పైడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్
నారాయణపేట-వనపర్తి

చత్రపతి శివాజీ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

పెబ్బేరు, ఫిబ్రవరి 18, మనం న్యూస్: పెబ్బేరు పట్టణంలో చత్రపతి శివాజీ జన్మించిన రోజు సందర్భంగా అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడా వేడుకలు జరుగుతున్నాయి. గత వారం రోజుల నుంచే ఉత్సవ నిర్వాహకులు దాతల సహకారంతో సుభాష్ చౌరస్తాలో అని కరెంటు పోల్సుకు కాషాయ జెండాలతో అలంకరణ చేశారు. ఆదివారం ఉదయం 8:00 గంటలకు పెబ్బేరు కర్నూల్ బైపాస్ దగ్గర నూతనంగా ప్రతిష్టించే శివాజీ మహారాజ్ విగ్రహం స్థలం దగ్గర భూమి పూజ కార్యక్రమాలు, అనంతరం పట్టణ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ తర్వాత సాయంత్రం నాలుగు గంటలకు పెద్ద ఎత్తున శోభాయాత్ర వుంటుంది అని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ వ్యాపారస్తులు,పట్టణ ప్రజలు, హిందూ బందువులు అందరు పెద్ద ఎత్తున శివాజీ పుట్టినరోజు కార్యక్రమంలో మండలం నుంచి పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

చత్రపతి విగ్రహావిష్కరణకు లక్ష రూపాయల చెక్కును అందించిన ఎంపిపి తూడి మేఘారెడ్డి

వనపర్తి, ఫిబ్రవరి 18, మనం ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల ముందు చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ ఖర్చులకు ప్రజానేత వనపర్తి జిల్లా పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ బచ్చు రాము ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల చెక్కును హిందు వాహిని జిల్లా నేత అరుణ్ కుమార్ కు అందజేశారు. ఇలా ఔదార్యగుణం చాటుకున్న నాయకుడు క్రింది స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి మండల స్థాయికి ఎదిగిన నాయకుడు మేఘారెడ్డి అని చెప్పారు. అందరినీ పలకరించి, పిలిస్తే పలికి అడుగడుగున నేనున్నాను అని చెప్పే నాయకుడు ఉన్నత స్థాయికి ఎదగాలని వనపర్తి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మీడియా సెల్ ఇంచార్జ్ బచ్చు రాము కోరారు.

పెద్ద దగడ గ్రామంలో మేకలు చోరీ

చిన్నంబావి, ఫిబ్రవరి 18, మనం న్యూస్: చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద దగడ గ్రామంలో 50 మేకలు చోరీకి గురైనట్టు బాధితుడు చంద్రయ్య తెలిపారు. ఎప్పటిలాగే రోజువారీగా మందలో మేకలను ఉంచి తిరిగి మరసటి రోజు ఉదయం చూసుకోగా 50 మేకలు దొంగలు ఎత్తుకు పోయినట్టు తెలిపారు. దాదాపుగా 50 మేకల విలువ ఐదు లక్షలు ఉండవచ్చని అన్నాడు. మేకలు పోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో చంద్రయ్య దరఖాస్తు ఇచ్చినట్టు తెలిపారు. నా నిరుపేద కుటుంబాన్ని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని నాకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై ఎస్ఐ వస్త్రం నాయక్ ను వివరణ కోరగా చంద్రయ్య అనే వ్యక్తి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. దీనిపై దర్యాప్తు చేసి త్వరలో దొంగలు పట్టుకుంటామని తెలిపారు.

ప్రభుత్వ విద్యారంగ సంక్షేమమే
- టియస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ సంక్షేమమే టియస్ యుటిఎఫ్ ప్రధాన ఎజెండా అని టియస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య తెలిపారు. శనివారం రోజున టియస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ అధ్యక్షతలో ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశంలో నిర్దేశకులుగా పాల్గొన్న కె.జంగయ్య మాట్లాడుతూ మార్చి 13 న జరుగనున్న మహబుబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న టియస్ యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పి.మాణిక్ రెడ్డి 40 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు విద్యారంగ సంక్షేమం కోసంపాటుపడుతున్న మరియు విద్యారంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి అని అట్టి శాసనమండలికి ఎమ్మెల్సీగా ఎన్నికైతే మరిన్ని సమస్యల పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన సిపిఎస్ అమలుకు కారణమైన పిఎఫ్ఆర్డీయే చట్టాన్ని కేంద్రం రద్దు చేసే వరకు టియస్ యుటిఎఫ్ ఉద్యమం నిర్వహిస్తుందని, విద్యను ప్రైవేటు, కార్పోరేటు పరం చేసేలా ఉన్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి రాజ్యాంగ విలువలు ప్రతిబింబించే ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పండిత్ పిఇటి ల అప్గ్రేడేషన్ మరియు కోర్టుల్లో ఉన్న వివిధ అంశాలపై జోక్యం చేసుకొని త్వరగా పదోన్నతులు బదిలీల ప్రక్రియ పూర్తయేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమీక్షా సమావేశంలో టియస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.యం.శ్రీధర్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య,కె.శంకర్, జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు, జిల్లా కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్, పి.రామేశ్వరయ్య, కె.శంకర్, ఆర్.లక్ష్మణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.నెహ్రూ ప్రసాద్, పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.బలరాం,డి.శేషగిరి, ఎన్.పి.వెంకటయ్య, డి.కృష్ణయ్య, ఎ.రామకృష్ణ సీనియర్ నాయకులు ఎ.పి.మల్లయ్య,యం.లక్ష్మయ్య,ఇ.సత్యనారాయణ రెడ్డి, పి.అబ్దుల్లాఖాన్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఎమ్మెల్యే ఒక్క ఇల్లు అయిన కట్టించారా..?

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పేదలకు ఎమ్మెల్యే ఒక ఇల్లు అయిన కట్టించారా...? ఎనిమిది సంవత్సరాల కాలంలో ఈ నియోజకవర్గంలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే మాత్రం తన స్వగ్రామం నేరళ్లపల్లిలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల కంపెనీ 9 కోట్లతో ఎమ్మెల్యేకు ఇల్లు కట్టించి ఇచ్చిందని ఇదేనా పేదలకు చేస్తున్న సంక్షేమం అని బిజేపి సీనియర్ నేత జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆరోపించారు. శనివారం బిజేపి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో బీజేపీ కార్నర్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సభలో తల్లోజు ఆచారి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 8 సంవత్సరాలలో పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని నాగర్‌కర్నూల్ బస్టాండ్ దగ్గర 100 ఇల్లు మాత్రం నిర్మించి అలంకార ప్రాయంగా పెట్టారని ఇప్పటి వరకు ఒక్కటి కూడా పంపిణీ చేయలేదని ఇదేనా ఎమ్మెల్యే పరిపాలన అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. 6 వేల ఇళ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, పేదలకు ఇళ్లు లేవు కానీ ఎమ్మెల్యేకు నేరళ్లపల్లిలో ఒకటి, నాగర్‌కర్నూల్‌లో క్యాంప్ కార్యాలయం ఉండి రాజబోగాలు అనుభవిస్తున్నారని, పేదల కష్టాలు పట్టవని ప్రశ్నించారు. కేంద్రం 1.50 వేలు ఒక ఇళ్ల నిర్మాణానికి ఇస్తే రాష్ట్రం కట్టడం లేదని ఆయన వివరించారు. పేద వాళ్లకు గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని రైతు వేదిక, గ్రామాలలో రోడ్లకు ఇతర అభివృద్ధి పనులకు ప్రతి నెల డబ్బులు ఇస్తుందని అన్నారు. సొమ్మొకరిది, సోకు ఒకరిదిగా రాష్ట్ర ప్రభుత్వం తానే చేసినట్లు చెబుతున్నదని, ప్రధానమంత్రి ఫోటో కూడా పెట్టడం లేదని ఆయన వివరించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో చెరువులలో ఉన్న మట్టిని తరలిస్తున్నారని, భూ కబ్జాలు చేస్తున్నారని, ధరణి కేసీఆర్‌కు వారి కుటుంబానికి లాభదాయకంగా ఉందని రాజకీయ నాయకులు కోట్లకు పడగలు ఎత్తుతున్నారని పరోక్షంగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఆరోపించారు. కేంద్రం బాత్‌రూమ్‌లు, ఆయుష్మాన్ భవ, సుకన్య సమృద్ధి యోజన పథకాలను ప్రవేశపెట్టిందని వైద్యం కోసం ఇళ్ల కోసం, ఆడపిల్లల పెళ్లిళ్లు, చదువుల కోసం అనేక సంక్షేమ పథకాలను కేంద్రం ఇస్తుంటే రాష్ట్రంలో అమలు చేయకుండా ప్రజలకు దక్కనివ్వడం లేదని బిజేపి నాయకులు, కార్యకర్తలు ఈ పథకాలను పేదలకు వర్తించేలా కృషి చేయాలని కోరారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలు నాలుగు సార్లు పెంచారని, ఆర్టీసి చార్జీలు, భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచారని వివరిస్తూ నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని, రాష్ట్రం వీటిని అదుపు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యిందని, ప్రజలపై భారం వేస్తుందని దీనిని గమనించాలని ప్రజలకు ఆచారి విజ్ఞప్తి చేశారు. పెన్షన్లు ఇచ్చి మద్యం ధరలు పెంచి పరోక్షంగా ప్రభుత్వ ఖజానాకే గుండుకుంటున్నారని పేదల జీవన ప్రమాణాలను, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆచారి తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి పట్టిన కేసీఆర్ దరిద్రం పోవాలని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు.

బిజేపికి అండగా నిలవాలని దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ప్రయోజనం పొందాలని, పేద ప్రజలకు బీజేపి అండగా ఉంటుందని బిజేపి వైపు రావాలని ఆచారి పిలుపునిచ్చారు. ఈ సభకు బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి, సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు యుగంధర్‌రావు, నగేష్, బుసిరెడ్డి, ఇంద్రారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, మహిళా నాయకురాలు అపర్ణ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలమూరు ప్రాజెక్టు కలగానే మిగిలిపోనుంది

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు కలగానే మిగిలిపోయే పరిస్థితి ఉందని టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన 'విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర జలవనరుల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు కేవలం తాగునీరు కోసమే చేపట్టినట్లు దరఖాస్తు చేసుకొని పైకి మాత్రం సాగునీరు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. తాగునీరు ప్రాజెక్టుగా దరఖాస్తు చేసుకున్నట్లు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ చెబుతూ వచ్చిందన్నారు. తాగునీటి కోసమే సుప్రీంకోర్టులో అనుమతులు వచ్చినట్లు తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం సాగునీరు అని, కానీ తాగునీటి కోసం ఎందుకు దరఖాస్తు చేశారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తిచేసి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఇప్పటికీ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు 30 శాతం కూడా పనులు కాలేదన్నారు. ప్రాజెక్టు విషయంలో జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎంపీలు ఎందుకు నోరు మెదపడం లేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ఏ విధంగా పూర్తిచేస్తారో జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సాగునీటీ విషయంలో ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని యువత, మేధావులు గ్రహించాలని కోరారు. సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా ఎస్సీసెల్ విభాగం అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: శివపార్వతుల పరిణయం జరిగిన పర్వదినాన, మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఎదిర, దేవాలయ, భజన కమిటీ సభ్యులు అదేవిధంగా ఎదిర ఆర్మీ జవాన్లు జిల్లా కేంద్రంలోని ఎదిరలో కొలువై ఉన్న ముక్కంటి ఆలయాన్ని ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా మామిడాకు తోరణాలతో, రంగు రంగు రంగు పువ్వులతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. శివరాత్రి రోజున ప్రజలందరూ శివనామస్మరణ చేయాలనే సదుద్దేశంతో భక్తులందరూ వినేలా తెల్లవారుజామున నుండి గుడి దగ్గర మహాశివుని పాటలు వేయడం జరిగింది.సంక్రాంతి పండగ తర్వాత వచ్చే పండగలలో ముఖ్యమైనది మహాశివరాత్రి. అన్ని పండగలు పగటి పూట జరుపుకుంటే ఈ పండగ మాత్రం రాత్రిపూట జరుపుకుంటాము. ఎదిర ఊరి బయట ఉన్న శివాలయం కు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా రహదారి పొడవున దేవలయ కమిటీ సభ్యులు లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహాశివరాత్రి రోజున తెల్లవారుజామునే భక్తులందరూ శివాలయం ఎదుట మామిడి ఆకులతో పందిరి వేయడం జరిగింది. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరిపించే మండపాన్ని శోభాయమానంగా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రంగు రంగు పూలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. భక్తులందరూ లింగకారంలో ఉన్న శివునికి శుద్ధ జలంతో, ఆవుపాలతో, పంచామృతంతో వివిధ పూజా ద్రవ్యాలతో, పుష్పాలతో అభిషేకించుకుని ముఖ్యంగా మారేడు దళాలను, బిల్వపత్రాలను, తుమ్మిపూలను, గోగుపూలు, తెల్లని, పచ్చని పూలతో అదేవిధంగా తాంబూలం, చిలకడ దుంప (రత్నపూరీ గడ్డ) అరటి పండు, జామపండు, ఖర్జరపండును సమర్పించి పూజ చేస్తున్న సమయంలో నిష్ఠతో శివ అష్టోత్తరం/పంచాక్షరీ మంత్రాన్ని ఓం నమశ్శివాయ అంటూ స్మరిస్తూ పూజ చేయడం జరిగింది. అనంతరం శివాలయం ఎదుట పూజారుల మంత్ర ఉచ్చరణల మధ్య యజ్ఞం చేయడం జరిగింది. ఉదయం దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలను పురవీధుల గుండా పల్లికిపై మేల-తాళాల మధ్య భక్తులందరూ ముక్తకంఠంతో భక్తి పారవశ్యంతో భజనలు చేస్తూ శివాలయానికి తీసుకురావడం జరిగింది. మననం చేసేవారిని కాపాడేది మంత్రం అంటారు కాబట్టి పరమేశ్వరుణ్ణి మనస్సులో నిరంతరం మననం చేసుకోవడం వలన అష్టాఐశ్వరాలు, సుఖ సంతోషాలు భోగభాగ్యాలు కలుగుతాయి. శివరాత్రి రోజు అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయం. ఈ సమయంలో గనక శివున్నిఅభిషేకిస్తే పునర్జన్మ ఉండదని ప్రతీతి. శివుడు అభిషేక ప్రియుడు.స్వామికి భక్తితో నీళ్ళతో అభిషేకం చేసిన చాలు తమ భక్తుల భక్తికి స్వామి పొంగిపోతాడు అందుకే శివున్ని బోళాశంకరుడని పేరు.భగవత్ పూజకు భక్తి ప్రధానం అని అర్థం చేసుకోవాలి.సాయంత్రం 4 గంటల నుండి ఎదిర గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని పరమశివుని దర్శించుకుని శివుని అభిషేకించడం జరిగింది. అనంతరం మహాశివరాత్రి రోజున ముఖ్యఘట్టమైన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం మంగి శ్రీనివాసులు - అమృతమ్మ ల చేతుల మీదుగా గ్రామ ప్రజలందరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రజలందరూ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని చూసి తరించారు. దేవలయ కమిటీ, భజన మండలి ఆధ్వర్యంలో సాయంత్రం నుండి తెల్లవారుజామున వరకు అఖండ భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శివరాత్రి బ్రహ్మోత్సవాలలో చివరి ఘట్టం అన్నదాన కార్యక్రమం.

సంవత్సరాలు దేశ సేవలో నిమగ్నమై ఉన్న నాలుగో వార్డ్, ఎదిర గ్రామానికి చెందిన భారత ఆర్మీ సర్వీస్ మరియు ఎక్స్ సర్వీస్ మెన్లు భక్తులందరికి అన్నదానం చేయాలని ముందుకు రావడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహా శివరాత్రికి పగలంతా ఉపవాసం ఉండి రాత్రంత జాగరణ చేసి మరుసటి రోజు స్నానం చేసి మహానైవేద్యంగా అన్నం కూరలు వండి దేవునికి నివేదన చూపించి ఉపవాస దీక్ష చేసిన వారు తినే కంటే ముందే ఆవుకు బియ్యం, తోటకూర, బెల్లం కలిపి తినిపించి గోమాతకు మూడు ప్రదక్షిణలు చేసి ఆ తర్వాత భక్తులందరికీ అన్నదానం చేసేలా ప్రణాళిక చేశామని వారు తెలియజేశారు.

నాగర్‌కర్నూల్
గద్వాల-కల్వకుర్తి

అయ్యప్ప కొండపై శివ మార్కండేయ దేవాలయంలో శివరాత్రి వేడుకలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: మహబూబ్‌నగర్ జిల్లాలోని స్థానిక అయ్యప్ప కొండపై వెలిసిన శివ మార్కండేయా దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం 6 గంటలకు గణపతి పూజ, 7 గంటలకు పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, అనంతరం అలంకరణ పంచహారతులు భజన, రాత్రి 8 గంటలకు విశేష అభిషేకములు, మరియు అఖండ భజన రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణము నిర్వహించబడినాయి. శివ స్తుతి శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమూగినవి. స్వామివారికి మంగళ నీరాజనములు భక్తితో సమర్పించిరి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.ప్రతి ఒక్కరికి తీర్థ ప్రసాదములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు చైర్మన్ మార్కండేయ దేవాలయం, పట్టణ అధ్యక్షులు అప్పం అనంత రాములు, బిజశంకర్, బాసరామస్వామి, తారకం, బుచ్చన్న, వెంకటేష్, బీంపల్లి శ్రీకాంత్ , సత్యనారాయణ, సుకుమార్, నాగరాజు, సత్యం, కిషోర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి..!!

వీపనగండ్ల, ఫిబ్రవరి 18, మనం న్యూస్: దళిత బంధు నిధులను 17,700 వేల కోట్లను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులు గుర్తించి వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు తెలంగాణ దండోరా మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కరపత్రాలను విడుదల చేయుటకై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ హాజరై కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మీసాల రాము మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి లబ్దిదారులను గుర్తించి పంపిణీ చేయాలని ఆయన అన్నారు.ఈ నెల 21న ధర్నా చౌక్ ఇంద్ర పార్క్ దగ్గర హైదరాబాదులో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. కావున మాదిగ ఉప కులాలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు,తెలంగాణ దండోరా వీపనగండ్ల మండల అధ్యక్షుడు మీసాల రాజశేఖర్,తెలంగాణ దండోరా కళాకారుడు గడ్డల మద్దిలేటి, తెలంగాణ దండోరా విద్యార్థి నాయకులు మీసాల గంగులి,యం.ఎస్. దేవా, ప్రసాద్, తెలంగాణ దండోరా స్టూడెంట్ ఆర్గనైజేషన్ వీపనగండ్ల మండల అధ్యక్షుడు గడ్డమీది రాధాకృష్ణ,తెలంగాణ దండోరా యువసేన మండల అధ్యక్షుడు మీసాల శివ, శ్రీరామ్, మీసాల శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రజక జనసేవ సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు

వనపర్తి, ఫిబ్రవరి 18, మనం ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు దగ్గర పట్టణ రజకజనసేవ సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా రజకుల కుల గురువు దైవం మడేలయ్య స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వామి చిత్రపటంతో పట్టణంలో శోభా యాత్ర జరిపారు. అనంతరం స్వామి అభిషేకం పూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ రజకజన సేవా సంఘం గౌరవ అధ్యక్షులు డి వెంకటస్వామి, అధ్యక్షులు టి ఆంజనేయులు, కార్యదర్శి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బాలస్వామి, క్యాషియర్ కరాటే శేఖర్, మరియు సంఘ సభ్యులు చంద్రశేఖర్, డి శ్రీనివాస్, డి రవి, డి శ్రీనివాసులు, డి శ్యాం, డి కృష్ణ కుమార్, కే చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, ప్రసాదం వితరణ

వనపర్తి, ఫిబ్రవరి 18, మనం ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజానగరం వీరమరకత లింగేశ్వర స్వామి దేవాలయంలోశనివారం మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి అభిషేకము మరియు పూజలు నిర్వహించి వాసవి క్లబ్ గోల్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గోల్ ప్రెసిడెంట్ చిగుళ్లపల్లి రవి, సెక్రటరీ దాచా హరీష్ ట్రెజరర్ నరసింహస్వామి శ్రీనివాసులు, భార్గవ మరియు వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ చిగుళ్లపల్లి ప్రణీత, సువర్ణ, కవిత మరియు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మహాశివరాత్రి పర్వదినం



ఖమ్మం, ఫిబ్రవరి 18 (మనం బ్యూరో): మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు శైవాలయాలను శనివారం సంద ర్శించారు. దమ్మపేట శివాలయం, పెనుబల్లి నీలాద్రీశ్వరాలయం, పుల్లయ్య బంజరలోని అప్పయ్య స్వామి గుడి, వైరాలోని స్నానాల లక్ష్మీపురం, ఖమ్మం నగరంలోని గుంటు మల్లన్న, ఖమ్మం రూరల్ తీర్థాల కూడలి జాతర, కూసుమంచి గణపేశ్వర ఆలయాలను సందర్శించారు. ఆయా ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు, రుద్రాభిషేకాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శివయ్యని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో సత్కరించారు.

కూసుమంచిలో....

మండల కేంద్రం లోని శ్రీ గణపరేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, సతీమణి విజయమ్మ స్వామి వారిని దర్శించు కున్నారు. భక్తుల కొరకు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ దంపతులు, అనంతరం భక్త్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

ఖమ్మం టౌన్‌లో....

శని త్రయోదశి మహాశివరాత్రి సందర్భంగా ప్రభాస్ టాకీస్ రామాలయం రోడ్డు శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో కొలువై ఉన్న శివలింగానికి శనివారం ఆలయ ప్రధాన అర్చకులు గట్టు హరీష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని శివుని కృపకు పాతులయ్యారని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .

భద్రాచలంలో.....

శివరాత్రి పర్వదినం సందర్భంగా మోతెగడ్డ వీరభద్ర స్వామిని మాజీ తానా అధ్యక్షుడు తాళ్లూరి జయ శేఖర్, నీలిమ దంపతులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం జయ శేఖర్ స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు చేయించారు.మోతె గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి తాళ్లూరి భారతీదేవి జ్ఞాపకార్థం తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 20,000 వితరణ చేశారు,మోతె గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని జయశేఖర్ నీలిమ ప్రారంభించారు.ఆయన వెంట జడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఖమ్మంలో....

మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత గుంటమల్లేశ్వర స్వామి దేవస్థానము,మమతా రోడ్ నందు దుర్గా మల్లిఖర్జున స్వామి దేవాలయం,ధంసలాపురం నందు శంభు లింగేశ్వర స్వామి దేవాలయం, కైకొండాయిగూడెం రోడ్డు ఖానాపురం హవేలీ నందు శ్రీ విశాలక్ష్మి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయం మరియు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని శ్రీ సంగమేశ్వర దేవాలయాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ దంపతులు,మంత్రి పి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్ దంపతులు : దేవాలయాల కమిటీ సభ్యులు అతిథులకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయాల నందు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్ రావు, మేడారపు వెంకటేశ్వర్లు,సరిపూడి రమాదేవి సతీష్, చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, నగండ్ల కోటేశ్వరరావు, సుడా డైరెక్టర్ దేవ భక్తుని కిషోర్ బాబు,సీనియర్ నాయకులు మాటేటి నాగేశ్వరరావు, బిక్కసాని జస్వంత్,కన్నం ప్రసన్న కృష్ణ,అంజిరెడ్డి,బ్రహ్మ రెడ్డి, నరసింహ, రమేష్, బ్రహ్మం, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మరియు ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచిలో....

మహాశివుడు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్ టిడిపి వైయస్ షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్రెడ్డి, ప్రజలంతా భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి ఉపవాస దీక్షను, ఆచరించి భగవంతుడు ఆశీర్వాదానికి భక్తులంతా తమ తమ భక్తి ప్రవచనాలను ఆచరించి, ఆ మహా శివపార్వతులకు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొని, ఆ దేవుడు ఆశీర్వాదాలు పొందాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుకున్నారు.కూసుమంచి లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వైవీ రెడ్డి, ప్రధాన అధ్యక్షులు ఉపేందర్, పాలేరు విభాగ విభజన అధ్యక్షులు బానోత్ కిషోర్, కొక్కిరేణి రమేష్, బొమ్మగాని ఉపేందర్, బోడపట్ల నరేష్, మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను తరిమికొట్టడమే అమరజీవి కామ్రేడ్ తులసికి ఇచ్చే ఘన నివాళి

- వర్ధంతి సభలో నాయకుల ఉద్ఘాటన

భద్రాచలం, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): దేశంలో మతోన్మాద శక్తులను తరిమికొట్టడమే అమరజీవి కామ్రేడ్ బండారు తులసికి ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్,పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ లు అన్నారు. పార్టీ మాజీ శాఖ సెక్రెటరీ అమరజీవి కామ్రేడ్ బండారు తులసి 6వ వర్ధంతి సభ నాదెళ్ళ లీలావతి అధ్యక్షతన జరిగింది. ముందుగా తులసి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జె.రమేష్ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత ప్రాతిపదికన ప్రజలను విభజించి పాలిస్తున్నారని ఇది దేశ సమైక్యతకు ప్రమాదం అని అన్నారు. కార్మిక ,కర్షక వ్యతిరేక విధానాలను అమలు పరుస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని అటువంటి బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి మతోన్మాద శక్తులను తరిమి కొట్టాలని అదే బండారు తులసికి ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త మొక్కవోని దీక్షతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. బ్రహ్మచారి,పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, యు జ్యోతి, ఎస్ డి ఫిరోజ్ ఖాన్, కుంజ శ్రీనివాస్, జి లక్ష్మీకాంత్, కోరాడ శ్రీని వాస్, సీనియర్ నాయకులు ఏం వి ఎస్ నారాయణ, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు గౌతమి, శాఖ కార్యదర్శులు డి.రామకృష్ణ,గడ్డం. నాగలక్ష్మి, మాధవి, రోజా,తులసి కుటుంబ సభ్యులు బండారు సరస్వతి బండారు సత్య నారాయణ, బండారు సూర్యప్రసాద్, బండారు అమ్మాజీ బండారు సుందర య్య, బండారు మావో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి మండలం పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద బీఆర్ఎస్ ప్లెక్సీల రగడ

రామగిరి, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : తెలంగాణ సీఎం పుట్టిన రోజు సందర్భంగా రామగిరి మండలం పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ డైరె క్టర్ ఇజ్జగిరి రాజు(లడ్డు), బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తో పాటు మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ కవిత, రాజ్యసభ సభ్యులు సంతోష్‌రావు, జిల్లా అధ్యక్షులు ఫోటోలతో పాటు,జడ్పీ చైర్మన్ ,రామగిరి మండల నాయకులతో, ప్రజాప్రతినిధులు,సర్పంచ్ లతో, ఎంపీటీసీలతో సీఎం కి శుభాకాంక్షలతో ఫోటోలు పెడితే,అది జీర్ణించుకోలేని కొందరు కావాలని రాత్రికి రాత్రే తొలగించి ఒక్క నాయకుడిదే పెద్దగా పెట్టుకొని మిగితా బహుజన నాయకులని చివరికి హరీష్‌రావు, కవిత, సంతోష్ రావు, ప్రభుత్వ విఫ్ బాల్క సుమన్ ఫోటో తొలగించడం మంథనిలో ఇప్పుడు హాట్ హాట్ టాఫిక్‌గా నడుస్తుంది. ఆ యాడ్ ఏజెన్సీని బెదిరించడాలు,ఇంత కక్ష పూరిత రాజకీయాలు చేయడం ఏంటి అని సొంత పార్టీ నేతలను, బహుజన వాదులను, కించపరిచడం ఏంటి అని,ఫ్లెక్సీలను తొలగించి సొంత పార్టీ నేతలకి ఏమి సందేశం ఇస్తున్నారు అని మంథని ప్రజలందరూ చర్చించుకుంటున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట (మండలం), ముష్టిబండ – వడ్లగుడెం గ్రామాల్లో శివారులో వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవాలయానికి సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ. 1 కోటి నిధులు మంజూరు చేయించి శనివారం స్థానిక ప్రజా ప్రతినిదులుతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు చేతుల మీదుగా శంఖుస్థాపన చేశారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.(ఆలయానికి 1కోటి.రు లతో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవా చేయడానికే ఆ భగవంతుడు మనకు పదవులు ఇచ్చాడని ఈరోజు మన దేవాలయానికి 1కోటి రు.సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంఖుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు తదనంతరం దమ్మపేట గ్రామంలో శివాలయంలో జరుగుతున్న టువంటి కార్యక్రమాల్లో కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డకుల రాజేశ్వరరావు,సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, ఆలయ చైర్మన్ రావు గంగాధర్ రావు,ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు,ఎంపీటీసీ కోటగిరి రావు రమా దేవి,దారా యుగంధర్, తుతా రామకృష్ణ, తుతా నాగమణి,ఎర్ర వసంతం,కొయ్యల అచ్యుత్ రావు, కూకలకుంట రమేష్, కూకలకుంట రవి, ఫస్ట్ బండి సర్పంచ్ తిరుపతి రావు,ఉప సర్పంచ్ కూకలకుంట మాధవ రావు,ఊ డతనేని మధు, దమ్మపేట టౌన్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు,పానుగంటి సత్యనారాయణ, భక్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గద్దల ఏడుకొండలుకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

వైరా టౌన్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతున్న గద్దల ఏడుకొండలు(26) కు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు ముప్పారపు ఉపేందర్ కూతురు ముప్పారపు శాన్వి పుట్టిన రోజు సందర్భంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన గద్దల ఏడుకొండలు తండ్రి గద్దల వెంకటరావు ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడని, తన కుమారుడికి వైద్యం చేయించుకోవడానికి దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని వైరా పట్టణానికి చెందిన రాచమల్ల శ్రీను ద్వారా తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత శనివారం జానకీపురంలోని వారి ఇంటికి వెళ్ళి గద్దల ఏడుకొండలు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి గద్దల ఏడుకొండలుకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజం పట్ల బాధ్యతగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, శ్రేయోభిలాషులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, సభ్యులు ముప్పారపు ఉపేందర్, షేక్ హాజిబాబా, రాచమల్ల శ్రీను, తేరాల సతీష్, గద్దల వెంకటరావు, గద్దల స్వరూపారాని తదితరులు పాల్గొన్నారు.

నూతన మండలాలు, ఇల్లందు డివిజన్ ఏర్పాటు

కోరుతూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాదయాత్ర

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో
- కొమరారం, బోడు మండలాల ఏర్పాటుకై మర్రిగూడెంలో సదస్సు

ఇల్లందు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): ఇల్లందు సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో శనివారం కొమరారం,బోడు మండలాలతో పాటు, ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుల ఆధ్వర్యంలో మార్చి 2న మర్రిగూడెం నుండి పాదయాత్రప్రారంభమవుతుందని ఈ పాదయాత్ర లో బాగంగా మర్రిగూడెం బొంబాయి తండా పోలారం,పోచారం, కొమరారం, మాణిక్యరం, తదితర సెంటర్లలో బహిరంగ సభలు జరుగుతాయని, మార్చి 2 న జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మర్రిగూడెంలో పంచాయితీ స్థాయి జనరల్ బాడీ న్యూడెమోక్రసి మండల నాయకులు పూణెం కోటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, చింత ఉదయ్, సర్పంచ్ రజిత మాట్లాడుతూ మార్చి 2న ప్రారంభమయ్యే పాదయాత్ర కు అన్ని వర్గాల ప్రజానీకం తమ మద్దతు ప్రకటించి,పాదయాత్రలో బాగస్వామ్యము కావాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు జోగా కాంతారావు, పూనం కోటన్న, గొగల రాజు,ఇరప వగడయ్య ,ఇరప విజయ్,జోగ రమేష్, పూనం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కొత్తగూడెం

నేటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ నామ పర్యటన

ఖమ్మం, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఈ నెల 19, 20 తేదీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. 19వ తేదీ ఆదివారం ఉదయం సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య తో కలిసి కల్లూరు మండలం లో కల్లూరు, కప్పలబంధం, చండ్రుపట్ల గ్రామాల్లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు అలానే మధ్యాహ్నం కొత్తగూడెం, జూలూరుపాడు మండలాల్లో పర్యటించి స్థానికంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 20వ తేదీన మధిర మండలంలోని పలు గ్రామాల్లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలసి ఎంపీ నామ పర్యటిస్తారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ ఆఫీస్ కోరింది.

తమిళనాడు వాసికి వైరా సీపీఐ పార్టీ సహాయం

వైరా టౌన్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): తమిళనాడు రాష్ట్రం నాగపట్నం జిల్లా నివాసి కామ్రేడ్ ఆర్ చంద్రశేఖర్ తండ్రి రాజన్ బాబు ,తెలంగాణ రాష్ట్రంలో బోర్వెల్ ఆపరేటర్ గా తమిళనాడుకు చెందిన ఒక కాంట్రాక్టర్ ద్వారా ఖమ్మం జిల్లాకు వచ్చి బోరు వేస్తుండగా 168 అడుగు లలో బిట్లు ఇరుకుక పోయినందున కాంట్రాక్టర్ ఆగ్రహంతో కామ్రేడ్ఆర్ చంద్రశేఖర్ ను వైరాలో వదిలిపెట్టి వెళ్లినందున కామ్రేడ్ చంద్రశేఖర్ తమిళనాడు రాష్ట్రం నాగపట్నం జిల్లా చేరేందుకు తిరుగు ప్రయాణ ఖర్చులు లేనందున తన పార్టీ అయిన వైరాలోని సిపిఐ పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయించగా మండల కార్యదర్శి యామాల గోపాలరావు అన్ని పూర్తి వివరాలు తెలుసుకొని తనకు మండల కార్యకర్తల సహాయ సహకారాలతో తనకి హార్దిక చేయూతనిచ్చి తిరుగు తన గ్రామానికి వెళ్లేందుకు వ్యయ ప్రయాసలకు సంబంధించి నా ఖర్చులను సమకూర్చి తన గ్రామానికి వెళ్లేందుకు సహాయ సహకారాలు అందించినారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐటియుసి కార్యదర్శి గారపాటి అశోక్, రైతు సంఘం నాయకులు కొండా రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పఠాన్ కరిముల, ఏఐటిసి నాయకులు మూటకొండ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నాయకులు రాయపూడి శ్రీనివాసరావు, మొదలగువారు పాల్గొని ఈ సహాయ సహకారాలు అందించినారు.

వేదగిరి శ్రీనివాసరావు ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

వైరా టౌన్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): సిపిఐ (ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు 3వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదగిరి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బోడపట్ల రవీందర్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ నేడు దేశంలో రైతులు, కార్మికులు, కర్షకులకు పెద్ద ప్రమాదం పడవేసేవిదంగా కేంద్ర ప్రభుత్వం తీసుకోస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాల వలన పెద్ద ప్రమాదం ఏర్పడిందని, కార్మికుల మనుగడ కష్టంగా మారిందని అన్నారు. ఈ దేశంలో 70 శాతం ప్రజలు చెల్లిస్తున్న పన్నులు, ట్యాక్సులు, ఇన్సూరెన్స్ కంపెనీలకు వచ్చే ఆదాయాన్ని బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతూ రైతులు, కార్మిక, కర్షకులకు రోడ్డున పడేసే విధంగా చట్టాలు తీసుకొస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేయడం ద్వారా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని తిప్పి కొట్టాలని, ఇదే అమరజీవి యాదగిరి శ్రీనివాసరావుకు ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భుక్యా వీరభద్రం, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ నాయకులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వెంకటేశ్వరావు, అనుమోలు రామారావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, మల్లెంపాటి ప్రసాదరావు, తోట కృష్ణవేణి, వేల్పుల మైకేల్, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

తిమ్మాపూర్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో శనివారం అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకుని, ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామ శివారులోని శిథిలావస్థలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లలో బియ్యం నిల్వ ఉంచారనే సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం దాడి జరిపారు. ఈ సందర్భంగా 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గన్నేరువరం మండలం కాసింపేట గ్రామానికి చెందిన ఆడెపు రాజ్ కుమార్ (45) అనే వ్యక్తి బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచాడని విచారణలో తేలడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. చుట్టుపక్క గ్రామాల నుండి కొనుగోలు చేసి ఈ పిడిఎస్ బియ్యాన్ని సిద్దిపేట, నిజామాబాద్ ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేసేందుకు నిల్వ ఉంచినట్లు నిందితుడు ఈ సందర్భంగా వెల్లడించాడు. పట్టుకున్న బియ్యాన్ని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. టాస్క్ ఫోర్స్ ఎసిపి జె.విజయసారథి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, ఎం.రవీందర్, ఎస్సైలు సాంబమూర్తి, రఘుపతి, నరసింహారావు, ఏఆర్ ఎస్ఐ నర్సయ్య, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దుద్దీళ్ల

మహదేవపూర్, ఫిబ్రవరి 18 మనం న్యూస్: కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు అర్చకులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం అర్చకులు ముక్తేశ్వర స్వామి ఆలయంలో శ్రీధర్ బాబుకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు చేసినారు. అలాగే సీతారామ కళ్యాణ మహోత్సవం అయినా అనంతరం మంథిని ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు అర్చకులు శాలువాతో సన్మానించి ముక్తేశ్వర స్వామి చిత్రపటం తో పాటు తీర్థప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడాల అరుణ. ఎంపీపీరాణిభాయి. కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వేమునూరు ప్రభాకర్ రెడ్డి. కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య. కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దుల గుట్టలో ఘనంగా శివ కళ్యాణ మెత్సవం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 18, మనం న్యూస్ : మండలంలోని కొడవటూరు స్వయంభు సిద్దేశ్వర ఆలయంలో శనివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రాతఃకాల సమయం 4 గంటల 30 నిమిషములకు మహాన్యాస రుద్రాభిషేకం ఉదయం 6 నుండి 10 గంటల వరకు సామూహిక రుద్రాభిషేకములు, మధ్యాహ్నం 12 గంటలకు దిష్టి కంబం, సాయంత్రం 4 గంటలకు భద్రకాళి వీర భద్రేశ్వర స్వామి ఆహ్వానం, బియ్యం సుంకు అనంతరం శివ పార్వతుల కల్యాణ మెత్సవం రాత్రి 7 గంటల ఒక్క నిమిషములకు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులు. శివ పార్వతుల కల్యాణానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిరెడ్డి పద్మలత రెడ్డి

దంపతులు పట్టు వస్త్రాలు అందించారు. కల్యాణం అనంతరం రాత్రి 12 గంటలకు లింగోద్భవకాల పూజ, నేటి తెల్లవారు జామున 5 గంటలకు అగ్ని గుండాల ప్రజ్వలన నిర్వహిం చారు. మహిమాన్వితుడైన శివ కల్యాణానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వేల సంఖ్యలో వచ్చారు. శివరాత్రి జాగారాలతో ఆలయ ప్రాంగణమంతా భక్తుల శివ నామ స్మరణలతో మార్మోగింది. ఈ బ్రెత్సవాలను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఏసిపి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అలాగే బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి నుండి డాక్టర్ సిధార్థ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచి గంగం సతీష్ రెడ్డి, ఆలయ ఈఓ వంశీ భక్తుల సౌకర్యార్థం తగిన వాలింటర్ల సహాయంతో బారికేట్ల ఏర్పాట్లు, మంచి నీటి, సకల సౌకర్యాలు అందించారు. ఈ మెత్సవంలో సిఐ నాగబాబు, ఎస్సై నవీన్ కుమార్, ఎస్సై సజన్ కుమార్, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ కాగా, ఆలయ సిబ్బంది చల్లా రాజేందర్ రెడ్డి, మధు లక్ష్మి కాంతారెడ్డి ఉండగా, అర్చకుల బందం ప్రధాన అర్చకులు ఓమ్ నమశ్శివాయ, మహాశివుడు, సంగమేశ్వర్, సదాశివ పాల్గొన్నారు

మంథనిలో శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు

- గోదావరి తీరంలో పుణ్య స్నానాలు

- భక్తులతో రద్దీతో కిక్కిరిసిన గోదావరి తీరం

మంథని, ఫిబ్రవరి 18 మనం న్యూస్ : మంథని పట్టణ కేంద్రానికి సమీపంలో ఉన్న గోదావరి నది తీరం శివనామ స్మరణతో

మారు మ్రోగింది. మంథని పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల గోదావరి వెళ్ళే రహదారి భక్తజనంతో కిటకిటలాడింది. మంథని మండలం చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజల శనివారం ఉదయం నాలుగు గంటల నుండి పుణ్యస్నానాలు ఆచరించి శైవ క్షేత్రాలను సందర్శించి శివనామస్మరణతో తన్మయం చెందారు. పట్టణంలోని శ్రీ భిక్షేశ్వరస్వామి దేవాలయంలో ఉదయం ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కౌన్సిలర్ పెంద్రు రమాదేవి, సెగ్గం రాజేష్ ఉన్నారు. మంథని గోదావరి తీరంలో పుణ్య స్నానాలు చేసిన భక్తులకు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంథని సీఐ సతీష్,ఎస్సై వెంకటేశ్వర్లు తమ పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే అన్ని శాఖల అధికారులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును గోదావరి తీరంలో భక్తుల కొరకు ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ధర్మ కర్తల మండలి,మరో వైపు మున్సిపల్ పాలక మండలి,మున్సిపల్ సిబ్బందితో చైర్‌పర్సన్ పుట్ట శైలజ శివరాత్రి పర్వదినం కొరకై ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

ఘనంగా భౌరమ కళ్యాణం

- పాల్గొన్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 18, మనం న్యూస్: అనాదిగా వస్తున్న చెంచుల ఆచారాలను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా భౌరాపూర్‌లో మల్లికార్జున స్వామి భౌరమ్మ కల్యాణాన్ని వైభవంగా జరిపించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, అచ్చంపేట. శాసన సభ్యులు గువ్వల బాలరాజు అన్నారు. శివరాత్రి పర్వదినాన ఆదివాసీల ఆరాధ్య దైవం మల్లికార్జున స్వామి, చెంచుల ఆడపడుచు అయిన భౌరమ్మ కల్యా ణాన్ని శనివారం భౌరాపూర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించగా అమ్మాయి తరపున పెళ్లి పెద్దలుగా శాసన సభ్యులు గువ్వల బాలరాజు, వారి సతీమణి అమల వ్యవహరించగా స్వామి వారి తరపున చెంచు పెద్ద శంకరయ్య, వారి సతీమణి రామేశ్వరి పెళ్లి పెద్దలుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి చెంచు ప్రజలు సంవత్సరానికి ఒకసారి మహాశివరాత్రి రోజున భౌరాపూర్‌లో జరిగే ఈ వేడుకను చూడటానికి తండోప తండాలుగా ఈ సారి సైతం రాష్ట్రంలోని నలుమూలల నుండి చెంచులతో పాటు ఇతరులు స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకను తిలకించడానికి తరలి వచ్చారు. ఈ వేడుకను అధికారులు, చెంచులు కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో మల్లికార్జున భ్రమరాంబిక కల్యాణాన్ని జరిపించారు. ఉదయాన్నే చెంచు గిరిజన మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపు చేయగా ఆడమగ తేడా లేకుండా డప్పుళ్ల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేస్తూ అత్యంత సంతోషం, భక్తి శ్రద్ధలతో మల్లికార్జున భౌరమ్మ విగ్రహాల ఊరేగింపు చేస్తూ ఎదుర్కోళ్లు జరిపించారు. మంచం ముగ్గులు పోసి ఇరువర్గాల గోత్రం వారు స్వామి వారిని, అమ్మవారి వివాహ సమ్మతం అడిగి ఏకాభిప్రాయం తెలుపగా జీలకర్ర బెల్లం పెట్టి తలంబ్రాలు పోసి డప్పు చప్పుళ్లు, తప్పెట్ల మధ్య వైభవంగా వివాహం జరిపించారు. ఈ సందర్భంగా స్వామి వారి తరపున చెంచు పెద్దలు అమ్మాయి నుండి కట్నకానుకలు అడిగారు. చెంచులకు ఆదివాసీల భవన్ మంజూరు చేయాలని, కృష్ణా నదిలో చేపలు పట్టుకునేందుకు అవకాశం కల్పించాలని, ఎస్.టి. రిజర్వేషన్లలో ఇతరుల చేర్చవద్దని కోరారు. జాతరకు వచ్చే భక్తులు నుండి అటవీ శాఖ వారు అధికంగా టోల్ వసూలు చేస్తున్నారని తద్వారా జాతరకు భక్తుల సంఖ్య తగ్గిపోతుందన్నారు. ఉమా మహేశ్వరం, మద్దిమడుగు దేవాలయాలు ఆదివాసీ క్షేత్రంలో ఉన్నందున ఆదివాసీలకు ట్రస్ట్ కమిటిలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. శ్రీశైలంలో చెంచు సత్రం ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. అమ్మాయి తరపున పెళ్లి పెద్దగా వ్యవహరించిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అబ్బాయి తరపున అడిగిన డిమాండ్ల లో 90 శాతం డిమాండ్లను అంగీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కళ్యాణ వేడుకలో డి.టి.డి.ఓ అనిల్ ప్రకాష్, కొండనాగుల సర్పంచు రేవతి, సార్లపల్లి సర్పంచ్ మల్లికార్జున్, తోకల బాల గురువయ్య,మల్లయ్య, చెంచు సంఘాల పెద్దలు నిమ్మల శ్రీను, డి.డబ్ల్యూ.ఓ వెంకట లక్ష్మి, డి.ఆర్.డి.ఓ నర్సింగ్ రావు, డి.పి.ఆర్.ఓ సీతారాం, డిఎస్పీ కృష్ణ కిషోర్, ఆర్.డి.ఓ పాండు లింగాల తహసిల్దార్ మునిరుద్దీన్, నలుమూలల నుండి వచ్చిన చెంచు ఆదివాసీ భక్తులు పాల్గొన్నారు.

అధ్యయనం అవసరం

- సాహితీ ప్రక్రియల విషయంలో వైషమ్యం వద్దు

- సాహిత్యాభివృద్ధికి ప్రభుత్వ కృషి బాగుంది

- పర్యావరణ వనరుల తరుగుదల, దోపిడీపై రచనలు పెరగాలి

- ప్రముఖ కవి, రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత ఆర్.సీతారాం

ఖమ్మం, ఫిబ్రవరి 18 (మనం బ్యూరో) : కవులకు, రచయితలకు అధ్యయనం బాగా అవసరమని, అప్పుడే ఆలోచనలు వృద్ధి చెందుతాయని ప్రముఖ కవి, రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం పేర్కొన్నారు. తన సాహిత్య ప్రస్థానం, ప్రస్తుత సమాజంలో సాహిత్య పరిస్థితులు, సమాజ మార్పులు, నేర్చుకోదగిన అంశాలపై మనం దినపత్రికకు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

సాహితీ ప్రస్థానం ఎలా ప్రారంభమైంది..? స్ఫూర్తి ఎవరు?

కొన్ని వైఫల్యాలు నేరంలోకి నెడతాయి. .లేకుంటే సృజనవైపు మళ్లిస్తాయి. నిస్సహాయత ఏదైనా చేయాలనిపించేలా ప్రేరేపిస్తుంది. అలా చుట్టు ఉన్న సమాజ జీవితం, కుటుంబ పరిస్థితులు తదితర అంశాలు సాహిత్యంలోకి ప్రవేశించడానికి కారణమయ్యాయి. వైఫల్యాలు చేసే గాయాలను సాహిత్యం పూడ్చుతుంది. సాహిత్యం కొన్ని విషయాలను తెలియజేస్తుంది. నమ్మకాలను, భరోసాను కల్పిస్తుంది. అలా జీవితం, సాహిత్యం పరస్పర పూరకంగా నిలుస్తాయి. గురువులు, క్లాస్ మేట్స్ ఇచ్చిన ప్రోత్సాహం, స్ఫూర్తితో సాహిత్యంలోకి ప్రవేశించాను.

'రక్తస్పర్శ' కవితా సంకలనం రావడానికి నేపథ్యం ఏమిటీ?

అప్పర్, ప్రసేన్, నేను ముగ్గురం కలిసి రక్తస్పర్శ కవితా సంకలనం తీశాం. దీని వెనుక ఓ చిన్న కథ ఉంది. నేను చదివే ఎస్ఆర్‌అండ్‌బిజి ఎన్ఆర్ కళాశాలలో కవితా రచన, పఠన పోటీలు జరిగాయి. సిద్ధారెడ్డి కళాశాలలో చదివే అప్పర్ రాసిన కవిత చాలా బాగా వచ్చింది. తనకు బహుమతి వస్తుందనుకున్నాను. కానీ ఫలితం వేరేలా వచ్చింది. ప్రతిభావంతుడైన అప్పర్‌కు బహుమతి రాలేదనే బాధ ఉండేది. ఇలా నేను అప్పర్, ప్రసేన్ కలుసుకున్నప్పుడల్లా అనుకునే వాళ్లం. అలా ముగ్గురం కలిసి కవితా సంకలనం తీయాలనే ఆలోచన వచ్చింది. ఇందుకు కొంత మంది మిత్రుల ఆర్థిక సహకారం తోడ్పాటు కావడంతో రక్తస్పర్శ పుస్తకం ప్రింట్ అయింది. తర్వాత పరిస్థితి మీకు తెలిసిందే. ముగ్గురం మంచి గుర్తింపు తెచ్చుకున్నాం.

సమాజ మార్పుకు సాహిత్యం దోహదపడుతుందా...వాస్తవాలేంటి?

గణంగాకాల రూపేణా మార్పును చెప్పలేము కాని వ్యక్తుల ప్రవర్తనలో, సంస్కార, చైతన్య పూరితమైన ఆలోచనలు కలగడంలో సాహిత్యం దోహదపడుతుంది. మార్పు కొట్టొచ్చినట్లు కనిపించకపోయినా ఒక కొత్త దారి ఏర్పరచుకోవాలనే ఆలోచనలు కలిగిస్తుంది. చైతన్యాన్ని పెంచుతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

సాహిత్యాభివృద్ధికి ప్రభుత్వాల కృషి ఎలా ఉంది? గతం కంటే పెరిగిందా...తగ్గిందా..?

సాహిత్యం ప్రాధాన్యత చాలా పెరిగింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ కవుల పట్ల కొంత ప్రాధాన్యత లేని మాట వాస్తవం. తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమం సాహిత్యం ప్రాధాన్యతను పెంచింది. కొంతమంది కవులు ప్రజాప్రతినిధులయ్యారు. తెలంగాణ ప్రభుత్వం మహనీయ కవులు కాళోజీ, దాశరథి పేరిట అవార్డులు అందచేస్తోంది. సాహిత్య అకాడమిని ఏర్పాటు చేసి సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తోంది. తెలంగాణలో మరుగున పడిన కవుల రచనలను వెలుగులోకి తీసుకొస్తుంది. రావెళ్ల వెంకటరామారావు, హీరాలాల్ మోరియా, కౌముది లాంటి కవులను జిల్లాకు పరిమితం చేయకుండా వారి రచనలను రాష్ట్ర వ్యాప్తంగా చేయడం అభినందించదగిన పరిణామం.చరిత్రకారులు, పరిశోధకులు పెరిగారు. అలాగే కళాకారులకు ప్రతి నెలా స్థిరమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఇలా సాహిత్యాభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోంది.

5. సాహిత్య ప్రక్రియల్లోని కథను కవిత డామినేట్ చేస్తుందంటున్నారు. ఎంతవరకు వాస్తవం?

అదేమీ లేదు. సాహిత్యంలో కథకు ప్రాధాన్యత ఉంటుంది. కవిత చదివే పాఠకుల సంఖ్య నిర్దిష్టంగా లేదు. కానీ కథను కథను ఎక్కువ మంది చదువుతారు. పుస్తక ప్రదర్శనలో కథలు, నవల పుస్తకాలు అమ్ముడిపోతాయి. ఈ రెండు ప్రక్రియల వ్యాప్తికి అనేక సంస్థలు పాటుపడుతున్నాయి. కవి సంగమం, అక్షరాల తోవ, తెలంగాణ సాహితీ వంటి సంస్థల ద్వారా కవిత్వం పెరిగింది. అదే సందర్భంలో కథల ప్రాధాన్యతా పెరిగింది. ప్రక్రియల విషయాల్లో వైషమ్యం లేకుండా ఉంటే బాగుంటుంది. ప్రక్రియలు పరిపూరకాలు అనే అవగాహన తప్పనిసరిగా ఉండాలి.

ఖమ్మం జిల్లాలో సాహిత్యం ఎలా ఉంది..?

ఈ జిల్లాలో సాహిత్యం వెల్లివిరుస్తోంది. ముఖ్యంగా బాలసాహిత్యం బాగా వస్తోంది. ఉపాధ్యాయులు తాము పని చేసే చోట పిల్లలతో రాయించడం, పిల్లల కోసం వారే రాయడమూ చేస్తున్నారు. సాహితీ సంస్థలు కూడా బాలసాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. శిక్షణా శిబిరాలు నిర్వహిస్తూ కథ, కవిత, పద్యం రచనా మెళకువలు నేర్పిస్తున్నారు. ఒకప్పుడు ఖమ్మం వాళ్లు వేరే ప్రాంతాలకు వెళ్లి పురస్కారాలు అందుకునేవారు. ఇప్పుడు చాలా మంది ఖమ్మం వచ్చి పురస్కారాలు అందుకుంటున్నారు. అక్షరాలతోవ, పురిమళ్ల ఫౌండేషన్, మువ్వా రంగయ్య ఫౌండేషన్, సాహితీ మాణిక్యం, ఖమ్మం ఈస్టటిక్స్ అవార్డులు అందచేస్తున్నారు. ఎవరి స్థాయిలో వారు సాహిత్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. ఇది అభినందించదగిన విషయం. కరోనా సమయంలోనూ జూమ్ వేదికల ద్వారా కార్యక్రమాలు నడిచాయి. ఖమ్మం జాషువా సాహిత్య వేదిక అనేక కార్యక్రమాలు నిర్వహించింది. అలాగే ఖమ్మంలో మహిళా కవులు పెరిగారు. ఇది శుభపరిణామం.

రచయితలకు, కవులకిచ్చే సందేశం...?

అధ్యయనం పెరగాలి. అవగాహన పెంచుకోవాలి. పర్యావరణ వనరుల తరుగుదల, దోపిడీ, వనరుల వినియోగం తదితర అంశాలపై సాహిత్యం పెరగాలి.

హర హర శంభో శివ శంకర

- కన్నుల సంబురంగా మహా శివపార్వతుల బ్రహ్మోత్సవ జాతర

- అభిషేకాలు అర్చనాలతో భక్తుల రద్దీ

మునుగోడు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : శివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవ క్షేత్రాన్ని శివ శివ శంభో శంకర అంటూ శివ నామ స్మరణతో మారి మోగిపోయాయి. శివారాధన లింగ రూపంలో పూజిస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకం. ఇందులో భాగంగా మండలంలోని కొంపల్లి గ్రామంలో ప్రాచీన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం లోను మునుగోడు మండల కేంద్రంలోని పాచిన శ్రీ శ్రీ శివరామ ఆలయంలో భక్తుల రద్దీతో నిండిపోయాయి. అభిషేకాలు అర్చనలు అమ్మవారికి కుంకుమ పూజలతో భక్తుల ఉపవాసాలతో పరమశివుని ఆరాధించారు. ఈ సందర్భంగా ప్రాచీన శివరామ ఆలయ అర్చకులు మాట్లాడుతూ అమృతం కోసం దేవానుదేవతలు క్షీర సాగర మథనం చేయు కంటే ముందే హాలాహలం పుట్టిందని ఆ హాలాహలం అలాగే విడిచి పెడితే ముల్లోకాలను దహించేసే ప్రమాదం ఉండడంతో దేవానుదేవతలు అందరూ భయాందోళన చెందుతున్న సమయంలో లోక రక్షణ కోసం మహా దేవుడైన శంకరుడు ఆ గరళాన్ని తానే మింగి గొంతులో బంధించి గరళాకంటుడయ్యాడని తెలిపారు. హలాహల ప్రభావానికి శివుడి కంఠం కమిలి నీలంగా మారిపోవడంతో నీలకంఠేశ్వరుడిగా పేరుగాంచాడన్నారు. ఈ తాపాన్ని తగ్గించుకోవడం కోసం చంద్రుడిని తలపై ఉంచుకున్నాడని అన్నారు. నిరంతర తాపో ఉపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నాడని అందుకే భక్తులు నిత్యం శివలింగానికి అభిషేకం చేస్తూ ఉంటారని అన్నారు. హలాహలం మింగినప్పుడు దాని ప్రభావానికి శివుడు మూర్చపోయాడని ఆందోళన చెందిన దేవతలు శివుడికి మెలకువ వచ్చే అంతవరకు జాగరం చేశారని అన్నారు. అందుకే ఏటా మాఘ బహుళ త్రయోదశి నాడు వచ్చే మహా శివరాత్రి రోజున భక్తులు ఉపవాసం చేస్తూ జాగారం ఉంటారన్నారు. జాగారం ఉన్న సమయంలో శివనామ సంకీర్తనతోను జపారాధనలతోనూ కాలక్షేపం చేస్తారు. ఇదంతా మహాశి వరాత్రి పర్వదినానికి గల పౌరాణిక నేపథ్యం అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ కళ్యాణ మహోత్సవంమనకు సహకరించిన దాతలు బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్, పాలకూరి నరసింహ గౌడ్,ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఉపసర్పంచ్ పందుల పవిత్ర శీను, జిట్టగొని యాదగిరి, పందుల యాదగిరి, రామోజీ వెంకటేశ్వర్లు, సుందర మురళీమోహన్, సింగం శేషయ్య, ఎడవెల్లి సత్యవతి సురేష్ కుమార్, బీసం విజయ్, సాగర్ల లింగస్వామి, రావిరాల కుమారస్వామి, దొమ్మట శీను, మునుగోటి యాదయ్య, శివరామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆటపాటలతో కూడిన విద్యా విధానం అవసరం

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, ఫిబ్రవరి 18 (మనం బ్యూరో) : హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాల 13వ వార్షికోత్సవ వేడుకలు హార్వెస్ట్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా విద్యా శాఖ అధికారి ఇ. సోమశేఖర శర్మలు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యా విధానాన్ని అవలంబించడం వలన విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించవచ్చని, క్రమశిక్షణ, సామాజిక అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందన్నారు. చిన్నారులను పూర్తి వ్యక్తిత్వం గల వారిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటానికి ఆయా పాఠశాలల యాజమాన్యాలు కృషి చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే క్రమశిక్షణాయుత, బాధ్యతతో కూడిన విద్యా విధానం ద్వారా పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్ల ద్వారా అనారోగ్యం చెందకుండా పిల్లలకు క్రీడలు ఎంతో అవసరమని, హార్వెస్ట్ యాజమాన్యం క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం హర్షణీయమన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ కరోనా పాండమిక్ ప్రభావం వలన రెండు సంవత్సరాలు పాఠశాలకు చిన్నారులు దూరంగా గడపవలసి రావడం ఎన్నో ఇబ్బందులకు విద్యార్థులు గురి కావలసి వచ్చిందని, దాని ప్రభావం తదనంత కాలంలో స్పష్టంగా కనబడిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పార్వతీ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ ర్యాలీకి సన్నద్ధం

- కదనోత్సాహంలో హరీషన్న సైన్యం
- కాషాయమయమైన చౌరస్తాలు

సిద్దిపేట, ఫిబ్రవరి 18, మనం న్యూస్ ప్రతినిధిః ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలకు సిద్దిపేట సన్నద్ధమైంది. హరీషన్న సైన్యం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గులాబీ దండు దండిగా కదులుతోంది. గత ఐదు రోజులుగా శివాజీ జయంతి సందర్భంగా పట్టణంలో నిర్వహించనున్న ర్యాలీకి ఏర్పాట్లు పూర్తి కాగా జయంతి ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. శివాజీ జయంతి వేడుకలను హరీషన్న సైన్యం పేరుతో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని కమిటీ ప్రతినిధులు రంగధాంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మేరుగు మహేష్, జువ్వన్న కనకరాజు, రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తీపిరెడ్డి మహేష్‌రెడ్డి, గరిపల్లి మహిపాల్‌గౌడ్, నిమ్మ రజనీకాంత్‌రెడ్డిలు తెలిపారు. గత యేడు కన్నా ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హరీషన్న సైన్యం పేరుతో నిర్వహించనున్న ర్యాలీకి పెద్ద ఎత్తున నియోజకవర్గం నుండి తరలిరానున్నట్లు తెలిపారు. సిద్దిపేట పట్టణంతోపాటు సిద్దిపేట అర్బన్, రూరల్, నారాయణరావుపేట, చిన్నకోడూరు, నంగునూరు మండలాల నుండి పెద్ద సంఖ్యలో యువకులు జయంతి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10 గంటలకు రంగధాంపల్లి హనుమాన్ దేవాలయం వద్ద ప్రారంభమయ్యే ర్యాలీ బిజేఆర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, నర్సాపూర్ చౌరస్తా, లాల్ కమాన్ మీదుగా మోహినిపుర వెంకటేశ్వర దేవాలయం ముందున్న శివాజీ విగ్రహం వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. శివాజీ వారసులం.. హరీషన్న సైనికులం పేరుతో అత్యంత పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

– చౌరస్తాలో కొత్త శోభ

శివాజీ జయంతి ఉత్సవాను పురస్కరించుకొని హరీషన్న సైన్యం ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో పట్టణంలోని చౌరస్తాలను శివాజీ మహరాజ్ ప్రతిమలతో కూడిన జెండాలతో అలంకరించారు. పట్టణంలోని టి బోర్డులు ముఖ్య కూడళ్లను శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. టీఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ర్యాలీ ఐదు వేల వాహనాలతో అత్యంత వైభవంగా శోభాయమానంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ర్యాలీకి సంబంధించిన అనుమతులు తీసుకోగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ర్యాలీకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ర్యాలీకి ముందు పట్టణంలోని 15వ వార్డు నాగదేవత గుడి చౌరస్తా వద్ద ఉన్న శివాజీ మహరాజ్ విగ్రహానికి పార్టీ పెద్దల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి వేడుకలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి యాదగిరి, రాచకొండ బిక్షపతి, ఆకుబత్తిని రాము, భుక్య బిక్షపతి నాయక్, ఇరుగంటి రమేష్, దొడ్ల అరవిందర్‌రెడ్డి, నార్లాపురం రామ్మోహన్, శ్రీకాంత్ యాదవ్, గోవిందారం రవి, గుజ్జ రాజు, గుండెల్లి వేణు, తప్పెట పరశురాములు, బెల్లంకొండ వెంకట్, అరుణ్‌లు పాల్గొన్నారు.

గార్లలో ఘనంగా కంఠ్లమహేశ్వరస్వామి బోనాలు

గార్ల, ఫిబ్రవరి 18 (మనం ప్రతినిధి): ప్రతి యేటా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే కంఠ్లమహేశ్వరస్వామి బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌడ కులస్తుల ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో చేసిన బోనాలను ఎత్తుకొని మండల కేంద్రంలోని పురవీధుల గుండా డప్పు వాయిద్యాలతో ఆటపాటలతో గుంపుగా బయలుదేరి స్థానిక తహశీల్దారు కార్యాలయం సమీపంలో గల గౌడకులస్తుల ఇలవేల్పు అయిన శ్రీ కంఠ్లమహేశ్వరస్వామి ఆలయంకు చేరుకొని ఆడపడుచులు తెచ్చిన బోనాలను స్వామివారికి సమర్పించి అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడపడుచులు పాల్గొన్నారు.అనంతరం పలువురు గౌడ కులస్తులు కంఠ్లమహేశ్వరస్వామి జీవిత చరిత్రను విపులంగా వివరించారు. మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిక్కిరిసి హరిహర నామ స్మరణతో మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో గార్ల గౌడ సంఘం అధ్యక్షులు మండ రవి గౌడ్, కోల కుమార్ గౌడ్ సభ్యులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, గార్ల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరరావు గౌడ్, తోడేటి విజయరాముడు,కందునూరి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి మనోహర్ గౌడ్,గణబోయిన రాజు గౌడ్, తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, కొత్తకొండ కుమార్ గౌడ్, బూర్ల రాము గౌడ్, బూర్ల సతీష్ గౌడ్, తోడేటి నాగరాజు గౌడ్, మండ శ్రీను గౌడ్, కత్తి శివ గౌడ్, రంజిత్ గౌడ్, కొండ ఈశ్వర్ గౌడ్,మోత్కూరి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల సందడి

తొర్రూరు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో గల, కంటే పాలెం రోడ్డు లోగల శివాలయంలో, శివ భక్తులు బారులు తీరారు, ఆలయ గోపురం నుండి, మెయిన్ గేటు వరకు రెండు మూడు లైన్లలో భక్తులు వేచి ఉండవలసి వచ్చింది, ఈ ఆలయంలో కాకుండా, మున్సిపల్ కేంద్రానికి సమీపంలో ఉన్న శివాలయంలో కూడా భక్తుల రద్దీ అధికంగానే ఉంది ఈరోజు, ప్రతి సంవత్సరం, ఈసారి కూడా శివాలయంలో, ఆలయానికి రంగులు వేసి పూలమాలలతో సుందరంగా అలంకరించడం జరిగింది, భక్తులు కూడా, ఇలాంటి తొందరపాటు లేకుండా, ఎవరి స్థాయికి తగినట్లు వారు, అభిషేకాలు, అర్చనలు, పూజలలో, పాల్గొనడం జరిగింది, ఎక్కడ కూడా తోపులాట లేకుండా భక్తులు భక్తిశ్రద్ధలతో ఓపికతో ప్రశాంతతగా శివుడిని దర్శించుకుంటున్నారు, రెండు ప్రధాన ఆలయాలలో, కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు, తీర్థ ప్రసాదాలు నైవేద్యాలను, భక్తులకు అందించడం జరిగింది.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

తొర్రూరు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉషా దయాకర్ రావు జన్మదిన పురస్కరించుకొని శనివారం శ్రీవాణి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ నాగమణి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిందు శ్రీనివాస్ ,నాగవాణి,దామర సురేష్ ,కందగట్ల సులోచన ,సహకారంతో అంగన్వాడి సెంటర్లకి 15 బరువు తూచే యంత్రాలను పంపిణీ చేశారు డాక్టర్ నాగమణి మాట్లాడుతూ సమ సమాజాన్ని నిర్మించాలి .అంటే నేటి బాలలే రేపటి పౌరులుగా మారే ఈ సమాజంలో అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లల పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన మీదే ఉంది వారికి కావలసినటువంటి పౌష్టిక ఆహారాన్ని అందించాలి .తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించబడుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ ఎర్రబెల్లి డ్రైస్ చైర్ పర్సన్ గా ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు అనేక సామాజిక కార్యక్రమాలను సమాజంలో ఉన్న వెనుకబడినటువంటి వర్గాలకు అందిస్తూ ముందుకు వెళ్తున్నారు వారి పుట్టినరోజు సందర్భంగా ఈ విధంగా బరువు తూచే యంత్రాలను అంగన్వాడి కేంద్రాలకు ఇవ్వడం సంతోషకరమైనటువంటి విషయం కాబట్టి అందరూ వారి వారి పుట్టినరోజులను పురస్కరించుకొని సామాజిక సేవలో పాల్గొనా ల్సిందిగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో బిందు శ్రీనువాస్ ,పచ్చ సోమయ్య ,సూప ర్వైజర్స్ గౌసియా ,సునీత, ,దర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు విమల మరియు అంగన్వాడి ఉపాధ్యాయులందరూ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ఎమ్మెల్యే రెడ్యానాయక్ ధ్యేయం

మరిపెడ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి, లేవు నువ్వు తొందర పడలే కానీ వాస్తవం చెప్పనా ప్రజల సంక్షేమమే ఎమ్మెల్యే రెడ్యానాయక్ ధ్యేయమని, అనునిత్యం ప్రజల కోసం ప్రజా ప్రయోజనాల కోసం ఆలోచిస్తూ తన నియోజకవర్గ అభివృద్ధి కొసం అహర్నిషలు కృషి చేస్తున్న వ్యక్తి రెడ్యానాయక్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని 5వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ పనులకు సంబంధించి సీసీల రెన్యూవల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించటంలో ఎమ్మెల్యే ముందుంటారన్నారు. మరిపెడ మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మునిసిపాలిటీగా రూపాంతరం చెందాకా చిన్న పట్టణం అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కావాలని కొట్లాడి రూ.20కోట్లు టీయూఎఫ్ఐడీసీ తరపున తీసుకొచ్చారన్నారు.

అందులో భాగాంగానే నేడు మరిపెడ పట్టణాన్ని చాలా వరకు సుందరంగా తీర్చి దిద్దుకున్నామన్నారు. ఈ నిధుల నుంచే మరిపెడ గ్రామంలో సీసీలు, డ్రైయినేజీలు, కమ్యూనిటీ భవనం, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు, మినిపార్కు, ఓపెన్ జిమ్, సెంట్రల్ లైటింగ్, హైమాస్ట్ లైటింగ్, వెజ్ మార్కెట్, ఇలా ఎన్నో పనులు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు, టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి నిర్మించుకుని నేడు పట్టణాన్ని సుందరీకరించుకు న్నామన్నారు. అందులో భాగంగానే నేడు 5వార్డులో సుమారు రూ. 20లక్షలతో 200మీటర్ల మేర సీసీ రెన్యూవల్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా రానున్న రోజుల్లో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవి, భారాసా నాయకులు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, పానుగోతు వెంకన్న, వస్రాం, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

తొర్రూరు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): ఇటీవల అకాల మరణం చెందిన మృతుల కుటుంబాలకు బీజేపీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య శనివారం సందర్శించి పరామర్శించి ఓదార్చారు.అనంతరం పెదగాని కళావతి సోమయ్య (పీకేఎస్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో జలగం ఎల్లమ్మ,మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర సోమయ్య లు అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల చొప్పున బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల కోసమే పీకేఎస్ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నా యన్నారు. పేదలను గుర్తించి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు జలగం వెంకన్న, నాయకులు గుండా సురేష్, సిరిపాటి శివాజీ, కిన్నెర రాజకుమార్,అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు మంగళపల్లి ఆశయ్య, మంగళపల్లి యాకయ్య,యాకేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట

శ్రీ చైతన్య గుర్తింపు రద్దు చేయాలి

- లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల
- ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు రంజిత్‌రెడ్డి డిమాండ్

చేర్యాల, ఫిబ్రవరి 18, మనం న్యూస్ః లక్షల ఫీజులు వసూలు చేస్తూ చదువుల పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తూ అనుమతి లేకుండా విద్యాసంస్థలు నడుపుతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రోజున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండానే విద్యాసంస్థలు నడుపుతూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తుందన్నారు. రోజురోజుకు ఈ విద్యాసంస్థల్లో విద్యార్థులు మరణిస్తున్నారని, దీనిపై ఎలాంటి స్పందన లేదని ప్రభుత్వం విద్యార్థుల పక్షాన నిలబడడం లేదన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలు నడపడమే లక్ష్యంగా ప్రభుత్వం కనిపిస్తుందని, కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేట్ విద్యాసంస్థలపై పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనాప్రభుత్వం ఈ విద్యాసంస్థపై చర్యలు తీసుకొని వెంటనే గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంజీవ్, మధు, ఉమేష్, కిరణ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏ స్థాయిలో ఉన్నా సొంత ప్రాంతాన్ని మరువద్దు

కొండపాక, ఫిబ్రవరి 18, మనం న్యూస్ః ఎవరికీ పదవులు, అధికారం, హోదా అనేవి శాశ్వతం కాదని, ఏ స్థాయిలో ఉన్నా సొంత ప్రాంతాన్ని మరువకూడదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి వి. హనుమంతరావు అన్నారు. శనివారం కొండపాకలోని రుద్రేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన మదన్‌మోహన్ విగ్రహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలోసీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు చొరవ తీసుకోవాలని కోరారు. మదన్‌మోహన్ చేసిన సేవలకు గుర్తుగా సిద్దిపేటలో విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. ఎంత స్థాయికి ఎదిగినా సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తపన అందరిలో ఉండాలని, అప్పుడే పుట్టిన జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. మదన్‌మోహన్ కుటుంబం ఎంతో మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్, టిపిసిసి సభ్యులు సీనియర్ నాయకులు గంప మహేందర్‌రావు, సోమేశ్వర్‌రెడ్డి, ఉమాదేవి, కొండపక, కుకునూరుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరూపాక శ్రీనివాస్‌రెడ్డి, లింగారావు, దాస వీరేశం పాల్గొన్నారు.

సమర్ధవంతమైన నాయకత్వం కేసీఆర్‌తోనే సాధ్యం

- బిఆర్ఎస్ నాయకుల పాదయాత్రకు గజ్వేల్‌లో సంఘీభావం

మిరుదొడ్డి, ఫిబ్రవరి 18, మనం న్యూస్ః సమర్ధవంతమైన నాయకత్వం, పటిష్టమైన ప్రజాపరిపాలన కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం ఖాజీపూర్ గ్రామం నుండి యాదగిరి గుట్ట వరకు చేపట్టిన పాదయాత్ర గజ్వేల్‌కు చేరడంతో వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించడం కోసం ప్రజలను ఏకం చేసి అనేక పోరాటాలు జరిపి స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. సీఎం కేసీఆర్ దేశ ప్రధాని కావాలనే కోరికతో పాదయాత్ర చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రం మాదిరిగా అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు మధు, పర్శరాములు, చిరంజీవి, వీరయ్య, మండల పార్టీ అధ్యక్షులు మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు నవాజ్‌మీరా, రమేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు ప్రారంభోత్సవం

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : మల్యాల గ్రామంలో సర్పంచ్ ఆవుల కూమరి –వెంకన్న అధ్యక్షతన జరిగిన సీసీ రోడ్ ప్రారంభోత్సవంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ పాషా, బీఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు తపెట్ల వెంకన్న ఎంపీటీసీ బాదవత్ బద్రి చంధ్ర ,ఉప సర్పంచ్ జెట్టంగి స్వరూప లింగన్న ,బీఆర్ఎస్ నాయకులు బోంత వెంకన్న ,గడ్డమీది రమేష్సు,సురేష్. వెంటేశ్వర్రావు. అబ్దుల్లా. వెంక టేష్. యాకన్న.మహేష్. గిరిబాబు.పంచాయతి కార్యదర్శి సుందర్ పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న బీఆర్ఎస్ మండల నాయకులు

డోర్నకల్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): మహాశివరాత్రి సందర్భంగా డోర్నకల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నున్న రమణతో సహా మండల నాయకులు కురవి శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వీరన్న, పట్టణాధ్యక్షుడు విద్యాసాగర్, గోర్ల సత్తిరెడ్డి, బిక్షం రెడ్డి, సర్పంచుల ఫారం అధ్యక్షుడు బోయినపల్లి వెంకన్న,పోటు జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్సీబీ కెప్టెన్ మంధాన.. ప్రకటించిన కోహ్లీ, డుప్లెసిస్!

మహిళల ఐపీఎల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు గట్టిగానే సిద్ధం అవుతోంది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) కోసం టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధానకు భారీ మొత్తం చెల్లించి జట్టులోకి తీసుకుంది. ఆమె కోసం ఏకంగా రూ.3.4 కోట్లు ఖర్చు పెట్టింది. దీంతో తొలి డబ్ల్యూపీఎల్ వేలంలో అందరి కన్నా ఎక్కువ మొత్తానికి అమ్ముడుపోయిన క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది. వచ్చే నెలలో జరిగే డబ్ల్యూపీఎల్ టోర్నీలో ఆర్సీబీ జట్టుకు ఆమెనే కెప్టెన్ చేస్తారని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఆమెతోపాటు ఎలీస్ పెర్రీని కూడా ఆర్సీబీ కొనుగోలు చేసింది.దీంతో వీళ్లిద్దరిలోనే ఒకరిని కెప్టెన్ చేస్తారని ఫ్యాన్స్ అనుకున్నారు. ఇప్పుడు ఫ్యాన్స్కు ఈ విషయంపై ఒక క్లారిటీ వచ్చింది. పురుషుల ఐపీఎల్లో ఆర్సీబీ కీలక ప్లేయర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతోపాటు ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ఇద్దరూ కలిసి.. స్మృతిని ఆర్సీబీ కెప్టెన్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుల్ అవుతున్నారు. అదే సమయంలో మరికొందరు మాత్రం కెప్టెన్ ఎవరు అయినా సరే తాము మాత్రం ఎలీస్ పెర్రీనే చూస్తామని తేల్చి చెప్పారు. ఆమెకు కూడా ఆర్సీబీ భారీ మొత్తమే చెల్లించింది. డబ్ల్యూపీఎల్ వేలంలో స్మృతి మంధాన కోసం గట్టిపోటీ నెలకొంది, చివరకు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఆమె కోసం చివరి వరకు పోరాడారు. కానీ కనీ వినీ ఎరుగని రితీలో భారీ మొత్తాన్ని చెల్లించిన ఈ ఫ్రాంచైజీ.. తమ జట్టులోకి ఆమెను తీసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమెను జట్టు కెప్టెన్గా ఎంపిక చేసినట్లు వెల్లడించిన ఆర్సీబీ.. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, ప్రకటించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మరి ఆమె అయినా ఆర్సీబీకి కప్పు అందిస్తుందేమో వేచి చూడాలి.

బాపు హాఫ్ సెంచరీ.. గట్టెక్కిన టీమిండియా!

న్యూఢిల్లీ: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టో టీమిండియా స్టార్ ఆల్రౌండర్ అక్షర్ పటేల్(115 బంతుల్లో 9 ఫోర్లు 3 సిక్సతో 74) 'బాంచత్' ఇన్నింగ్స్ ఆడాడు.139 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా సాగిన భారత ఇన్నింగ్స్కు అసాధారణ బ్యాటింగ్తో ఊపిరి అందించాడు. మరో స్పిన్ ఆల్రౌండర్ రవిచంద్రన్ అశ్విన్(71 బంతుల్లో 5 ఫోర్లతో 37)తో కలిసి 8వ వికెట్కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ సిరీస్లోనే టీమిండియాకు ఇది అతిపెద్ద భాగస్వామ్యం. ఈ సూపర్ ఇన్నింగ్స్తో టీమిండియా ఆస్ట్రేలియా స్కోర్కు ఒక్క పరుగు దూరంలో నిలిచిపోయింది.21/0 ఓవ్నట్ స్కోర్తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా.. అక్షర్ పటేల్ సూపర్ బ్యాటింగ్తో 262 పరుగులు చేసింది. దాంతో ఆసీస్కు ఒక్క పరుగు ఆధిక్యం లభించింది. భారత ఇన్నింగ్స్లో విరాట్ కోహ్లీ(84 బంతుల్లో 4 ఫోర్లతో 44), రవీంద్ర జడేజా(74 బంతుల్లో 4 ఫోర్లతో 26) రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ లయన్ ఐదు వికెట్లు తీయగా.. టాడ్ మర్ఫీ, మాథ్యూ రెండేసి వికెట్లు పడగొట్టారు. కమిన్స్ ఓ వికెట్ దక్కింది.

రాహుల్, పుజారా విఫలం..

రెండో రోజు ఆట ప్రారంభంలోనే టీమిండియాకు నాథన్ లయన్ షాకిచ్చాడు. వరుస ఓవర్లలో కెప్టెన్ రోహిత్(32) శర్మతో పాటు కేఎల్ రాహుల్(17), పుజారా(0), శ్రేయస్ అయ్యర్(4)లను పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 66 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా మరో వికెట్ పడకుండా 88/4 స్కోర్తో తొలి సెషన్ ముగించారు. రెండో సెషన్లోనూ నిదానంగా ఆడిన ఈ జోడీ.. ఐదో వికెట్కు 59 పరుగులు జోడించింది. ప్రమాదకంగా మారిన ఈ జోడీని మర్ఫీ విడదీసాడు. జడేజా(26)ను ఎల్బీగా పెవిలి యన్ చేర్చాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం దక్కలేదు.

కోహ్లీ వికెట్పై దుమారం..

ఆ కొద్ది సేపటికే వివాదాస్పద రీతిలో విరాట్ కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగాడు. యువ స్పిన్నర్ మాథ్యూ కున్నేమన్ బౌలింగ్లో విరాట్ వికెట్ల ముందు దొరికిపోగా... ఫీల్ అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విరాట్ కోహ్లీ రివ్యూ తీసుకున్నాడు. రిప్లేలో బంతి.. బ్యాట్, ప్యాడ్ను ఒకేసారి తాకినట్లు కనిపించింది. కానీ థర్డ్ అంపైర్ మాత్రం ఫీల్ అంపైర్ నిర్ణయానికి కట్టుబడి వివాదాస్పద రీతిలో ఔటిచ్చాడు. ఈ నిర్ణయంపై టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, బ్యాటింగ్ కోచ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కోహ్లీ సైతం ఆగ్రహంగానే మైదానం వీడాడు.

బాపు బాంచెత్ ఇన్నింగ్స్..

ఆ తర్వాత వచ్చిన కేఎస్ భరత్(6)ను ఔట్ చేసిన లయన్ ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అశ్విన్, జడేజా అసాధారణ ఇన్నింగ్స్ ఆడారు. మంచి బంతులను గౌరవిస్తూ.. వీలు చిక్కిన బాల్స్ను ఈ జోడీ బౌండరీకి తరలించింది. ముఖ్యంగా అక్షర్ పటేల్ 9 ఫోర్లు, 3 సిక్సర్లతో ఆసీస్ బౌలర్లపై ఎదురు దాడికి దిగాడు. అతను కొట్టిన మూడు సిక్స్ మ్యాచ్కే హైలైట్గా నిలిచాయి. 94 బంతుల్లో భారీ సిక్సర్తో అక్షర్ పటేల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ సిరీస్లో అక్షర్కు ఇది వరుసగా రెండో హాఫ్ సెంచరీ.

అక్షర్ ఔటవ్వడంతో..

ఓ దశలో టీమిండియా 200 పరుగులైనా చేస్తుందా? అనిపించింది. కానీ అక్షర్-అశ్విన్ అసాధారణ బ్యాటింగ్తో జట్టును గట్టెక్కించారు. ఈ కీలక భాగస్వామ్యాన్ని కొంత బంతి సహకారంతో కమిన్స్ విడదీసాడు. అశ్విన్ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత కూడా అక్షర్ పటేల్ తన షాట్లతో అలరించాడు. టాడ్ మర్ఫీ బౌలింగ్లో కమిన్స్ సూపర్ క్యాచ్కు వెనుదిరిగాడు. షమీని మాథ్యూ బౌల్ చేయడంతో భారత్ ఇన్నింగ్స్కు తెరపడింది.

ఆస్ట్రేలియా కొంపముంచిన స్టీవ్ స్మిత్.. ఆ క్యాచ్ పట్టుంటే!

న్యూఢిల్లీ: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ వైఫల్యం కొనసాగుతోంది. అటు బ్యాటింగ్లోనూ ఇటు ఫీల్డింగ్లోనూ స్మిత్ తడబడుతున్నాడు.తొలి మ్యాచ్లో రెండు కీలక క్యాచ్ల నేలపాలు చేసిన స్టీవ్ స్మిత్.. రెండో టెస్టో అక్షర్ పటేల్ ఇచ్చిన లాలిపాప్ క్యాచ్ను వదిలేసి ఆసీస్ కొంపముంచాడు. ఈ అవకాశాన్ని అందుకున్న అక్షర్ పటేల్.. హాఫ్ సెంచరీతో భారత్ను పటిష్ట స్థితిలో నిలబెట్టాడు.ఈ మ్యాచ్లో అక్షర్ పటేల్(115 బంతుల్లో 9 ఫోర్లు 3 సిక్సతో 74) ఫైటింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. 139 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా సాగిన భారత ఇన్నింగ్స్కు అసాధారణ బ్యాటింగ్తో ఊపిరి అందించాడు. మరో స్పిన్ ఆల్రౌండర్ రవిచంద్రన్ అశ్విన్(71 బంతుల్లో 5 ఫోర్లతో 37)తో కలిసి 8వ వికెట్కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ సిరీస్లోనే టీమిండియాకు ఇదే అతిపెద్ద భాగస్వామ్యం. ఈ సూపర్ ఇన్నింగ్స్తో టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 262 పరుగులు చేసింది.ఆసీస్ స్పిన్నర్ల ధాటికి 139 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన టీమిండియా కనీసం 200 పరగులైనా చేస్తుందా? అనిపించింది. కానీ అక్షర్ అసాధారణ బ్యాటింగ్తో టీమిండియాను గట్టెక్కించాడు. అయితే లయన్ వేసిన 64వ ఓవర్ చివరి బంతికి అక్షర్ పటేల్ ఇచ్చిన సునాయస క్యాచ్ను స్లిప్లో ఉన్న స్మిత్ నేలపాలు చేశాడు. అప్పుడు అక్షర్ పటేల్ 28 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఉన్నాడు. ఈ క్యాచ్ పట్టి ఉంటే టీమిండియా ఇన్నింగ్స్ 220లోపే ముగిసేది. ఆ కొద్దిసేపటికే లయన్ వేసిన 70వ ఓవర్లో అశ్విన్ ఇచ్చిన క్యాచ్ను స్లిప్లో మ్యాట్ రేన్ షా నేలపాలు చేశాడు. అప్పుడు అశ్విన్ స్కోర్ 20. ఈ అవకాశాలతో చెలరేగిన ఈ ఇద్దరూ భారీ భాగస్వామ్యంతో జట్టును పోటీలో నిలబెట్టారు. ఒక్క పరుగు ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. ఆదిలోనే ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా(6) ఔటయ్యాడు. జడేజా బౌలింగ్లో షార్ట్ లెగ్ ఫీల్డర్ అయ్యర్కు సునాయస క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

టీమిండియాలో వేస్ట్.. తెలుగు కుర్రాడిపై నెటిజన్ల ఆగ్రహం!

ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్టు సిరీస్లో తెలుగు కుర్రాడు కేఎస్ భరత్ అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. నాగ్పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో బ్యాటింగ్లో భరత్ విఫలమయ్యాడు. అయితే తొలి ఇన్నింగ్స్ కదా టెన్షన్ పడి ఉంటాడని అంతా అనుకున్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో అతను రాణిస్తాడని అంతా ఆశించారు. కానీ అది జరగలేదు. టీమిండియా స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా అవుటైన తర్వాత భరత్ క్రీజులోకి వచ్చాడు. కోహ్లీతో కలిసి అతను కూడా మంచి ఇన్నింగ్స్ ఆడతాడని అంతా అనుకున్నారు. కానీ కాసేపటికే అంపైర్ వివాదాస్పద నిర్ణయానికి విరాట్ కోహ్లీ అవుటయ్యాడు. అప్పటికి అతని స్కోరు కేవలం 44 పరుగులు మాత్రమే. దీంతో భరత్ తప్పనిసరిగా భారీ ఇన్నింగ్స్ ఆడతాడని అంతా అనుకున్నారు. కానీ భరత్ మాత్రం తన వైఫల్యానని కొనసాగించాడు. వ్యక్తిగత స్కోరు 6 పరుగుల వద్ద లియాన్ బౌలింగ్లో పెవిలియన్ చేరాడు. స్వీప్ షాట్ ఆడేందుకు అతను ప్రయత్నించాడు. అతని షాట్ మిస్ అవడంతో ఎడ్జ్ తీసుకున్న బంతి గాల్లోకి లేచింది. దాన్ని స్టీవ్ స్మిత్ అద్భుతంగా పట్టేశాడు. దీంతో భరత్ మరోసారి నిరాశగా పెవిలియన్ చేరాడు. ఇంత మంది కీలకమైన ఆటగాళ్ల మధ్యలో అవకాశం రావడమే ఎక్కువ అయితే.. దాన్ని భరత్ ఇలా నేలపాలు చేయడంపై అభిమానులు మండపడుతున్నారు. భరత్ కన్నా మెరుగైన కీపర్ బ్యాటర్లు మన వద్ద చాలానే ఉన్నారని, వాళ్లందర్నీ కాదని ఇలాంటి ఫెయిల్యూర్కు అవకాశం ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇషాన్ కిషన్కు అవకాశం ఇవ్వొచ్చు కదా అంటున్నారు. కిషన్ వద్దని అనుకుంటే సంజూ శాంసన్ను జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్ అంటున్నారు. కిషన్, సంజూ వంటి ఆటగాళ్లను ఇలాంటి మ్యాచుల్లో ఆడించాలని డిమాండ్ చేస్తున్నారు.

ధోనీ కాదు.. ఐపీఎల్ బెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మనే: వీరేంద్ర సెహ్వాగ్

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) అత్యుత్తమ సారథి రోహిత్ శర్మనేనని టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు.అప్కమింగ్ ఐపీఎల్ 2023 సీజన్ నేపథ్యంలో స్టార్ స్పోర్ట్స్ షోలో సహచర ఆటగాడు హర్భజన్ సింగ్తో కలిసి సెహ్వాగ్ మాట్లాడాడు. ఐపీఎల్లో అత్యుత్త సారథి ఎవరు అనే అంశంపై చర్చించాడు. ధోనీ కంటే రోహిత్ శర్మనే ఐపీఎల్ బెస్ట్ కెప్టెన్ అని సెహ్వాగ్ చెప్పగా.. హర్భజన్ సింగ్ మాత్రం తన ఓటు ధోనీకేనని స్పష్టం చేశాడు.

రోహితే నా బెస్ట్ కెప్టెన్..

ముందుగా సెహ్వాగ్ మాట్లాడుతూ.. తన అభిప్రాయం ప్రకారం రోహిత్ శర్మనే అత్యుత్తమ ఐపీఎల్ కెప్టెన్ అన్నాడు. రోహిత్ శర్మ ఎక్కువ ట్రోఫీలు గెలవడమే ఇందుకు కారణమని స్పష్టం చేశాడు. 'గణంకాలే అన్నీ చెబుతాయి. భారత జట్టుకు కెప్టెన్గా వ్యవహరించిన తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ టీమ్కు ధోనీ కెప్టెన్గా మారాడు. అయితే రోహిత్ శర్మ మాత్రం ముంబై ఇండియన్స్ జట్టుతోనే కెప్టెన్గా ఎంపికయ్యాడు. ముంబై కెప్టెన్గా తన విజయ యాత్రను ప్రారంభించాడు. అందుకే అతను ఐపీఎల్ అత్యుత్తమ కెప్టెన్ అనేది నా అభిప్రాయం.' అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.

నా ఓటు ధోనీకే..

అయితే సెహ్వాగ్ వ్యాఖ్యలతో హర్భజన్ సింగ్ విభేదించాడు. ఐపీఎల్లో ఉత్తమ సారథిగా తన ఓటు మహేంద్ర సింగ్ ధోనీకేనని తెలిపాడు. 'నా అభిప్రాయం ప్రకారం ఐపీఎల్ అత్యుత్తమ కెప్టెన్ ధోనీనే. ఎందుకంటే ఆరంభం నుంచి అతను ఒకే ఫ్రాంచైజీకి ఆడుతున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ను విజయవంతమైన జట్టుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాడు. అతను జట్టును నడిపించిన తీరు కూడా అమోఘం. ఇతర కెప్టెన్లు కూడా బాగానే రాణిస్తున్నారు. టైటిళ్లు కూడా గెలుచుకుంటున్నారు. అయితే.. ఓవరాల్గా చూస్తే మాత్రం నా ఓటు కచ్చితంగా ధోనీకే'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

రెండు జట్లలో ఆడాను..

ఐపీఎల్లో రోహిత్ శర్మ ఐదు ట్రోఫీలు గెలవగా.. ధోనీ సారథ్యంలో చెన్నై నాలుగు ట్రోఫీలు కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక తాను రెండు జట్లలో ఆడానని, 10 ఏళ్లు ముంబై ఇండియన్స్కు ఆడటంతో అటు వైపే మనసు లాగుతున్నప్పటికీ.. చెన్నైతో రెండేళ్ల బంధంలో జట్టు నుంచి ఎంతో నేర్చుకున్నానని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2023 సీజన్కు సంబంధించిన షెడ్యూల్ను స్టార్ స్పోర్ట్స్ శుక్రవారం సాయంత్ర విడుదల చేసింది.

మార్చి 31 నుంచి ఐపీఎల్ 2023..

మార్చి 31న ప్రారంభం కానున్న భారత క్యాష్ రిచ్ లీగ్.. మే 28న ముగియనుంది. పాత పద్దతిలో హోమ్ అవే ఫార్మాట్లో ఐపీఎల్ 2023 సీజన్ను నిర్వహించనున్నారు. మొత్తం 70 మ్యాచ్లో 18 డబుల్ హెడర్స్ను షెడ్యూల్ చేశారు. ప్రతీ జట్టు సొంతమైదానంలో 7 మ్యాచ్లు.. అవే వేదికల్లో మరో 7 మ్యాచ్లు ఆడనున్నాయి. తొలి మ్యాచ్ డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్, మాజీ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మార్చి 31న అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఇక 10 జట్లను రెండు గ్రూప్లుగా విభజించారు. గ్రూప్-ఏలో ముంబై ఇండియన్స్, కోల్కతా నైట్రైడర్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ గ్రూప్-ఏలో ఉండగా.. చెన్నై సూపర్ కింగ్స్, సన్రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ గ్రూప్-బిలో ఉన్నాయి.

'రామబాణం'లా దూసుకొస్తున్న గోపీచంద్

ఆకట్టుకుంటున్న 'విక్కీస్ ఫస్ట్ యారో'

మహాశివరాత్రి కానుకగా 'రామబాణం' తొలి ప్రచార చిత్రం విడుదల

మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్ లో 'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్ల తర్వాత వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ 'రామబాణం'. వరుస సంచలన విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో ఈ చిత్రం రూపొందుతోంది. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో గోపీచంద్ సరసన నాయికగా డింపుల్ హయతి నటిస్తుండగా, జగపతి బాబు, కుష్బూ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 'రామబాణం'లో విక్కీ అనే పవర్ పుల్ పాత్రలో గోపీచంద్ కనిపించనున్నారు. మహా శివరాత్రి కానుకగా శనివారం సాయంత్రం ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. 'విక్కీస్ ఫస్ట్ యారో' పేరుతో విడుదల చేసిన ప్రత్యేక వీడియో విశేషంగా ఆకట్టుకుంటోంది. కథానాయకుడిది రామబాణంలా దూసుకుపోయే స్వభావమని తెలిపేలా చేతికి బాణం లాకెట్ ధరించి అదిరిపోయే ఫైట్ తో గోపీచంద్ ఎంట్రీ ఇచ్చారు. ఆయనకు సరైన యాక్షన్ సినిమా పడితే ఏ రేంజ్ లో చెలరేగిపోతారో కేవలం కొన్ని సెకన్ల వీడియోతోనే చూపించారు దర్శకుడు శ్రీవాస్. అలా అని ఇది పూర్తి యాక్షన్ ఫిల్మ్ కాదు.. తమ గత చిత్రాల తరహాలో ఎంటర్టైన్మెంట్ కూడా ఉంటుందని తెలిపేలా కొసమెరుపుతో ముగించారు. చిన్నోడా అనే వాయిస్ రాగానే కథానాయకుడు సౌమ్యంగా అమృత నిలయంలోకి ప్రవేశించడం ఆకట్టుకుంది. వీడియోలో కథానాయకుడి పాత్రలో చూపించిన వ్యత్యాసానికి తగ్గట్లుగా మిక్కీ జే మేయర్ అందించిన నేపథ్య సంగీతం మెప్పించింది.

మనం సినిమా

మనసున్న ప్రతి మనిషికి నచ్చే సినిమా 'సార్'

- దర్శకుడు వెంకీ అట్లూరి

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం 'సార్'(తెలుగు)/ 'వాతి'(తమిళం). శ్రీకర స్టూడియోస్ సమర్పించిన ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 17న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. షో షోకి వసూళ్ళు పెంచుకుంటూ ఈ చిత్రం భారీ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా విలేకర్లతో ముచ్చటించిన దర్శకుడు వెంకీ అట్లూరి సినిమా విజయం పట్ల ఆనందం వ్యక్తం చేయడమే కాకుండా.. సినిమాకి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

అలరించే మాస్ బీట్తో ఆకట్టుకుంటున్న 'రావణాసుర' 'ప్యార్ లోన పాగల్' సాంగ్

మాస్ మహారాజ రవితేజ ఇటీవల త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన ధమాకా మూవీ ద్వారా ప్రేక్షకాభిమానుల ముందుకి వచ్చి పెద్ద సక్సెస్ అందుకున్న విషయం తెలిసిందే. శ్రీలీల హీరోయిన్ గా నటించిన ఈమూవీ రవితేజ కెరీర్ లో అత్యధిక కలెక్షన్ సొంతం చేసుకుంది. ఇక ప్రస్తుతం రవితేజ పాన్ ఇండియన్ మూవీ టైగర్ నాగేశ్వరరావు తో పాటు రావణాసుర అనే యాక్షన్ థ్రిల్లింగ్ మూవీ కూడా చేస్తున్నారు. సుధీర్ వర్మ తెరకెక్కిస్తున్న రావణాసుర మూవీని రవితేజ తో కలిసి అభిషేక్ నామా గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుండి రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ టీజర్, థీమ్ సాంగ్ అందరినీ ఆకట్టుకోగా నేడు ఈ మూవీ నుండి ప్యార్ లోన పాగల్ అనే పల్లవితో సాగె మంచి మాస్ బీట్ సాంగ్ ని యూట్యూబ్ లో రిలీజ్ చేసారు మేకర్స్.రవితేజ స్వయంగా పాడిన ఈ సాంగ్ ని హర్షవర్ధన్ రామేశ్వర్ కంపోజ్ చేయగా కాసర్ల శ్యామ్ ఆకట్టుకునే లిరిక్స్ అందించారు. మంచి బీట్ తో ఆదరిపోయిన ఈ సాంగ్ కి యూత్ తో పాటు మాస్ రాజా ఫ్యాన్స్ నుండి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. కాగా రావణాసుర మూవీలో అను ఇమ్మానుయేల్, దక్ష నాగర్కర్, ఫరియా అబ్దుల్లా, మేఘా ఆకాష్ హీరోయిన్స్ గా నటిస్తుండగా సుశాంత్, రావు రమేష్, మురళి శర్మ, సంపత్ రాజ్ తదితరులు ఇతర కీలక పాత్రలు చేస్తున్నారు. ఇక ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి సమ్మర్ కానుకగా ఏప్రిల్ 7 న విడుదల చేయనున్నారు.

ప్రాజెక్ట్ కే రిలీజ్ డేట్ ఫిక్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దీపికా పదుకొనె హీరోయిన్ గా దర్శకుడు నాగశ్విన్ తెరకెక్కిస్తున్న ఓ మాసివ్ పాన్ వరల్ సినిమా ప్రాజెక్ట్ కే కోసం అందరికీ తెలిసిందే. ప్రభాస్ ఇప్పటి వరకు చేసిన ఇప్పుడు చేస్తున్న సినిమాల్లో ఇదే భారీ బడ్జెట్ సినిమా. దీనితో ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ పై స్పెషల్ అంచనాలు నెలకొనగా భారీ విజువల్స్ తో కూడిన ఈ సినిమాని అయితే ఓ స్కై ఫై ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. మరి ఈ సినిమాపై ఈరోజు చిత్ర యూనిట్ అయితే మహా శివరాత్రి కానుకగా రిలీజ్ డేట్ని అనౌన్స్ చేయడం కేజ్రీగా మారింది. మరి ఈ సినిమాని అయితే అప్పుడు ప్రభాస్ ఆదిపురుష్ కి లాక్ చేసిన జనవరి 12 నే రిలీజ్ చేస్తున్నట్టుగా మేకర్స్ తెలిపారు. అంటే వచ్చే ఏడాది 2024లో సంక్రాంతి కానుకగా ఈ అవైటెడ్ సినిమా వరల్ వైడ్ గా అనేక భాషల్లో పడనుంది. ఇక ఈ అనౌన్సమెంట్ పై రిలీజ్ చేసిన పోస్టర్ కూడా మంచి ఆసక్తిగా కనిపిస్తుండగా హాలీవుడ్ లెవెల్ ట్రీట్ ఈ సినిమా ఇస్తుందని అనిక్ చెప్పాలి. ఇక ఈ భారీ సినిమాలో బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ కీలక పాత్రలో నటిస్తుండగా వైజయంతి మూవీస్ వారు ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.

ఏజెంట్ నుంచి సాలిడ్ అప్డేట్

మన టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోస్ లో మంచి క్రేజ్ ఉన్న వారిలో అఖిల్ అక్కినేని కూడా ఒకరు. మరి అఖిల్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఏజెంట్ కోసం వారు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా నుంచి ఇప్పటివరకు వచ్చిన అప్డేట్ ప్రతీది మంచి ఎగ్జైటెడ్ గా మారాయి. ఇక ఇప్పుడు మేకర్స్ అయితే ఈ మహా శివ రాత్రి కానుకగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ తో సాలిడ్ అప్డేట్ ని అందించారు. మరి సినిమా రిలీజ్ దగ్గరకి పడుతుండడంతో ఇక సినిమా నుంచి మ్యూజికల్ ట్రీట్ కి మేకర్స్ రంగం సిద్ధం చేస్తున్నారు. సినిమా నుంచి మ్యూజికల్ బ్లాస్ట్ అతి త్వరలోనే వస్తుంది అని కన్ఫర్మ్ చేశారు. అంటే మరికొన్ని రోజుల్లో ఏజెంట్ ఫస్ట్ సింగిల్ ని అయితే మనం వినబోతున్నాం అని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాకి హిప్ హాప్ తమీజా సంగీతం అందించగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవెల్లో నిర్మిస్తున్నారు అలాగే ఈ సినిమా ఈ ఏప్రిల్ 28న గ్రాండ్ గా రిలీజ్ కి రెడీ గా ఉంది.

సూర్య 42 టైటిల్ వచ్చేది అప్పుడే

కోలీవుడ్ వెర్సటైల్ హీరోస్ లో ఒకరైన స్టార్ హీరో సూర్య హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా కోసం తెలిసిందే. దర్శకుడు శివతో అయితే సూర్య తన కెరీర్ లో 42వ సినిమాని చేస్తున్నాడు. మరి దీనిని సూర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ గా ప్లాన్ చేస్తుండగా ఈ మాసివ్ ప్రాజెక్ట్ షూటింగ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో నడుస్తుంది. మరి ఈ సినిమా షూటింగ్ కంటిన్యూ అవుతుండగా ఈ సినిమా టైటిల్కి సంబంధించి ఇప్పుడు ఇంట్రెస్టింగ్ బజ్ ఇప